తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

3-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 123, పేజీలు : 10+4 వెల : 6.50





శుక్రవారం గుంటూరు యంత్రసేవా పథకంలో భాగంగా ట్రాక్టర్ నడుపుతున్న సిఎం జగన్

# గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చాం

≫ పేరుతో ప్రారంభించామని తెలిపారు. ఆ పరిధిలో 3,800 ట్రాక్టర్లు, 391 కంబైన్డ్ హార్వెస్టర్లను, 22,580 ఇతర యంత్రాలను వ్యవసాయ పనిముట్లు ఇంతకుముందు పంపిణీ చేశామన్నారు. ఇవాళ చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా మిగిలిన మరో 3,919 ఆర్బీకే స్థాయిలో , 100 క్లస్టర్ స్థాయి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో 2,562 ట్రాక్టర్లు, 100 కంబైన్డ్ హార్వెస్టర్లతోపాటు 13,573 ఇతర యంత్రాలను కూడా ప్రతి ఆర్బీకే స్థాయిలో అందుబాటులో ఉండేలా ఇవాళ జెండా ఊపి ప్రారంభించటం జరిగిందన్నారు. ప్రతి ఆర్బీకే స్థాయిలో రూ.15లక్షలు కేటాయించి, అక్కడ ఎటువంటి యంత్రాలు కావాలో ఆ రైతులను నిర్ణయించమని చెప్పి, వారు ఎంపిక చేసిన దాని ప్రకారం , వారి అవసరాల మేరకుయంత్రాలు తీసుకువచ్చామన్నారు. అదేమాదిరిగానే 491 క్లస్టర్ స్థాయిలో వరి బాగా పండుతున్న చోట కంబైన్డ్ హార్వెస్టర్లను తీసుకువచ్చామని తెలిపారు. ఒక్కో క్లస్టర్ స్థాయిలో రూ.25లక్షలు ఖర్చు చేసి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రూ.1,052 కోట్లు ఖర్చుచేసి ఆర్బీకేల పరిధిలో ఇవన్నీ తీసుకొచ్చామని వివరించారు. గ్రూపులుగా ఫామ్ అయిన రైతులు కేవలం 10శాతం డబ్బులు కడితే చాలని, 40శాతం ప్రభుత్వ సబ్సిడీ కింద ఇచ్చి, మిగిలిన 50శాతం లోన్ల కింద ఆర్బీకేల పరిధిలో ఉన్న రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. దీని కోసం ఆర్బీకే స్థాయిలో ఏ రైతు అయినా వాడుకునేందుకు వీలుగా అతితక్కువ అద్దెతో ఇవన్నీ వారికి అందుబాటులోకి ఉండేందుకు వైఎస్సార్ యంత్రసేవా యాప్ ను కూడా అందుబాటులోకి తెస్తున్నామన్నారు. వీటివలన 15రోజులు ముందుగానే యంత్రాలు బుక్ చేసుకోవచ్చని,యంత్రసేవలుఆర్బీకే పరిధిలో అందుబాటులోకి వచ్చాయన్నారు. మళ్లీ అక్టోబర్లో 7లక్షలమంది రైతులకు మంచి చేస్తూ వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు (స్ప్రేయర్లు, టార్పాలిన్లు, వీడర్లు పంపిణీ చేయనున్నామని పేర్కొన్నారు.

**గుంటూరులో సింఎంకు ఘనస్వాగతం:** శుక్రవారం గుంటూరుకు విచ్చేసిన సిఎం జగన్కు పోలీసు పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన హెలిపాడ్వద్ద ఘన స్వాగతం లభించింది.. మంత్రులు విడదల రజని, మేరుగ నాగార్జున, అంబటి రాంబాబు, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, ఎంపిలు నందిగం సురేష్, లావు శ్రీకృష్ణదేవరాయలు,గుంటూరు జడ్పీ చైర్పర్సన్ హెనీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్రెడ్డి, గుంటూరురేంజ్ ఐజీ జి.పాల్రాజ్, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, లేళ్ల అప్పిరెడ్డి, కెఎస్ లక్ష్మణరావు, కల్పలతరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, మురుగుడు హనుమంతరావు, గుంటూరు మేయర్కావటి మనోహర్నాయుడు,రాష్ట్ర సమాచార కమిషన్ కమ్యూనర్హసన్, ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత,మొహమ్మద్ ముస్తఫా,మద్దాలి గిరిధర్, అన్నాబత్తుని శివకుమార్, ఆళ్ల రామకృష్ణారెడ్డి, నంబూరి శంకరరావు, కిలారి వెంకట రోశయ్య, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, డిసిఎమ్మెస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు సజీల, బాల వజ్రబాబు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, వైకాపా నేతలు మోదుగుల వేణుగో పాల్రెడ్డి, కత్తెర సురేష్, గులాం రసూల్, నూరి ఫాతీమా పుష్పగుచ్ఛాలు అందించి సిఎంకు సాదరంగా స్వాగతం పలికారు. చుట్టుగుంట సభాస్థలి వద్ద డిప్యూటీ సిఎం, మైనారిటీశాఖ మంత్రిఅంజాద్ బాషా, శాసనసభ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి,వ్యవసాయశాక ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ హరికిరణ్,శాసనమండలి సభ్యుడు తలశిల రఘురామ్, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, అడిషనల్ ఎస్పీ సుప్రజ తదితరులు స్వాగతం పలికారు.

# ప్రత్యేక కార్యాచరణ

≫ పాలిటెక్నిక్, జిఐజడ్,వాన్ హెల్ లారెన్స్టెన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్,డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామన్నారు.మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు.ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటు న్నామన్నారు.ఎంఓయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్పీ,టీసీఎస్, ఐబీఎం,బయోకాన్,టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు.ప్రపంచం మారుతుందన్నారు.సమాచార సాంకేతిక రంగంలో మార్పులు వస్తున్నాయి.వాణిజ్యరంగంలో పోటీతత్వం పెరుగుతుంది.ఈ పరిస్థితిని తట్టుకుని మనం శక్తివంతంగా నిలబడాలంటే నూతన ఆవిష్కరణలు,ఆలోచనా విధానాలు,సృజనాత్మక అవసరమన్నారు.నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడానికి విద్యార్థులకు,యువతకు మంచి శిక్షణ అవసరమన్నారు.ఆ దిశలో అన్ని అవశ్యక కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మ్మోహనరెడ్డి ఇప్పటి వరకు ఈ దిశలో మనం ఎలా అడుగులు ముందుకు వేస్తున్నామనే అంశంపై నిరంతరం పునఃసమీక్ష జరగాల్సి ఉందన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రాష్ట్ర సమాచారశాఖ ద్వారా లభించిన వివరాల మేరకు సీఎం జగన్ అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు.ఆ క్రమంలోనే నైపుణ్యాభివృద్ధి కళాశాలలను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు చేపట్టిన కార్యాచరణ వేగవంతంగా అమలు చేయాలని సూచిస్తున్నారు.ఈ కళాశాలలు అందుబాటులోకి వస్తే ఉపాధి,ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని సీఎం అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఆ దిశలో మౌలిక సదుపాయాలు,పాఠ్యప్రణాళికలు తక్షణ ప్రతిపాదిక పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆయా రంగాలకు చెందిన అధికారులకు నేరుగా ఆదేశాలు జారీ చేసారు.స్కిల్,కమ్యూనికేషన్ టెక్నిక్స్కు సంబంధించి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ప్రత్యేకంగా శిక్షణఇవ్వడానికి పనిలేకుండా ,డిగ్రీలో లక్ష్య పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థి అవస రమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు.. రాష్ట్రంలో రానున్న నాలుగేళ్లలో గణనీయంగా ఉపాధి,ఉద్యోగావకాశాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశలోనే మనం ఒక కార్యచరణ ప్రణాళికను రూపొందించుకున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.నూతన పారిశ్రామిక విధానాన్ని ఉపాధి అవకాశ కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని మాత్రమే రూపకల్పన చేసామన్నారు.ఈ ప్లాన్ కచ్చితంగా యువతకు ఉపాధి అవకాశాల కల్పన దిశలో ప్రభావితంగా ఉంటుందన్నారు.ప్రస్తుతం వృత్తి పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్కు తెలిపారు.మౌలిక సదుపాయాలు,నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.మనకు ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుందా మన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు నడిపిద్దామని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.టెక్నికల్గా పలు ఇన్నోవేషన్స్ జరగాలన్నారు.ఆ దిశలో విద్యార్థుల ఆలోచనా సరళిలో మార్పుకు కళాశాల విద్యలో పాఠ్యప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.హైఎండ్ స్కిల్స్తో పాటు ప్రతి కాలేజీలో ఏసీలు,ప్లంబింగ్,భవన నిర్మాణం తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు.

# పోలవరం పూర్తి

≫ అనుసంధానంతో రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్ళు ఇచ్చే వీలుందన్నారు.రూ.64వేల కోట్లు ఖర్చుతో సాగునీటి ప్రాజెక్టు చెపట్టామన్నారు.తమ హాయంలోనే పోలవరం ప్రాజెక్టు 72శాతం పూర్తి చేసామన్నారు.సమస్యలన్నింటిని పరిష్కరిస్తూ ప్రాజెక్టును పరుగెత్తించామన్నారు.ప్రతి సోమవారం పోలవరంగా మార్చామన్నారు.టీడీపీ అధికారంలో ఉండి ఉంటే 2020 జూన్ నాటికి పోలవరం పూర్తయ్యేదన్నారు.2025కు ప్రాజెక్టు పూర్తవుతుందని చెబుతున్నారంటే ప్రాజెక్టు నిర్మాణం పట్ల సీఎం జగన్ కు ఎంత శుద్ధి ఉందో ఆలోచించాలన్నారు.వచ్చే ఎన్నికల్లో తాము అధికారంలో వస్తామన్నారు.ఈ సమావేశంలో ఆయా అంశాలకు సంబంధించి తమ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన పత్రాలను, మేనిపెస్టోను ప్రదర్శించారు.



శుక్రవారం గుంటూరు యంత్రసేవా పథకంలో పంపిణీ కోసం బారులు తీరిన ట్రాక్టర్లు

# గూడ్సును ఢీకొన్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్

**న్యూఢిల్లీ, జూన్ 2:** ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో శుక్రవారం రాత్రి కోల్కత్తానుంచి వస్తున్న కోరమాండల్ ఎక్స్ప్రెస్ ఆగి ఉన్న గూడ్స్రైలును ఢీకొనడంతో నాలుగు భోగీలుపట్టాలు తప్పాయి. అదే క్రమంలో అటుగా వస్తున్న యశ్వంత్పూర్ఎక్స్ప్రెస్ పట్టాలు తప్పిన బోగీలను ఢీకొనడంతో నాలుగు బోగీలు దెబ్బతిన్నాయి. షాలిమార్ కోరమాండల్ ఎక్స్ప్రెస్కు పదిబోగీలకుపైగా దెబ్బతినడం, యశ్వంత్పూర్ ఎక్స్ప్రెస్లో నాలుగు బోగీలు ధ్వంసం కావడంతో 50 మంది చనిపోయారు. మరో 350 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు.గూడ్సను ఢీకొని పట్టాలు తప్పిన కోరమాండల్ను కోల్కత్తాకు వస్తున్న యశ్వంతపూర్ఎక్స్ప్రెస్ పట్టాలు తప్పిన బోగీలను ఢీకొనడంతో భారీ ప్రమాదం సంభవించింది. మొత్తం ఈప్రమాదంలో 50 మందికిపైగా మృతిచెందగా మరికొందరి పరిస్థితి విషమించింది. రెండు రైళ్లలోను ఇంజన్తోపాటు ఎక్కువ సంఖ్యలో బోగీలు దెబ్బతిన్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. షాలిమార్ చెన్నై కోరమాండల్ఎక్స్ప్రెస్ పట్టాలు తప్పిన బోగీలను యశ్వతపూర్ హౌరా ఎక్స్ప్రెస్ ఢీకొనడంతో ఈ ఘోరప్రమాదం సంభవించింది. ఒడిశాలోని బాలాసోర్లో శుక్రవారం రాత్రి ఏడుగంటలకు ఈ ప్రమాదం జరిగింది. పదినుంచి 12 కోచ్లవరకూ షాలిమర్ కోరమాండల్ ఎక్స్ప్రెస్ బోగీలు పట్టాలు తప్పాయి. బాలేస్వర్ సమీపంలోనే ఇవి ట్రాక్పక్కకు ఒరిగిపోయాయి. మరికొద్ది సమయం తర్వాత యశ్వంతపూర్నుంచి హైరా వస్తున్న ఎక్స్ప్రెస్ ఈ పట్టాలు తప్పిన బోగీలను ఢీకొడంతో నాలుగు కోచ్లు పట్టాలు తప్పినట్లు రైల్వే ప్రతినిధి అమితాబ్శర్మ వెల్లడించారు. ఒక ప్రయాణీకుల రైలు రవాణా గూడ్సను ఢీకొన్నది. ఈ ప్రమాదంలో మొత్తం 50 మందికిపైగా గాయాలపాలయినట్లు తేలింది. వీరందరినీ స్థానిక ఆసుపత్రికి తరలించారు. కోరమాండల్ఎక్స్ప్రెస్ గూడ్స్రైలుతో ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. నాలుగు కోచ్లు పట్టాలు తప్పాయి. కోల్కత్తానుంచి చెన్నైకు ఈ కోరమాండల్ వెళుతోంది. ఒడిశా అగ్నిమాపకశాఖ చీఫ్ సుధాంశు సారంగి ప్రమాదస్థలానికి చేరుకుని రక్షణ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు. వైద్యకళావాలల ఆసుపత్రులు, బాలాసోర్ పరిసరాల్లోని ఆసుపత్రులకు గాయాలపాలయిన క్షతగాత్రులను తరలిస్తున్నారు. ఎన్డిఆర్ఎఫ్కు చెందిన వందమందికిపైగా ప్రతినిదులు, రాష్ట్ర ఎస్డిఆర్ఎఫ్ సభ్యులు మరికొందరు ట్రాక్లపై పడిపోయిన బాధితులను వెలికితీస్తున్నారు. కొన్ని బోగీలను భారీ యంత్రాలతోకోసి పట్టాలనుంచి కిందికి దించుతున్నారు. ప్రమాదానికి సంబంధించి హౌరా, కెజిపి, బిఎల్ఎస్, ఎస్హెచ్ఎం, మద్రాస్ ప్రాంతాల్లో హెల్ప్లైన్లు ప్రారంభించారు.కాగా ఈప్రమాదం రాత్రి 7.20 గంటలప్రాంతంలో బాహనగ బజార్స్టేషన్వద్ద జరిగింది. పడిపోయిన రైలు బోగీలకింద అనేక మంది చిక్కుకుపోయి ఊపిరాడక గాయాలతో మృతిచెందారు. రెండురైళ్లకు చెందిన బోగీలను వేరుచేసి ముందు బోగీలకింద చిక్కు కున్నవారిని వెలికితీస్తున్నారు. ఈప్రమాదం రాత్రి ఏడున్నర గంటలకే జరగడంతో మృతుల సంఖ్య కొంతమేర తగ్గింది. అదే అర్ధరాత్రిసమయంలో అయి ఉంటే వందలాదిమంది ప్రాణాలు కోల్పోయేవారని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు.

**మృతులకు పదిలక్షల ఎక్స్‌గ్రేషియో:** ఈ రైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎక్స్గ్రేషియోప్రకటించారు. మృతులకు పదిలక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రెండు లక్షలు, స్వల్ప గాయాలు అయిన వారికి 50 వేలు చొప్పున పరిహారంప్రకటించారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించేందుకు పెద్దసంఖ్యలో అంబులెన్స్లను పంపించారు. బాలేశ్వర్లో ఎమెర్జన్సీ కంట్రోల్రూమ్ను రైల్వే అధికారులు ఏర్పాటుచేసారు. బాధితుల సమాచారం కోసం అత్యవసర కేంద్రంకు ఫోన్చేయాలనిఅధికారులు తెలిపారు. 06782262286కు ఫోన్చేసి సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. సుమారు 60 అంబులెన్స్లు ప్రమాద స్థలానికి తరలించినట్లు సమాచారం. బాలేశ్వర్లోని వైద్యకళాశాలలు ఆసుపత్రులను అధికారులు అప్రమత్తంచేసారు. సమీపంలో ఉన్న ఆసుపత్రులన్నింటికీ మృతదేహాలు, తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను తరలించారు. బెంగాల్, ఒడిశా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలమీదుగా రాకపోకలు సాగించే ఈ రైలు షెడ్యూలుప్రకారం ప్రతిరోజూ షాలిమార్లో మధ్యాహ్నం 3.20 గంటలకు బయలుదేరుతుంది. సంత్రగాచి జంక్షన్, ఖరగ్పూర్జంక్షన్, బాలేశ్వర్, భద్రక్, జాస్పూర్ కెరోడ్, కటక్, భువనేశ్వర్,ఖుర్దారోడ్, బ్రహ్మాపూర్, విశాఖపట్టణం, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు విజయవాడమీదుగా మరుసటిరోజు సాయంత్రం 4.50 గంటలకు చెన్నై సెంట్రల్కు చేరుతుంది.

**రాష్ట్రపతి ముర్ము, ప్రధానిమోడీల సంతాపం**

బాలేశ్వర్: ఒడిశాలోజరిగిన రైలు దుర్ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతోపాటు ప్రధాని నరేంద్రమోడీలుప్రగాఢ సంతాపం ప్రకటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ఖర్గే రాహుల్ గాంధీతో సహ పలువురుప్రముఖులు దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. ఈఘటన దురదృష్టకరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ప్రమాద ఘటన తనను కలిచివేసిందని ప్రధానిమోడీ అన్నారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ప్రార్థించారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు మంత్రి వివరించారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:02/06/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 743345
2nd Prize Rs.7000/- 71715
3rd Prize Rs.3500/-
06426 08344 19433 26465 33846
55766 64117 77333 81053 81364
4th Prize Rs.200/-
1545 2258 2596 4594 6821 8477 8914
9131 9776 9977
5th Prize Rs.100/-
3406 3502 5806 6135 6559 7492 7926
7966 8258 8913
6th Prize Rs.50/-
0040 2194 3783 5431 6302 7424 9321
0200 2309 3957 5437 6387 7472 9337
0306 2330 3998 5521 6440 7599 9361
0581 2394 4239 5773 6556 7821 9413
0635 2427 4250 5794 6580 7895 9469
0670 2505 4290 5813 6649 7920 9737
0710 2656 4445 5833 6726 8020 9741
0842 2945 4515 5889 6734 8151 9807
0865 2949 4639 5940 6756 8303 9882
0899 3495 4716 5988 6768 8329 9961
1074 3532 5067 6020 7065 8719
1405 3636 5138 6063 7102 8823
1584 3683 5155 6235 7277 8895
1696 3733 5212 6237 7380 8911
1745 3757 5251 6296 7396 9132

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 376982
2nd Prize Rs.7000/- 15691
3rd Prize Rs.3500/-
08176 31926 42372 59069 66924
67871 73222 76362 79800 90878
4th Prize Rs.200/-
0110 2290 5243 6140 6685 6851 7302
7712 7949 9340
5th Prize Rs.100/-
0153 0474 0829 1391 3357 4197 6903
8121 8156 8847
6th Prize Rs.50/-
0000 1465 2309 4374 5719 7004 8331
0165 1512 2344 4436 5746 7048 8480
0224 1546 2399 4497 5747 7118 8844
0247 1549 2580 4630 5868 7213 8886
0361 1654 2940 4801 5915 7353 9107
0436 1821 3050 4837 5998 7385 9411
0441 1838 3451 5035 6038 7565 9680
0560 1846 3633 5051 6231 7612 9841
0710 1907 3698 5241 6405 7636 9863
0808 2087 3895 5474 6435 7637 9936
1045 2091 3944 5496 6459 7850
1075 2147 3945 5527 6499 7896
1199 2153 3992 5534 6900 7916
1254 2159 4206 5638 6913 7999
1455 2297 4372 5678 7000 8017

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:02/06/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 939758
2nd Prize Rs.7000/- 30591
3rd Prize Rs.3500/-
11342 25210 25895 37034 41614
45631 50864 55029 62490 84777
4th Prize Rs.200/-
0176 3511 3891 5462 6045 6322 7763
7831 8070 9988
5th Prize Rs.100/-
0082 0839 1174 1336 1833 4737 4833
4905 4938 7968
6th Prize Rs.50/-
0004 1178 2976 4152 5423 6724 8657
0308 1380 3004 4477 5517 6746 8686
0328 1437 3011 4519 5661 7184 8840
0333 1591 3082 4540 5747 7302 8856
0437 1600 3104 4621 5859 7423 8905
0567 1690 3122 4746 6098 7456 8940
0624 1719 3366 4776 6210 7653 9016
0653 1778 3516 4808 6230 7666 9196
0668 1896 3743 4855 6345 7733 9392
0693 2159 3763 4922 6404 7841 9662
0756 2441 3823 4950 6431 7937
0767 2560 4137 4991 6519 7967
0804 2648 4138 5092 6579 8348
0900 2820 4139 5113 6644 8435
0932 2906 4146 5383 6700 8620

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 538471
2nd Prize Rs.7000/- 90734
3rd Prize Rs.3500/-
11399 20692 28672 49350 57296
71682 79796 83418 88354 90711
4th Prize Rs.200/-
0109 1480 1863 2345 2429 3681 5063
8004 8296 8918
5th Prize Rs.100/-
3409 4088 4230 5409 5732 6470 6555
7441 7989 9389
6th Prize Rs.50/-
0031 1277 3876 5300 6245 7290 8519
0100 1330 3997 5384 6337 7337 8669
0153 1483 4090 5427 6360 7393 8698
0234 1560 4116 5469 6363 7501 8730
0321 1634 4136 5670 6403 7638 8898
0461 1934 4143 5715 6502 7700 8955
0507 1983 4146 5915 6528 7747 9310
0574 2204 4265 5957 6545 7952 9474
0607 2374 4550 5968 6611 7973 9490
0700 2593 4647 5978 6726 8074 9611
0701 2687 4705 6032 6848 8141
0782 2738 4807 6121 6851 8152
0803 2881 5244 6126 7016 8257
1112 2942 5253 6139 7079 8408
1152 3743 5267 6195 7201 8422

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:02/06/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 546584
2nd Prize Rs.7000/- 12365
3rd Prize Rs.3500/-
00156 08764 13837 16319 16725
28508 56312 74695 83900 95586
4th Prize Rs.200/-
1192 1428 1738 2089 2162 2175 2203
2949 8773 8890
5th Prize Rs.100/-
0029 1219 1279 1734 2413 3411 3586
6347 7749 8595
6th Prize Rs.50/-
0097 1490 3288 4447 6127 7936 9502
0135 1537 3303 4559 6527 7977 9581
0152 1656 3400 4811 6628 8146 9606
0259 1870 3505 4909 6823 8232 9615
0284 1963 3538 4929 6975 8256 9641
0673 2042 3778 5106 7072 8332 9746
0708 2332 3844 5248 7178 8482 9851
0722 2453 3920 5383 7216 8837 9865
0738 2546 3998 5405 7249 8910 9886
0922 2562 4154 5409 7297 8938 9947
1041 2696 4155 5495 7336 8956
1161 2741 4272 5696 7392 9013
1202 2873 4295 5870 7560 9150
1274 3171 4325 5934 7798 9269
1430 3247 4413 5998 7888 9370

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 825436
2nd Prize Rs.7000/- 34637
3rd Prize Rs.3500/-
15044 24769 27637 28512 31678
41869 52452 86046 89548 91735
4th Prize Rs.200/-
0492 0493 2232 2632 2709 3837 4620
5704 8927 9232
5th Prize Rs.100/-
0942 2596 4195 5134 5174 5670 6273
6720 7121 8852
6th Prize Rs.50/-
0003 2372 4115 5365 6727 8161 9119
0125 2383 4186 5414 6787 8298 9206
0322 2550 4209 5473 6789 8390 9363
0456 2564 4316 5552 7053 8466 9432
0594 2975 4448 6006 7111 8568 9469
0983 3190 4474 6185 7213 8612 9590
1004 3420 4696 6314 7308 8642 9617
1222 3516 4730 6317 7453 8708 9810
1622 3520 4743 6365 7471 8788 9840
1784 3583 4810 6376 7611 8789 9903
1948 3622 4845 6377 7802 8861
2075 3625 4857 6398 8050 8896
2110 3706 5021 6458 8057 8915
2254 4035 5135 6651 8082 9010
2353 4080 5323 6715 8150 9012

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:02/06/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 263518
2nd Prize Rs.7000/- 81455
3rd Prize Rs.3500/-
15376 15942 27848 34627 35652
52379 56955 64845 72961 84014
4th Prize Rs.200/-
1933 1987 4106 5460 5823 7942 8205
8219 8263 8548
5th Prize Rs.100/-
0446 2512 3657 3825 4780 5784 6183
6526 6741 8442
6th Prize Rs.50/-
0004 1642 2954 4637 5841 7003 9083
0017 1803 3088 4884 5954 7012 9150
0056 1813 3122 4904 6056 7045 9155
0089 1963 3366 4913 6319 7434 9200
0387 1986 3416 4979 6358 7670 9551
0516 2026 3519 5074 6415 7961 9560
0734 2285 3587 5094 6434 8095 9626
0742 2297 3943 5134 6635 8248 9730
0850 2309 4024 5348 6654 8352 9809
1275 2311 4154 5367 6739 8452 9817
1353 2313 4171 5452 6783 8497
1505 2345 4190 5471 6808 8935
1541 2399 4285 5525 6828 8944
1572 2651 4481 5730 6829 8948
1603 2660 4607 5764 6930 8995

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 741119
2nd Prize Rs.7000/- 98101
3rd Prize Rs.3500/-
13727 19694 30782 54860 63383
64213 67162 83506 93238 94847
4th Prize Rs.200/-
2402 2568 4341 8302 8382 8729 8880
8977 9583 9831
5th Prize Rs.100/-
0498 0506 0518 3470 3940 4148 6851
7151 8637 9953
6th Prize Rs.50/-
0014 1103 2925 4781 6273 7605 9175
0037 1134 3256 4894 6314 7612 9227
0152 1146 3376 4940 6496 7877 9255
0265 1179 3495 5051 6555 8020 9343
0561 1536 3601 5232 6607 8027 9352
0574 1762 3776 5293 6641 8489 9372
0646 1921 3788 5432 6690 8538 9785
0652 2140 3829 5524 6948 8583 9844
0693 2424 3839 5611 7126 8739 9924
0747 2581 4108 5638 7261 8872 9936
0821 2688 4109 5826 7276 8918
0908 2783 4270 5972 7359 9014
0981 2890 4404 5992 7447 9054
1073 2902 4490 6198 7508 9104
1096 2903 4589 6222 7521 9143

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:02/06/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 846240
2nd Prize Rs.7000/- 37358
3rd Prize Rs.3500/-
19855 27663 33018 39529 43449
52755 53531 55772 66207 68046
4th Prize Rs.200/-
0713 1836 3692 4403 5845 5952 6568
8568 8788 9204
5th Prize Rs.100/-
0066 1348 2230 3393 6785 6957 7246
7899 8020 9535
6th Prize Rs.50/-
0101 1631 3189 4963 6418 8219 9186
0245 1675 3545 5052 6739 8259 9241
0453 1735 3760 5056 6797 8341 9418
0607 1919 3786 5118 6947 8376 9424
0617 1963 4007 5134 7030 8397 9425
0639 2202 4123 5305 7401 8463 9496
0808 2568 4355 5491 7541 8464 9575
0822 2607 4364 5594 7846 8560 9727
0874 2613 4398 5934 8008 8677 9934
1042 2734 4520 5946 8038 8828 9983
1046 2801 4764 6052 8079 8860
1094 2859 4792 6134 8125 8866
1252 2884 4818 6234 8177 8900
1316 2932 4844 6335 8197 8972
1375 3085 4845 6345 8199 8986

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 158338
2nd Prize Rs.7000/- 42410
3rd Prize Rs.3500/-
07875 19456 35814 56946 60333
63786 71713 80629 81613 87913
4th Prize Rs.200/-
0430 0848 1280 1709 1795 6082 7030
7953 8793 9995
5th Prize Rs.100/-
0575 4237 5502 5885 6275 8003 8018
8030 9292 9387
6th Prize Rs.50/-
0041 1716 2835 4727 6494 7805 8711
0135 1735 3193 4730 6530 7896 8864
0215 1751 3205 4866 6648 7936 8866
0237 1892 3348 4916 6666 7979 8907
0302 1987 3377 5104 6770 8035 9507
0329 2002 3401 5251 6817 8051 9565
0592 2108 3713 5302 6842 8093 9719
0840 2136 4030 5399 7044 8283 9792
0944 2240 4056 5410 7096 8314 9898
1245 2320 4144 5556 7137 8384 9922
1341 2360 4166 5665 7285 8435
1397 2544 4379 5716 7390 8516
1569 2578 4611 5726 7633 8641
1608 2623 4658 6358 7704 8680
1668 2673 4726 6469 7708 8709

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:02/06/23

SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 494648
2nd Prize Rs.7000/- 61418
3rd Prize Rs.3500/-
15933 26135 26747 37412 37891
48527 59441 72170 72788 83848
4th Prize Rs.200/-
3051 3539 4298 6475 7102 7227 7310
7742 8017 8322
5th Prize Rs.100/-
0157 0192 3502 4240 4842 4861 5956
9586 9602 9660
6th Prize Rs.50/-
0285 2078 3185 4649 6213 7844 9515
0292 2166 3386 4931 6306 7943 9590
0297 2181 3504 5005 6383 8372 9682
0490 2253 3534 5086 6507 8393 9695
0501 2336 3571 5210 6655 8394 9700
0895 2612 3607 5233 6871 8436 9737
1050 2743 3614 5357 6968 8552 9745
1138 2826 3626 5467 7108 8584 9782
1311 2897 3739 5528 7144 8599 9866
1436 2914 3779 5546 7152 8718 9943
1470 2916 3847 5550 7411 8802
1686 2947 4215 5570 7489 8907
1921 3047 4444 5609 7491 9213
2036 3155 4465 6048 7618 9387
2073 3165 4556 6122 7716 9404

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 647177
2nd Prize Rs.7000/- 14322
3rd Prize Rs.3500/-
14772 25475 36278 47687 58809
69275 69862 71357 82635 93680
4th Prize Rs.200/-
0976 1241 1336 1626 2203 2836 3350
4352 6495 7296
5th Prize Rs.100/-
0372 2813 3047 4220 5569 7834 8861
9129 9702 9893
6th Prize Rs.50/-
0017 1427 2451 4009 5322 6750 8650
0193 1518 2453 4105 5538 6799 8668
0271 1677 2546 4243 5543 7064 8786
0291 1702 2837 4288 5596 7115 9079
0298 1711 3033 4301 5710 7310 9556
0521 1713 3038 4482 5809 7331 9622
0542 1987 3072 4488 6060 7423 9633
0631 2012 3141 4556 6127 7704 9636
0693 2090 3167 4787 6150 7712 9840
1069 2124 3308 4887 6156 7754 9926
1077 2172 3619 4950 6296 8181
1131 2177 3630 5008 6366 8293
1273 2244 3643 5010 6468 8469
1367 2341 3695 5238 6491 8515
1411 2428 3773 5239 6734 8587

# చంద్రబాబు ఇంటి జప్తు కేసు 6కు వాయిదా

≫ అనుమతినివ్వాలని కోరుతూ విజయవాడలోని ఏసీబి కోర్టును ఏపీ సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది.దీనిపై శుక్రవారం తుది నిర్ణయం వెలువడుతుందని భావించారు.అయితే నేడు ఈ అంశంపై సీఐడీ తరపు న్యాయవాది,లింగమనేని రమేష్ తరపు న్యాయవాదులు ఏసీబీ కోర్టులో వాదనలు విన్పించారు.ఇరు పక్షాల వాదనలు విన్న ఏసీబీ కోర్టు ,న్యాయమూర్తి బింధుమాధవి తీర్పును వాయిదా వేస్తూ ఆదేశాలు జారీ చేసారు.ఉండవల్లి కరకట్ట వద్ద ఉన్న లింగమనేని రమేష్ నివాసాన్ని అటాచ్ చేయాలంటూ సీఐడీ నివేదికను అనుసరించి ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు విడుదల చేసారు.ఇంటిని జప్తు చేసేందుకు అనుమతి కోరుతూ ఏసీబీ కోర్టులో సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేసారు,అమరావతి పరిధిలో ఇన్నర్ రోడ్డు ఎలైన్మెంటుకు సంబంధించి లింమనేనికి అప్పటి సీఎం చంద్రబాబు సహకరించారని సీఐడీ అభియోగిస్తుంది.ఇందుకు అనుగుణంగా లింగమనేని చంద్రబాబుకు తన అతిధి గృహాన్ని ఇచ్చారన్నది సీఐడీ ఆరోపణ.చంద్రబాబుతో సహా ఈ వ్యవహారంలో అప్పటి మంత్రి పి,నారాయణ కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ప్రయోజనం కలిగే రీతిలో లింగమనేని ఆస్తులు ఇచ్చారన్నది సీఐడీ ఆరోపణ.ఈ ఆస్తుల అటాచ్మెంట్కు సంబంధించి న్యాయస్థానం అనుమతిని తీసుకోవాలనే దిశలో సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ను వేసింది.

# 8న అమిత్‌షా, 10న జెపి నడ్డా రాక

≫ సంక్షేమ పథకాలు ప్రధాని నరేంద్రమోడీ అమలులోకి తీసుకుని వచ్చినవేనన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ ప్రాజెక్ట్కు కేంద్రం నిధులను మంజూరు చేసిందన్నారు.రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలపడుతుందన్నారు. ప్రస్తు తానికి జనసేనతో కలిసి నడుస్తున్నామన్నారు. తెలుగుదేశంపార్టీతో బిజెపి పొత్తు ఉండదన్నారు.ఆయా రాజకీయంశాలపై కేంద్రం ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర బిజెపి పనిచేస్తుందని స్పష్టం చేసారు.

# రూ.17,144 కోట్లు విడుదల

≫ రులు ఈ సమావేశంలో కేంద్రం దృష్టికి పలు విషయాలను తీసుకుని వెళ్ళారు.తొలిదశ పూర్తికి రూ.17,144 కోట్లు అవసరమని తెలిపారు.తొలి దశలో 41.15 మీటర్లు వరకు నీటిని నిల్వ చేసి, ఆయకట్టుకు నీరిచ్చేలా పనులు పూర్తి చేయాలంటే రూ.17,144 కోట్లు అవసరమని జలవనరుల శాఖ కార్యదర్శి శ్యామలరావు,ఈఎన్సీ నారాయణరెడ్డి వివరించారు. సమగ్రంగా 45.72 మీటర్లు స్థాయికి పూర్తి చేయడానికి 2017-18 ధరలు ప్రకారం రూ.55,548.87 కోట్లు వ్యయం అవుతుందని సీడబ్ల్యూసి తేల్చిందని, ఆ మేరకు నిధులివ్వాలని కోరారు.దీనిపై కేంద్రమంత్రి షేకావత్ స్పందిస్తూ తొలి దశ పూర్తికి రాష్ట్ర అధికారులు పంపిన ప్రతిపాదనను పరిశీలించి, నిధులు ఎంత అవసరమో నివేదికను పీపీఏ,సీడబ్ల్యూసీ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఇదే సందర్భంలో 2025నాటి పోలవరం నిర్మాణం పూర్తి చేయాలని నిర్ణయించారు.నిధులు,పరిస్థితులు అనుకూలిస్తే అంతకన్నా ఏడాదికి ముందు నిర్మించాలని సమావేశంలో అభిప్రాయానికి వచ్చారు,ఈ నేపథ్యంలో కేంద్ర జలశక్తి రూ.17,144కోట్లు నిధుల విడుదలకు అనుమతినిచ్చినట్లు మంత్రిత్వశాఖ జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డి తెలిపారు.సీఎం జగన్ కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందన్నారు.కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షేకావత్తో సీఎం జగన్ బేటీ అనంతరమే నిధుల కేటాయింపుపై కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు.

# ఆశ్చర్య పరుస్తాయ్..

≫ పైనా వారు పట్టుబిగించారు. అయితే ఆ వార్తలను నేను ఎప్పటికీ నమ్మబోను అని రాహుల్ సమాధానమిచ్చారు. ఇక ఈ సందర్భంగా మీడియా స్వేచ్ఛ గురించి స్పందిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు మీడియా స్వేచ్ఛ అత్యంత కీలకమైనది. విమర్శలను హుందాగా స్వీకరించాలి. కానీ భారత్లో ఈ స్వేచ్ఛను బలహీనపరుస్తున్నారు. మీడియాపై నిర్బంధం ఉంది అని బిజెపి ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు చేశారు. అయితే రాహుల్ వ్యాఖ్యలను బిజెపి నేతలు ఖండిస్తున్నారు. కాంగ్రెస్ నేత విదేశీ గడ్డపై భారత ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

## వారం - వర్జ్యం

**3-6-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి
చతుర్దశి ఉ.10-06; అనూరాధ తె.05-10
వర్జ్యం ఉ.09-26 ల 11-00
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ధన లాభం. పనుల్లో ఆటంకాలుంటాయి.

**వృషభం:** వృథా సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడి ఉంటుంది. సహనం అవసరం.

**కర్కాటకం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. వ్యాపారులకు పోటీ అధికం.

**సింహం:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**కన్య:** ముఖ్యమైన పనులు పూర్తి. ఉద్యోగులకు ఉన్నత పదవి లభిస్తుంది.

**తుల:** వృథా ఖర్చులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం.

**వృశ్చికం:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. ఆర్థిక ఇబ్బందులుంటాయి.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో కలిసి సాహస యాత్రలు చేస్తారు.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులు సామరస్యంతో విడిపోతారు.

**కుంభం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
3-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 123, పేజీలు : 10+4 వెల : 6.50

## 12న విపక్ష సమ్మేళన్‌కు 16 పార్టీల సంసిద్ధత

## బ్రిజ్‌భూషణ్ దారుణ లీలలు ఎఫ్ఐఆర్‌లో బహిర్గతం

5లో


శుక్రవారం సాయంత్రం ఒడిశాలో గూడ్సును ఢీకొన్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్

2లో

# గూడ్సును ఢీకొన్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్

### ఒడిశాలోని బాలాసోర్ సమీపంలో ఘోర ప్రమాదం
### 50మందికిపైగా మృతి, 350మందికి పైగా తీవ్రగాయాలు
### మృతుల కుటుంబాలకు పదిలక్షల చొప్పున పరిహారం

# గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చాం

### రూ.361.29 కోట్ల విలువైన 2,562 ట్రాక్టర్లు, 100 కంబైన్డ్ హార్వెస్టర్ల పంపిణీ
### రైతు గ్రూపుల ఖాతాల్లో రూ.125.48కోట్ల సబ్సిడీ జమ
### రైతులకు అండగా నిలిచేందుకు వైఎస్సార్ యంత్రసేవా యాప్
### గుంటూరులో వైఎస్సార్ యంత్రసేవా పథకం మెగా మేళా ప్రారంభంలో సీఎం జగన్


శుక్రవారం గుంటూరులో వైఎస్సార్ యంత్రసేవాపథకం భారీ చెక్కును ఆవిష్కరిస్తున్న సీఎం జగన్

**గుంటూరు, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల వ్యవస్థను పటిష్టపరుస్తూ రైతులకు మంచి జరిగించాలనే తపన, తాపత్రయంతో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని రైతులకు అండగా నిలిచి గ్రామస్వరాజ్యం తీసుకువచ్చామని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి ఆర్బీకే సెంటర్‌లో యంత్రాలకు రూ.15 లక్షలు కేటాయించామని, రైతులకు ఏం అవసరమో, వారినే అడిగి అందజేస్తున్నామని తెలిపారు. అతి తక్కువ అద్దెతో యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. 15రోజుల ముందుగానే యంత్రాలను బుక్ చేసుకునేలా డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవా యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని సిఎం తెలిపారు. శుక్రవారం గుంటూరుసిటీలోని చుట్టుగుంట సెంటర్ వద్ద ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లను సిఎం జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు రైతన్నలను ఉద్దేశించి సిఎం మాట్లాడారు. ప్రతి ఆర్బీకే పరిధిలోనూ కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ కింద రెతులకు కావాల్సిన ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు అన్నీ అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఆర్బీకే పరిధిలోని రైతన్నలు ఒకగ్రూపుగా ఏర్పడి , కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ తీసుకొచ్చి ఆర్బీకే పరిధిలోని మిగిలిన రైతులకు తక్కువ ధరకు యంత్రాలు అందుబాటులోకి తీసుకువచ్చే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. దేవుడి దయతో మనంచేసే ఈ కార్యక్రమంతో 10,444 ఆర్బీకేల పరిధిలోనూ ఇక మీదట కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ పేరుతోట్రాక్టర్లతోకూడిన వ్యవసాయ యంత్ర పరికరాలు అతి తక్కువ ధరకు మిగిలిన రైతులకు అందుబాటులోకి తీసుకువస్తూ గ్రామస్వరాజ్యం అనే పదానికి నిజమైన అర్థం చెబుతున్నామని అన్నారు.
ఇంతకుముందు 6,525 ఆర్బీకే స్థాయిలో,391క్లస్టర్ స్థాయిలోనూ కమ్యూనిటీ హైరింగ్‌సెంటర్స్ రైతుల >>2

# నిరుద్యోగ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ

### 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్, 35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు
### పాలిటెక్నిక్ కోర్సుల్లోను కొత్త పాఠ్యప్రణాళికలు: సీఎం జగన్



**విజయవాడ,జూన్ 2 ,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణను చేపట్టింది.చదువు పూర్తయిన వెంటనే ఆ విద్యార్థి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునే విధంగా పాఠ్యప్రణాళికలను, కోర్సులను రూపొందించింది.ఇందుకు అనుగుణంగా విద్యావ్యవస్థలో అనేక కీలక మార్పులు తీసుకుని వచ్చింది.విద్యార్థిలోని సృజనాత్మకతను గుర్తించి,అందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధికి చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిరా ్మణాత్మక చర్యలు చేపట్టింది.అందులో భాగంగానే కళాశాల నుంచి చదువు పూర్తి చేసుకుని వచ్చిన వెంటనే ఉద్యోగ,ఉపాధి రంగాల్లో అవకాశాలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి విద్యారంగంలో పలు సంస్కరణలకు అవకాశం కల్పించారు.ఈ విషయంలో ఆయన ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నారు.పెద్ద,పెద్ద పారిశ్రామిక సంస్థల్లో ఉద్యోగాల కల్పనతో పాటు,వ్యవసాయం,ఆ రంగ ఆధారిత పరిశ్రమలు,ఆక్వారంగంలో ఉపాధి అవకాశాలను ప్రోత్సహించే కోర్సులుఏర్పాటు సీఎం జగన్ అనుమతినిచ్చారు.అందుకు అనుగుణంగా పాలిటెక్నికల్,ఇంజినీరింగ్ పాఠ్యప్రణాళికలు తీసుకుని రావాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ మార్పులతో పాటు ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి అంటే ప్రతి జిల్లాకు ఒక నైపుణ్యాభివృద్ధి విద్యాసంస్థ ఉండే విధంగా చర్యలకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. వీటికి అనుగుణంగా రాష్ట్రంలో 25 కళాశాలల నిర్మాణం దిశగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది.వీటిలో కొన్ని త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. మొత ్తంగా జిల్లాకి ఒక్కటి తగ్గకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సంస్థలతో కలిపి 30 నైపుణ్యాభివృద్ధి విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తారు.నియోజకవర్గ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి శిక్షణాలయాలను ఏర్పాటు చేస్తారు.వీటిలో మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు.పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు.పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయసంస్థల భాగస్వామ్యంతీసుకున్నామని తెలిపారు.సింగపూర్ >>2

# 8న అమిత్‌షా, 10న జెపి నడ్డా రాక

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ నెల8న విశాఖలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.ఈనెల 10వ తేదిన తిరుపతిలో పర్యటనలో భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీనడ్డా పాల్గొంటారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మీడియాకు అమిత్‌షా,నడ్డా పర్యటన వివరాలు తెలిపారు.ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 9 సంవత్సరాలు సుపరిపాలన సందర్భంగా దేశ వ్యాప్తంగా నిరవ్రహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా అమిత్‌షా,నడ్డా రాష్ట్రానికి వస్తున్నట్లు సోము వీర్రాజు తెలిపారు. ఈ నెల 8వ తేది విశాఖపట్టణంలో జరిగే భారీ



బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పాల్గొంటారని తెలిపారు.ప్రధాని మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలు,రాష్ట్రానికి అందిస్తున్న కార్యక్రమాల గురించి వివరిస్తారన్నారు.బిజెపి జాతీయ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా ఈ నెల తిరుపతిలో జరిగే భారీ బహిరంగసభలో పాల్గొంటారన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్ళగా అనేక విజయాలను సాధించారన్నారు.రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం చెప్పుకుంటున్న అన్ని >>2



వాషింగ్టన్ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

### వచ్చే యేడాది ఫలితాలు
# ఆశ్చర్య పరుస్తాయ్..
### ప్రతిపక్షాలు చాలా ఐక్యంగా ఉన్నాయి..
### వాషింగ్టన్ నేషనల్ ప్రెస్‌క్లబ్‌లో రాహుల్

**వాషింగ్టన్, జూన్ 2:** ప్రస్తుతం భారత రాజకీయాల్లో ప్రతిపక్షలు చాలా ఐక్యంగా ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. వచ్చే యేడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తాయని ఆయన విపక్షాల విజయంపై ధీమా వ్యక్తం చేశారు. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్, తాజాగా వాషింగ్టన్‌లోని నేషనల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. 'వచ్చే రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీమరింత బలోపేతం అవుతుందని నేను విశ్వసిస్తున్నా.ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించి బిజెపిని గద్దె దించింది. త్వరలో జరగబోయే మూడు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను కూడా చూడండి. వచ్చే యేడాది జరిగే సార్వత్రిక ఎన్నికలు ఎలా ఉండ బోతున్నాయనే దానిపై ఈ రాష్ట్రాల ఫలితాలు స్పష్టమైన సంకేతాలిస్తాయి. ఇప్పుడు భారత్‌లో ప్రతిపక్షాలు మరింత ఐక్యంగా ఉన్నాయి. విపక్ష పార్టీలతో కాంగ్రెస్ విస్తృతంగా సమావేశాలు జరుపుతోంది. విపక్షాల ఐక్యత సరైన మార్గంలో వెళ్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు కచ్చితంగా ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తాయి అని రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పాపులారిటీ గురించి ప్రశ్నించగా, దేశంలోని అన్ని సంస్థలపై ప్రభుత్వం నియంత్రణ ఉంది. పత్రికారంగం >>2

# ఎపి సర్కార్‌కు ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన గ్రామాల్లో పాఠశాలల్లో పాఠశాలలు లేకపోవడంప ఏపీ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల కమీషన్(ఎన్‌హెచ్‌ఆర్సీ) నోటీసులు పంపింది.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జాజులబండ గిరిజన గ్రామంలో సుమారు 60 మంది విద్యార్థులున్నా పాఠశాల లేదంటూ మీడియాల్లో కథనాలు వచ్చాయి.దాదాపు ఆరు కిలో మీటర్ల దూరం కొండలు, గుట్టలు దాటి నడుచు కుంటూ విద్యార్థులు స్కూల్‌కు వెళ్ళలేకపో తున్నారని పేర్కొన్నారు.విద్యార్థుల బాధలు చూడలేక ఓ ఎన్‌జీవో సంస్థ తాత్కాలిక పాఠశాలను వెల్లడించినట్లు మీడియా కథనాలు వివరించాయి.ఈ కథనాలను సుమోటో అంశంగా స్వీకరించిన జాతీయ మానవ హక్కులకమిషన్ చర్యలు చేపట్టిందన్నారు.


ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. ఎన్జీవో పాఠశాలను ఏర్పాటు చేసినా ఉపాధ్యాయులను ఎందుకు కేటాయించలేదని నోటీసుల్లో ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గిరిజన గ్రామంలో పాఠశాల ఏర్పాటు ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఎన్‌హెచ్‌ఆర్సీ ఆదేశించింది.



### 'పోలవరం' పనులకు
# రూ.17,144 కోట్లు విడుదల
### కేంద్ర జలశక్తిశాఖ ఆమోదం

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పనులను చేపట్టేందుకు జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్‌విడుదలకు కేంద్ర జలశక్తిశాఖ ఆమోదం తెలిపిందని ఏపీ జలవనరుల శాఖ సి.నారాయణరెడ్డి తెలిపారు.ప్రాజెక్టు తొలిదశ నిర్మాణ పనులకు అవసరమైన నిధులు సమకూరుతాయి.ఏపీ జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ సి.నారాయణరెడ్డి తెలిపారు.ఇందుకు సంబంధించిన వివరాలు జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ సి.నారాయణరెడ్డి ఇలా ఉన్నాయి.పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు అవసరమైన నిధులను సవరించిన అంచనాలకు అనుగుణంగా విడుదల చేయాలని ఏపీ ప్రభుత్వం కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు విజ్ఞప్తి చేసింది.ఈ క్రమంలో సీఎం జగన్ ఢిల్లీ పర్యటనలో భాగంగా ఇటీవల కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను కలుసుకున్నారు.పోలవరం ప్రాజెక్టు నిధులు కేటాయించాలని సీఎం జగన్ కేంద్ర మంత్రి గజేంద్రసింగ్‌ను కోరారు.తక్షణ సాయంగా రూ.17,144 కోట్లు నిధులు విడుదల చేయాలని కోరారు.సీఎం జగన్‌కు విజ్ఞప్తికి కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షేకావత్ సానుకూల రీతిలో స్పందించారు.ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టుపై భౌతిక,ఆర్థిక పురోగతిపై కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ సమీక్ష జరిగింది.ఈ సమీక్షలో ఆంధ్రప్రదేశ్ ఇంజినీర్ ఇన్ చీఫ్‌తో కలిపి పలువు జలవనరులశాఖ ఉన్నతాధికా >>2

### మేము వచ్చి ఉంటే 2020కే
# పోలవరం పూర్తి
### మాజీ సిఎం చంద్రబాబు



**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్ నాలుగేళ్ళ విధ్వంస పాలనలో రాష్ట్రం సర్వనాశమై పోయిందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆరోపించారు.శుక్రవారం ఆయన విజయవాడలో రాష్ట్ర విభజన తదనంతర పరిణామాలు వైఎస్సార్సీపీ పాలనపై మీడియాతో మాట్లాడుతూ తొమ్మిదేళ్ళు అవుతున్నా,రాష్ట్రానికి రాజధాని ఏదీ అంటే చెప్పుకోలేని దీన పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజల ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రగతి నిలిచిపోయిందన్నారు. మద్యం ఎరులై పారుతుందన్నారు.విశాఖను గంజాయి హబ్‌గా మార్చివేసారన్నారు. సమైక్య రాష్ట్రంలో టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని చంద్రబాబు గుర్తు చేసారు. తెలుగుజాతి అభ్యున్నతికి కృషి చేసిన విషయాన్ని ప్రస్తావించారు.తెలుగు ప్రజలు ఎక్కడఉన్నా అగ్రస్థానంలో ఉండాలన్నదే తెలుగుదేశంపార్టీ ఉద్దేశమన్నారు. తెలుగు ప్రజల కోసం నిరంతరం శ్రమించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.సమైక్యాంధ్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసానన్నారు. తెలుగు జాతి పునర్నిర్మాణానికి కృషి చేయాల్సి ఉందన్నారు.1991లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు తెలుగువారు కావడం మనందరికి గర్వకారణమన్నారు.ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవాన్న ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.సంస్కరణలు, సంపద సృష్టిలో రాష్ట్రాన్ని ముందుకు అడుగు వేయించిన ఘనత టీడీపీదేనన్నారు.ఏపీలో రెండవ తరం సంస్కరణలను తీసుకుని వచ్చి సాంకేతిక్త జోడించి ముందుకు వెళ్ళామన్నారు. సంపద సృష్టించి సంక్షేమ పథకాలపే పేదలకు అందించామన్నారు. నాలెడ్జ్ ఎకానమీకి ఐటి నాంది పలుకుతుందని ఆనాడే చెప్పానని గుర్తు చేసారు.ఏపీ విభజన జరిగినప్పుడు రూ.16వేల కోట్లు లోటు బడ్జెట్, రూ.1.10 లక్షల కోట్లు అప్పు వచ్చిందన్నారు. పరిపాలన, ప్రభుత్వ విధానాల ద్వారా ఇబ్బంది లేకుండా చూసామన్నారు. సవాళ్ళను అధిగమించి ఏపీని నెంబర్‌వన్‌గా ఉండాలని లక్ష్యం పెట్టుకుని 2029 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వివరించారు.నవ నిర్మాణదీక్ష పేరుతో నిర్దిష్ట లక్ష్యాలను పెట్టుకుని వెళ్ళామన్నారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషి చేసామన్నారు. సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ దిశగా ముందుకు కెళ్ళామన్నారు.రివర్ టెండరింగ్‌తో పోలవరం ప్రాజెక్టుకు నష్టం కలిగిందన్నారు. నదుల >>2

### చంద్రబాబు ఇంటి జప్తు కేసు
# 6కు వాయిదా

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో విపక్షనేత చంద్రబాబు అద్దెకు ఉంటున్న వ్యాపారవేత్త లింగమనేని రమేష్ గెస్ట్ హౌస్ జప్తు వ్యవహారానికి సంబంధించిన విచారణను ఈ నెల 6వ తేదీకి వాయిదా పడింది. లింగమనేని రమేష్ గెస్ట్‌హౌస్‌ను జప్తు చేయడానికి >>2

వార్త

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు. ఆశ్చర్యపరిచేవాడు.

-డేవిడ్ మెకాల్నే

# అవినీతే అసలు సమస్య!

అవినీతి, అభివృద్ధికలిసి పయనించలేవు. అవినీతి పెరిగేకొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిచేకొద్దీ అవినీతి వెనక్కిగుంజుతుంటుంది.కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే ఏదో ఒకరూపంలో అవినీతి కూడా చోటు చేసుకుంటుంది. అభివృద్ధిపనులు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తేఉండదు.అలాగని సంక్షేమ ప్రభుత్వాలు ప్రజాహిత కార్యక్రమాలు అభివృద్ధిసోపానాలు అయిన రహదారులు, పరిశ్రమలు, ప్రాజెక్టులు సంక్షేమ పథకాలు తదితర విషయాల్లో చొరవ తీసుకొని నిధులు కేటాయించి కార్యక్రమాలు చేపట్టకపోతే అసలు ప్రజాస్వామ్యానికేఅర్థం ఉండదు. అయితే ఇందులో ప్రజాధనం ఏమాత్రం దుర్వినియోగం కాకుండా పక్కదారి పట్టకుండా కాపాడాల్సిన గురుతర బాధ్యత అటుపాలకులపైన, ఇటు అధికారగణంపైన ఉంది. కానీ ఇందులో విఫలమవుతున్నారని చెప్పక తప్పదు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. కేసుల మీద కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. మరొక పక్క పాలకపెద్దలు అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తామని, ఉక్కుపాదంతో అణచివేస్తామని, అవినీతికి పాల్పడినట్లు రుజువు అయితే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అయినా ఇవేమి అవినీతి అడ్డుకోలేకపోతున్నాయి. అవినీతి నిర్మూలనపై దేశవ్యాప్తంగా చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఇటు రాష్ట్రాల్లోకానీ అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఎన్నో అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలు చేపట్టి లక్షలాది కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చిస్తున్నాయి. అవినీతి కూడా అదేస్థాయిలో చొచ్చుకుపోతుందనే ఆరోపణలువస్తున్నాయి. 'ఇందుగలడు అందులేడనే సందేహం వలదు చక్రి' సర్వోపగతుండు ఎందెందు వెతికిచూసినా అందందె గలడు అన్నట్లు సర్వాంతరయామిగా విస్తరించింది. గతంలో లేదని కాదు కానీ ఇప్పుడుఅది శ్రుతిమించిపోతున్నది. దేనికైనా హద్దూపద్దు ఉండాలి. దారులుకొట్టి బతికే బందిపోట్లు సైతం దోపిడీ తర్వాత దోపిడీకి కొంత వ్యవధి ఇస్తారు. కానీ కొందరు అవినీతి అధికారులు ఆ వ్యవధి కూడాఇవ్వడంలేదు. అటు కేంద్ర దర్యాప్తు సంస్థలు కానీ, ఇటు రాష్ట్రాల్లో ఉన్న అవినీతి నిరోధక విభాగాలు కానీ అవినీతిపరులను వలపన్ని పట్టు కుంటున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్న అక్ర మార్కులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. వేలాది రూపాయలే కాదు లక్షల్లో లంచాలు తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడుతున్నారు.కేసులు నమోదుచేసి, అరెస్టు చేసి జైళ్లకు పంపుతున్నారు. ఇవన్నీ పత్రికల్లో, టీవీల్లో ప్రసారం అవుతున్నాయి. ఇంత పెద్దఎత్తున దాడులు జరుగుతున్నా అవినీతిపరులుగా ప్రచారం చేస్తున్నా మరొకపక్క పాలకపెద్దలు కఠినచర్యలు తప్పవని హెచ్చరికలుచేస్తున్నా ఈ అవినీతిపరుల్లో ఏమాత్రం జంకుబొంకు లేకుండాపోతున్నది. ఎసిబి దాడులన్నా, సిబిఐ తనిఖీలన్నా పెద్దగా పట్టించుకోవడం లేదు. గతం లో సిబిఐ, ఎసిబిలంటే అంతోఇంతో భయభక్తులుండేవి. ఎసిబి దాడుల్లోపట్టుబడి అరెస్టు అయితే సమాజంలో విలువ ఉండదనే జంకుబిడియం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అవినీతిపరులకు వత్తాసుపలికే రాజకీయ నాయకులు ఎక్కువైపోయారు. కొందరు వీరికి రక్షణగా నిలబడుతున్నారు. పట్టుబడ్డ కేసులు ఏమవుతున్నాయి?ఎన్ని కేసులున్యాయస్థానాలవరకు చేరుతున్నాయి? న్యాయస్థానాల ముందుకు వచ్చిన కేసుల్లో రుజువుకాక శిక్షలనుంచి తప్పించుకొని ఎంతమంది నిర్దోషులుగా బయటపడుతున్నారు?అసలు ఈ కేసుల వెనుక ఏంజరుగుతున్నది?తదితర విషయాలు పరిశీలిస్తే ఆశ్చ ర్యకర సంగతులు వెలుగులోకి వస్తాయి. గతంలో కంటే ప్రస్తుతం కొంత శిక్షలశాతం పెరిగినా ఇప్పటికీ అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి.కొందరు కేసులు మూసివేయించుకోవడమేకాక ప్రమోషన్లు కూడా పొందగలుగుతున్నారు. ప్రభుత్వ విధానాలు కానీ,చట్టంకానీ ఏమీ చేయలేకపోతున్నాయనేది ఎన్నోసార్లు బయట పడింది.రాజకీయాలతో ముడిపడి ఉన్న అవినీతిని నిర్మూలించలేకపోతే పోయారు. కనీసం నిత్యం ప్రజలను వేధిస్తున్న అవినీతి విషయంలోనైనా పాలకులుశ్రద్ధ తీసుకోవాలి. అవినీతి రకరకాలుగా ఉంటుంది.అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. మూడోనేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశాలు ఉండవు. సమయం,సందర్భాన్ని బట్టి,వదంతులనుబట్టి, ఆరోపణలు, నిజానిజాలు వ్యక్తి గత గుణగణాలు,గత,ప్రస్తుత స్థితిగతులను బట్టి,వనరుల తాహతును బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే.అంతేకానీఫోటోలతోనో,ప్రత్యక్ష సాక్ష్యులతోనో సామాన్యులు రుజువుచేయడం సాధ్యమయ్యేపని కాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు, తీసుకున్నవారు తాముతీసుకున్నట్లు చెప్పరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఇలాంటిఅవినీతిని అరికట్టడానికి కొంతకష్టపడాల్సివస్తుంది. కానీ మరొక అవినీతి బాహాటంగా ప్రజలందరి ముందు వికృతరూపం ధరించి నాట్యంచేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఇదే అవినీతి ఏప్రభుత్వాన్ని అయినా అప్రతిష్టపాలు చేస్తుంది.ఏదిఏమైనా ఎంతోవ్యయప్రయాసాలకుఓర్చి ఎన్నో సంస్థలను, బ్యాంకులను ఒప్పించి, మెప్పించి తెచ్చిన లక్షలాదికోట్లరూపాయల అప్పులు వడ్డీతోసహా ప్రతిపైసా ప్రజలేచెల్లించాల్సి ఉంటుంది.అప్పులు తెచ్చుకున్న ఈ నిధులు దుర్వినియోగంకాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యంలోని పాలకులపై ఉంది.



సాధారణంగా ప్రతివారు 'నాకు' ముక్తి కావాలనుకుంటారు. ఇది సరికాదు. 'నాకు' అనే పదం నుండి ముక్తి కావాలి.

రమణ మహర్షి



ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.

అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### హోటళ్లలో నాణ్యతాలోపం

రాష్ట్రంలో చాలా హోటళ్లలో నాణ్యత ఉండటం లేదు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆహార పదార్థాల నాణ్యత ఉండేలా చూడాల్సిన అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేడనే ధీమాతో హోటల్ యాజమాన్యం యధావిధిగా నాణ్యత పాటించడంలేదు.ప్రభుత్వ నియమం ప్రకారం హోటల్‌యజమానులు వారుఅందించే ఉత్పత్తులుసేవ,మెనూ, ధర ట్యాగ్‌ను పోస్ట్ చేయాలి. అయినప్పటికీ ఇది సక్రమంగా అమలు చేయబడటం లేదు. వారు అందించే ఆహార నాణ్యతలో కూడా ఎటువంటి మెరుగుదలలేదు. చాలామంది ప్రయాణికులు గత్యంతరం లేక హోటళ్లకు వెళుతున్నారు. రహదారి వెంట ఉన్న హోటళ్లలో నాణ్యత ఏమాత్రం ఉండదు. మంచి నీరుఅందుబాటులోఉంచడంలేదు.ఇక ఇక్కడఉన్న టాయిలెట్స్ ఎటువంటి పారిశుధ్యం లేక అధ్వాహ్నంగా ఉంటున్నాయి. కల్తీ ఆహారం తిని ప్రయాణికులు జబ్బుల పాలవుతున్నారు. ప్రభుత్వం తక్షణం ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి ప్రమాణాలు పాటించని హోటళ్లపై కొరడా ఝుళిపించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వన్ మాన్ షో

తమ వ్యతిరేకులపై ఆరోపణలు వచ్చిన వెంటనే వారిపై చర్యలు ప్రారంభమైపోతాయి. ఐ.టి, సిబిఐ, ఇడిదాడులు మొదలై అరెస్టులుకూడా జరిగిపోతాయి.అస్మదీయులపై మాత్రం ఇవేమీ ఉండదు. వారుఎంత పెద్దనేరం చేసినా చూస్తూ ఊరుకుంటారు. వారిపై ఈగ వాలినా సహించరు. చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు,ప్రజాసంఘాలు,ఎంతగొడవచేసినా పట్టించుకోరు. తమపై లైంగిక దాడిచేసిన బిజెపి, ఎమ్‌పిని అరెస్టు చేయాలని భారత్ రెజ్లర్లుకొంతకాలం నుంచిఢిల్లీలో ఆందోళన చేస్తున్నారు. పోలీసులు రెజ్లర్లను లాఠీలతో కొడుతూ నేలపై ఈడ్చుకుంటూ వెళ్లారు.ఇంత జరుగుతున్నా ప్రధానికాని మంత్రి కాని, ఎమ్‌పి కాని స్పందించలేదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ధ్యేయాన్ని గుర్తించాలి

సరైనజ్ఞానాన్ని ఆర్జించి, సమాజంలో మంచి మనుషులుగా మెలిగేలా చేయడమే చదువుధ్యేయం. అది ఇప్పుడు పక్కకు వెళ్లిపోయింది.ర్యాంకుల చట్రంలో పిల్లలు ఇరుక్కుపోయి, ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పెద్దలు కూడా పిల్లల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేదనో, మార్కులు తక్కువ వచ్చాయనో యేటా పరీక్షల ఫలితాలు విడుదలయ్యాక చాలా మంది పిల్లలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ విధానం మారాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### కూరలో కరివేపాకు!

విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ అభివృద్ధి పనులలో కలిసి పని చేయకూడదా అంటూ పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు.కలిసి పనిచేయడం తప్పులేదు కానీ అది ఆ అభివృద్ధికి కృషిచేసిన వారికికాకుండా అధికారం చెలాయిస్తున్న వారిఖాతాలో వేసుకుంటున్న వైనం ఎంపి గుర్తెరగాలి. ఉదాహరణకు కనకదుర్గమ్మవారధి, బెంజ్‌సర్కిల్ ఫ్లైఓవర్ నిర్మాణం ఘనత మాదే అని పాలకపార్టీ ప్రచారం చేసుకుంటు న్నది నిజంకాదా?మీరుకలిసిపనిచేస్తున్న అధికారపార్టీనేతల నేపథ్యం, విలువ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. ఏ పిట్టలదొరకు టికెట్ ఇచ్చినా అభ్యంతరం లేదంటున్నారు. పార్టీ జెండా లేకపోతే అందరూపిట్టలదొరలే? మీ మీదకోవిడ్ నిబంధనలు ఉల్లంఘించారన్న నెపంతో కేసు నమోదు చేసింది నిజంకాదా? పెద్దవారైనా,చిన్నవారైనా ఇచ్చిన గౌరవం నిలుపుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### ఉపాధ్యాయ బదలీల్లో కౌన్సెలింగ్ చేపట్టాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం టీచర్లబదిలీలు చేపట్టింది. దీనిలో భాగంగా అప్లికేషన్స్ ప్రక్రియ,పాయింట్స్‌పై అభ్యంతరాలు స్వీకరణ పూర్తిచేసింది. తర్వాత ఫైనల్ సీనియారిటీ లిస్ట్స్ విడుదలచేయడం, వెబ్‌ఆప్షన్స్ ప్రక్రియచేపట్టాల్సి ఉంది.వెబ్ ఆప్షన్స్ ప్రక్రియ కంపల్సరీ బదలీకి అవుతున్న ఉపాధ్యాయులకు కష్టంతో కూడుకున్న వ్యవహారంగా మారింది. ఎందుకంటే టీచర్ల బదలీలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా జరుగుతున్నాయి. సాధారణంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు మూడువేలకు పైగా సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఖాళీలు ఉంటున్నాయి. ఈ తరుణంలో తప్పనిసరి బదలీ కావాల్సిన ఎస్జీటీ టీచర్స్‌వెబ్ ఆప్షన్స్ ద్వారా మూడువేలకుపైగా ఇవ్వడం తలకిమించిన భారం అవుతున్నది. దీంతో సగటు ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి, మానసిక ఆందోళనకు, ఆవేదనకు గురవుతున్నారు.

-వాసిలిసురేష్, నెల్లూరుజిల్లా

### ఆర్థికవృద్ధిరేటు గతంకంటే ఎక్కువే!

జాతీయ గణాంక కార్యాలయం గత ఆర్థిక సంవత్సరంలో మన దేశ ఆర్థికవృద్ధి రేటు ఏడు శాతంగా ఉంటుందని వేసిన అంచనాలకు మించి 7.2 శాతం వృద్ధిని సాధించిందని, అంతేకాకుండా మనదేశం ప్రపంచంలోనే అత్యంత వేగవంత వృద్ధిని నమోదు చేస్తున్న వర్ధమాన దేశంగా మారిందని ఇటీవల విడుదలచేసిన అధికారగణాంకాలు స్పష్టంచేశాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు దోకాఉండదని దీమా వ్యక్తం చేశారు.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అంతులేని ప్రమాదాలు..అడ్రస్‌లేని 'భద్రత'

**ప్రమాదాల నివారణకు పటిష్టమైన తక్షణ చర్యలు అవసరమని గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2011-2020 వరకు అంతర్జాతీయరోడ్డు భద్రతా కార్యాచరణ దశాబ్దంగా ప్రకటించి కొన్ని కార్యక్రమాలు చేపట్టింది. వివిధ శాఖల మధ్య సన్నిహిత సమన్వయసహకారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పక్షాల క్రియాశీలభాగస్వామ్యం ద్వారా ఈ ప్రమాదాలకు చాలావరకు అడ్డుకట్ట వేయవచ్చునని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. అమెరికా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్, నెదర్లాండ్స్ తదితర దేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా చట్టాలను కఠినంగా అమలు చేస్తూ ప్రమాదాలను చాలావరకు నియంత్రించగలిగారు. ప్రమాదాలకు గురైనవారు మృత్యువాతపడకుండా సకాలంలో వైద్యసహాయం అందించేలా స్వీడన్‌లో 1997లో ప్రారంభించిన 'విజన్ జీరో' లక్ష్యసాధనలో చాలావరకు సఫలీకృతమైందని చెప్పొచ్చు. కానీ భారత్‌లో మాత్రం మరణాల సంఖ్య పెరుగుతూనే ఉన్నది.**

రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగివస్తాడనే నమ్మకం లేకుండాపోతున్నది. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అంటారు. ఆ రహదారులే మృత్యువుకు చిరునామాలుగా మారుతుంటే ఏమని చెప్పుకోవాలి? దేశంలో ప్రతి యేడాది దాదాపు లక్షాయాభైవేల మందికిపైగా మృత్యువాతపడుతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. రోజూ సరాసరి 1130 ప్రమాదాలు జరుగుతుంటే 422 మంది మరణిస్తున్నారు. ప్రతి గంటకు జరుగుతున్న 47ప్రమాదాల్లో 18 మంది మరణిస్తున్నట్లు అధికార వర్గాలే వెల్లడిస్తున్నాయి. 2021 సంవత్సరంలో మొత్తం నాలుగు లక్షల పన్నెండువేలకుపైగా ప్రమాదాలు జరిగితే దాదాపు లక్షాయాభైనాలుగువేల మంది మృత్యువాతపడ్డారు. మరో మూడు లక్షల ఎనభైఐదువేల మంది వరకు క్షతగాత్రులయ్యారు. ఇక 2022 సంవత్సరంలో నాలుగు లక్షలకుపైగా ప్రమాదాలు జరిగితే లక్షాయాభైఐదువేల ఆరువందల మందికిపైగా అసువులు బాశారు. ఇలా ప్రమాదాల్లో మరణించేవారి సంఖ్య, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య వింటుంటే ఆవేదనేకాదు ఆందోళన కలుగుతుంది. ఇక దేశంలోనే ప్రమాదాల్లో తెలుగురాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. ప్రమాదం జరగని రోజంటూ లేకుండాపోతున్నది. తాజాగా మొన్న గురువారం తెల్లవారుజామున తిరుపతి సమీపంలో ఏర్పేడు మండలం మేర్లపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లీ కుమారుడు ఐదేళ్ల మనవరాలు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి గ్రామానికి చెందిన ఆ కుటుంబం పిల్లలకు పుట్టెంట్రుకలు తీయించుకొని వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నది.ఇక ఖమ్మం జిల్లాలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇంకో ముగ్గురు చనిపోయారు. హైదరాబాద్ నుండి వైరామండలంలోని స్వగ్రామం ముప్పలమడుగు వెళ్తుండగా మరో కొన్నినిమిషాల్లో సొంత ఇంటికి చేరుకుంటున్న సమయంలో ప్రమాదానికి గురై దంపతులతోపాటు ఐదేళ్ల కుమారుడు కూడా మృతిచెందాడు. ఇక రంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాదంలో ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరు మృతిచెందారు. పెనుబల్లి మండలం పిఎం బంజర వద్ద జరిగిన లారీప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లాడవద్ద జరిగిన ఆటో ప్రమాదంలో పద్నాలుగేళ్ల చింతలపల్లిసాయి ప్రాణాలు వదిలాడు. మొన్న ఒకటే రోజు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ప్రమాదాల్లో పదిహేను మందికిపైగా మరణించగా మరో డజన్ మందివరకు గాయపడ్డారు. అంతకుముందు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ సమీపంలో జరిగిన ప్రమాదంలో సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన నలుగురు అన్నదమ్ములు మృతిచెందారు. ఇక పటాన్ చెరువు దగ్గర మరో ప్రమాదంలో కాళ్లపారాణి ఆరకముందే పెళ్లికూతురుతోసహా మరొక మహిళ ప్రాణాలు కోల్పోయారు. అయితే ప్రమాదాల నివారణకు

దామెర్ల సాయిబాబా

అడపాదడపా ప్రయత్నాలు జరు గుతున్నాయి.ఎవరైనా ముఖ్యులు చనిపోయినప్పుడు పెద్దసంఖ్యలో పేదప్రజలు, కూలీనాలిజనాలు రహదారి ప్రమాదాలకు గురై మరణించినప్పుడు ఈ రోడ్డు ప్రమాదాల గూర్చి చర్చించడం, చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించడం ఆ తర్వాత మరిచిపోవడం ఆనవాయితీగా మారిపోయింది. అధికశాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని నిపుణుల అధ్యయనంలో తేలింది. కొందరు డ్రైవర్లు మద్యంసేవించి వాహనాలు నడుపుతుండడంవల్ల కూడా ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. మరొకపక్క రహదారుల్లో మద్యంషాపులు పెట్టి అమ్మేందుకు పాలకులు కూడా ప్రోత్సహిస్తున్నారు. దీనివల్ల పాలకులు ఆశించిన మేరకు ఆదాయం పెరుగుతుండవచ్చు కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఒకరు కాదు, ఇద్దరు కాదు పదులు, వందలు కాదు, వేలసంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. దేశవ్యాప్తంగా ఈ పదేళ్లలో పది, పది హేను లక్షలమంది మృత్యువాతపడ్డారంటే ప్రమాదాలు ఏస్థాయిలో ఉన్నాయో, ఎన్ని కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నాయో చెప్పకనే చెబుతున్నాయి.

## ఒక్క మాట

కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ అభాగ్యులకు ఏమిచ్చినా, మాటలతో ఎంతఊరట కల్పించినా ఆలోటు తీర్చలేం, పూడ్చలేం. ప్రమాదాలకు గురై అసువులు వీడిన వారి శవాలను తీసుకువెళ్లే ఆర్థికస్తోమత లేక బంధువులు అక్కడికక్కడే ఖననం చేసిన సంఘటనలు కోకొల్లలు. తమ ఆప్తులను కడసారి చూడడానికి కూడా నోచుకోని వారెందరో ఉన్నారు. ఈప్రమాదాల నివార ణకు పాలకులు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయడంలేదేమోననిపిస్తున్నది. రోడ్డురవాణా విభాగంలో ఎన్ని చర్యలు తీసుకున్నా దళారుల ప్రమేయాన్ని పూర్తిగా నిరోధించలేకపోతున్నారు. ప్రభుత్వ విధానంలోనే ప్రజాసంక్షేమం కంటే ఆదాయమే పరమార్థంగా ఉన్నదేమోననిపిస్తున్నది. ఎవరు ఎలా పోయినా, ఎంత మంది ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోయినా,ఎన్నిలక్షల కుటుంబాలు వీధినపడినా ధనార్జనే ధ్యేయంగా పాలకులు వ్యవహరిస్తున్నారు. ఎన్నిసార్లు నిబంధనలు ఉల్లంఘించినా, కాలం చెల్లిన వాహనాలతో నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై ఇష్టానుసారంగా తిప్పుతున్నా తమకు డబ్బుకడితే చాలన్నట్లు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంటే, మహాఅయితే జరిమానా చెల్లిస్తే చాలు అనే ధీమాతో వాహనచోదకులు బరితెగిస్తున్నారు. ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టే పాలకులు నిర్లక్ష్యంగా వాహనాలను నడిపేవారి నుంచి జరిమానాలు వసూలు చేయాలని అధికారులకు లక్ష్యాలు నిర్ణయిస్తుంటే ఏమనుకోవాలి? ప్రమాదాలు జరగకుండా చూడడం కంటే నిబంధనలను ఉల్లంఘిస్తున్నవారిపై కేసులు పెట్టి జరిమానాలు విధించడం తద్వారా ప్రభుత్వ ఖజానాకు రాబడిని ఇబ్బడిముబ్బడిగా పెంచడం లక్ష్యంగాఉన్నట్లు కన్పిస్తున్నది. అంతేకాదు నెలనెలా ఎన్నికేసులు పెట్టాలి? ఎంత డబ్బు వసూలు చేయాలో లక్ష్యాలు నిర్ణయిస్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయికిపోయిందో అర్థంచేసుకోవచ్చు. సందట్లో సడేమియా అన్నట్లు కొందరు అధికారులు ఈ పేరుతో సొంత ఖజానాను నింపుకుంటున్నారు. ఇక్కడ ప్రమాదాల నివారణకు అందుకు కారణమయ్యే వాహనాల కట్టడి అనే లక్ష్యం నీరుగారిపోగా, అటువంటి వాహనాలకే పర్మిట్లు, లైసెన్సులు జారీ అవుతున్నాయి. యేడాది యేడాదికి ప్రమాదాలు పెరిగి పోతుంటే కమిటీలు, సమావేశాలు, చర్చలంటూ కాలం గడుపుతున్నారేతప్ప పటిష్టమైనచర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గతంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీనియర్ పోలీసుఅధికారి నేతృత్వంలో రోడ్‌సేఫ్టీ ఆథారిటీని ఏర్పాటు చేశారు. కానీ ఈ విభాగానికి కనీస అవసరాలను కూడా పట్టించుకోలేదు. నిధులు, విధులు, చివరకు సిబ్బందిని కూడా కేటాయించకపోవడంతో ఆ ఆథారిటీ కేవలం అలంకారప్రాయంగా మిగిలిపోయింది. రోడ్డు ప్రమాదాలు భారతదేశంలోనేకాదు యావత్ ప్రపంచంలో కూడా ఈ ప్రమాదాలు కలవరపరుస్తున్నాయి. ప్రమాదాల నివారణకు పటిష్టమైన తక్షణచర్యలు అవసరమని గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2011-2020 వరకు అంతర్జాతీయరోడ్డు భద్రతా కార్యాచరణ దశాబ్దంగా ప్రకటించి కొన్నికార్యక్రమాలు చేపట్టింది. వివిధ శాఖల మధ్య సన్నిహిత సమన్వయసహకారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పక్షాల క్రియాశీలభాగస్వామ్యంద్వారా ఈ ప్రమాదాలకుచాలావరకు అడ్డుకట్ట వేయవచ్చునని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. అమెరికా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్ నెదర్లాండ్స్ తదితర దేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా చట్టాలను కఠినంగా అమలు చేస్తూ ప్రమాదాలను చాలావరకు నియంత్రించగలిగారు. ప్రమాదాలకు గురైనవారు మృత్యువాతపడకుండా సకాలంలో వైద్యసహాయం అందించేలా స్వీడన్‌లో 1997లో ప్రారంభించిన 'విజన్‌జీరో' లక్ష్యసాధనలో చాలావరకు సఫలీకృతమైందని చెప్పొచ్చు.కానీభారత్‌లో మరణాల సంఖ్య పెరుగుతూనే ఉన్నది. నిత్యం రహదారులు రక్తసిక్తమవుతూ అనేక కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. వేలాది మంది అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకులీడుస్తున్నారు. కుటుంబ యజమాని చనిపోతే ఆ కుటుంబం పరిస్థితి ఎలాఉంటుందో ఊహించుకోవచ్చు. రోడ్డు ప్రమాదాల నివారణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడమాని మానవతాదృష్టితో ప్రమాదాలనివారణకు త్రికరణశుద్ధిగా నడుంకట్టాలి. ●

# ఆదాయంలో ఎపిని అధిగమించిన తెలంగాణ!

శిరందాసు నాగార్జున

రాష్ట్రం విడిపోయిన తరువాత తెలంగాణ అనేక విధాల లాభపడుతోంది. రాజకీయ, పరిపాలన, ఆర్థిక కారణాలు ఏవైనా కానీ ఆంధ్రప్రదేశ్ మాత్రం బాగా వెనుకబడిపోతోంది. అభివృద్ధి, విదేశీ పెట్టుబడులు, పారిశ్రామిక, సాఫ్ట్‌వేర్ రంగాలలో తెలంగాణ దూసుకుపోతోంది. ఎపి మాత్రం రోజు రోజుకు దిగజారిపోతోంది. ఒపక్క తెలంగాణలో అనేక కొత్త పరిశ్రమలు వస్తుంటే, ఎపిలో మాత్రం కొత్త పరిశ్రలు రాకపోగా ఉన్న పరిశ్రమలుకూడా తరలిపోవడం లేదామూతవేయడం జరుగుతోంది.ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల్లో అనేక మార్పు వచ్చాయి. వనరులు, జనాభా, నైపుణ్యం, కలిగిన మానవ వనరుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌పై చేయిగా ఉంది. విభజన తర్వాత మొదటిసారిగా ఆదాయంలో తెలంగాణ ఎపిని అధిగమించింది. జిఎస్టీ, సేల్స్, ట్యాక్స్, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం ఎపి ఆర్థిక వ్యవస్థకు ప్రధాన వనరుగా ఉంది. తెలంగాణతో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో ఎంపిలో అవి బాగాతగ్గాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎపి కంటే తెలంగాణ ఆదాయం రూ. 1077 కోట్లు పెరిగింది. 2021-22తో పోల్చితే 2022-23 తెలంగాణ ఆదాయం రూ. 31,881 కోట్లు పెరగగా, ఎపి ఆదాయం రూ. 5,730 కోట్లు మాత్రమే పెరిగింది. దీంతో ఎపికి మించి తెలంగాణ 1,077 కోట్లఆదాయం అధికంగా సంపాదించింది.

2022-23లో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎపికి రూ. 36,048 కోట్లు గ్రాంట్లు అందగా, తెలంగాణకు రూ. 13,179 కోట్లు మాత్రమే వచ్చాయి.అంటే తెలంగాణ కంటే ఎపికి రూ. 22,869 కోట్లు ఎక్కువ గ్రాంట్ వచ్చింది. అయినప్పటికీ ఆదాయంలో తెలంగాణ మొదటిసారిగా ఎపిని అధిగమించింది. అనేక కారణాల వల్ల ఎపిలో జిఎస్టీ, సేల్స్‌టాక్స్, రిజిస్ట్రేషన్ వంటి రాబడులు తగ్గాయి. 2021-22లో జిఎస్టీ రూపంలో తెలంగాణకు రూ.34,489 కోట్లు రాగా ఎపికిరూ. 34262 కోట్లువచ్చాయి.అలాగే 2022-23లో తెలంగాణ జిఎస్టీ ఆదాయం రూ. 41,888 కోట్లకు పెరిగింది. ఎపి జిఎస్టీ ఆదాయం మాత్రం రూ. 38,840కోట్లకు మించలేదు. సేల్స్‌టాక్స్ రాబడిలో కూడా ఎపి వెనుకబడిపోయింది. గత ఆర్థిక సంవత్సరంలో పెట్రోల్, డీజిల్ మద్యంపై విక్రయ పన్ను ద్వారా తెలంగాణకు 29,604 కోట్లు రాగా ఎపికి రూ.18,004 కోట్లు మాత్రమే వచ్చాయి. 2021-22లో ఎపికి వచ్చిన సేల్స్‌ట్యాక్స్‌కంటే ఇది రూ.2,900 కోట్లు తక్కువ. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాలద్వారా తెలంగాణ రూ.18,470 కోట్ల ఆదాయాన్ని ఆర్జించగా ఎపి రూ.14,798 కోట్లు మాత్రమే ఆర్జించింది. తెలంగాణతో పోలిస్తే స్టాంపుల రిజిస్ట్రేషన్ల ఆదాయంలో కూడా ఎపి వెనుకబడిపోయింది. 2022-23లో రిజిస్ట్రేషన్ల ద్వారా ఎపికి రూ.8,022 కోట్లు రాగా తెలంగాణకు రూ. 14,228 కోట్లు వచ్చాయి. 2021-22తో పోలిస్తే తెలంగాణ రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ.2వేల కోట్లు పెరగ్గా, ఎపి ఆదాయం రూ.400కోట్లు పెరిగింది. ప్రభుత్వ భూములు అమ్మి ఆదాయం సమకూర్చుకోవాలని ఎపి ప్రభుత్వం భావించి 2021లో మిషన్ ఎపి బిల్డ్‌ను ప్రారంభించింది.అయితే హైకోర్టు అడ్డు చెప్పడంతో ఎపి ప్రభుత్వం ఆ ఆలోచనను విరమించుకుంది. దీంతో ఎపి ప్రభుత్వం ప్రభుత్వ భూములను బ్యాంకుల్లో తాకట్టుపెట్టి అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తీసుకుంది. విదేశీ పెట్టుబడులకు సంబంధించి కేంద్రప్రభుత్వ రంగసంస్థ డిపార్ట్‌మెంట్ ఆఫ్‌ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీఅండ్ ఇంటర్నల్ ట్రేడ్‌నివేదిక ప్రకారం 2019 అక్టోబరు నుంచి 2022 డిసెంబరు వరకు తెలంగాణ 7వస్థానంలో ఉంటే ఎపి 14వస్థానంలో ఉంది. మిగిలిన పొరుగు రాష్ట్రాలు కర్ణాటక 2వస్థానంలో, తమిళనాడు 5వస్థానంలో ఉన్నాయి. తీర ప్రాంతంలో ఉన్న రాష్ట్రం ఈ స్థితిలో ఉండడం బాధాకరం. రాష్ట్రంలో నైపుణ్యత కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయి. అయినా పెట్టుబడులు పెట్టడానికి పెట్టుబడిదారులు రాష్ట్రానికి ఎందుకు రావడం లేదు. ఉన్న పరిశ్రమలు ఎందుకు మూతపడుతున్నాయి? ఎందుకు తరలిపోతున్నాయి? ఆదాయం లో ఎందుకు ఇంత వెనుకబడిపోతున్నామో ఆలోచించాల్సిన అవసరం అందరికి ఉంది. ●

# చరిత్ర సృష్టిస్తున్న నారీమణులు

బి. లలితానంద ప్రసాద్

ఇటీవల ప్రకటించిన జాతీయ సివిల్ సర్వీసుల్లో అత్యున్నత నాలుగు స్థానాల్లో మహిళలు ఉండడం దేశానికి ఎంతో గర్వకారణం. ఇది వరుసగా రెండో సంవత్సరం ఇలా రావడం మరింత మహదానందం కలిగిస్తుంది. గత శతాబ్దంలో సాహిత్యపరంగా సామాజికంగా అస్తిత్వ ఉద్యమాలు ఆరంభానికిముందు రచయితలు విరివిగా కాల్పనిక నవలలు రాస్తుండేవారు. అవి ఎంతో ప్రాచుర్యం పొంది పాఠకుల సంఖ్య విపరీతంగా పెరగడం అందరికీ తెలిసిందే. అప్పట్లో అమ్మాయి పుడితే మరో రచయిత్రి పుట్టిందని అనేటంతగా, పైగా అప్పటి యువకుల్ని బాలికలతో పోల్చి ఎద్దేవా చేస్తున్నట్లు జోకులు వస్తుండేవి. ఆమె నవలలు రాసి బతుకుతుంది. నీవు ఎలా బతుకుతావురా? లాంటివి. ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా తాజాగా ఓ కార్టూన్లో పాప పుడితే హాస్పిటల్ వారు ఐఎఎస్, ఐపిఎస్ తండ్రి అయ్యారనే చెప్పడం ఇప్పటిపరిస్థితికి అద్దం పడుతుంది. ఈ సందర్భంగా సుధామూర్తి గారి మాటలు వాస్తవాలని ధ్రువీకరించాయి. 'నేను మూర్తి గారిని పారిశ్రామికవేత్తను చేస్తే మా అమ్మాయి ఏకంగా తన భర్తని బ్రిటన్ ప్రధాని చేసింది. ఆమాటలు వారి వ్యక్తిత్వ ఔన్నత్యానికి, అపార ఆత్మవిశ్వాసానికి ప్రతీకలు. ప్రతి మగవాడి విజయం వెనుక కూడా మహిళలు ఉంటారు అనడానికి ఇలాంటివి ఎన్నో తిరుగులేని దాఖలాలు. మహాదార్శనిక రచయిత గురజాడ 'ఆధునిక స్త్రీ చరిత్రను తిరగరాస్తుంది' అనేది ఆయా రూపాల్లో ఇప్పుడిప్పుడే సాక్షాత్కరిస్తుంది. మనదేశానికి సంబంధించి ఇదంతా ఇంచుమించు గత రెండు శతాబ్దాల్లో ఎందరెందరో మహోన్నత సంస్కర్తల కృషి ఫలితం. దాదాపు అన్ని మతాలు స్త్రీలపై పలు రూపాల్లో ఆంక్షలు పెట్టడంలో అప్పటికీ, ఇప్పటికీ, దుర్మార్గంగా, కిరాతకంగా పోటీపడుతూనే ఉన్నాయి. అయినా నాగరికులు అనుకునే పశ్చిమ దేశాల కన్నా ఎంతో ముందుగానే ఆసియా దేశాల్లో గోల్డామీర్, సిరిమావో బండారునాయకే, ఇందిరాగాంధీ, బెనజీర్ భుట్టో, షేక్‌హసీనా లాంటివారు ఆయా దేశాల్లో ప్రభుత్వాధినేతలయ్యారు. ప్రపంచా నికి తమ సామర్థ్యాన్ని నిరూపించారు. పైగా కొన్ని పాశ్చాత్య దేశాల వారి కన్నా ముందుగానే ఇక్కడ మహిళలకు ఓటు హక్కు లభించింది.నిజానికి ఈ స్వల్ప ఒకటిన్నర రెండు శతాబ్దాల కాలం కన్నా తొలినుండి స్త్రీలకు తగినంతగా స్వేచ్ఛ,విద్య, సమానస్థాయి లాంటివి ఇచ్చి అన్నివిధాలా ప్రోత్సాహం ఇచ్చిఉంటే మనదేశంతో పాటు ప్రపంచమంతా కూడా ఊహించలేనంతగా ఉన్నతత్వాన్ని మహిళాశక్తి సాధించగలిగి ఉండేది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. మన పాలనా వ్యవస్థలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా అత్యున్నత స్థానాలను ఐఎఎస్, ఐపిఎస్ ఎంపికైన మహిళలు 2018నుండి ఇటీవల ఫలితాలవరకు గణనీయంగాఉన్నారు. గతంలోని వారు 24 శాతం నుంచి 24 శాతానికి పెరిగారు. ఇది



ఎంతో ఆహ్వానించదగిన అత్యంత అవశ్యకత పరిణామం. మనతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలలో తగినంత బాధ్యతాయుతంగా, జవాబుదారీతనం కలిగి ఉండటానికి వారి భాగస్వామ్యం తప్పనిసరిగా పరిగణించాల్సి ఉంది. అది బహుళ ప్రయోజనాలకు దారితీస్తుందని నిష్పాక్షిక విజ్ఞులు అందరూ విశ్వసిస్తున్నారు. అన్ని రంగాలలో వారు మరింతగా రావాలని కోరుకుంటున్నారు.అయితే వాస్తవానికి మనదేశంలో అన్ని రంగాలలో వివిధ స్థాయిల్లో పలు హోదాల్లో సమానవకాశాలు పొందటానికి మహిళలు బహుదూరంలో ఉన్నారు. అందునా ప్రభుత్వరంగ ఉన్నతస్థానాల్లో మరింతగా ఇందుకు ఉదాహరణగా గత 70 సంవత్సరాలలో మనకు ఒక్క మహిళా కేబినెట్ సెక్రటరీ లేరు. మార్పుదిశగా పవనాలు ఏమాత్రమైనా ఈ శతాబ్దంలోనే ఆరంభమయ్యాయి. 2001లో తొలిసారిగా ఫారెన్ సెక్రెటరీగా ఓ మహిళ నియమితులయ్యారు. అలాగే తొలిఫైనాన్స్ సెక్రటరీ 2011లో ఓ మహిళా అధికారిని నియమించారు. ఇదిలా ఉంటే 2021లో యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పౌర పాలనలో జెండర్ సమానత్వం గ్లోబల్ రిపోర్టు ప్రకారం మనదేశంలో ఉన్నత న్యాయస్థానాల్లో మహిళలు ఉన్నది కేవలం 12 శాతం. అదే సింగపూర్‌లో 29 శాతం. ఆస్ట్రేలియాలో 40 శాతం. స్వీడన్లో 53 శాతం. ఇక దశాబ్దాలు గడుస్తున్నా ఎన్ని ప్రభుత్వాలు మారిన పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకి అతిగతిలేకపోవడం మన శాసనకర్తల చిత్తశుద్ధికి నిదర్శనం. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాల ప్రకారం వీటిలో ఉత్తమ ఫలితాల సాధనలో అనంతర ఎంపిక,మరింత పైస్థాయికి చేరడం అసాధ్యమేమీ కాదని వీరంతా నిరూపించారు. ఈ సివిల్స్ ద్వారా సాధించినస్థానాలు, ఉన్నత పదవులు రాజకీయాల్లో వారిలాగా తాత్కాలికమైనవి కావు. వారికి సుదీర్ఘకాలం ప్రజలందరికీ సేవ చేసుకునే అవకాశం లభిస్తుంది. వారి చిత్తశుద్ధి, అంకితభావంపైన ఏ దేశం భవిష్యత్తు అయినా ఆధారపడి ఉంటుంది. పైపెచ్చు వీరికి రిజర్వేషన్ ద్వారా రాజకీయపదవులు పొందిన మహిళలకు నిరంతరం వెన్నంటి ఉండే వారి కుటుంబ సభ్యులు లేక నియమించిన పెత్తందార్లు లాంటి మగవారి బెడద,జోక్యం ఉండదు.వారిని వారి పదవిని నామవాశిష్టం చేయడం అంతకన్నా ఉండదు. ఎవరి వల్లకాదు. ఈ రీత్యా ఈ స్థానాల్లోకి మరింతగా మహిళలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం మహిళలకు సంబంధించిన మొత్తం బ్యూరోక్రసీకి సంబంధించి అగ్రరాజ్యమైన అమెరికా, చైనాలతో పోలిస్తే పూరించాల్సిన వెకెన్సీలు ఎన్నోఉన్నాయి. గత సంవత్సరం పార్లమెంటరీ కమిటీ రిపోర్టు ప్రకారం విధుల నిర్వహణకు అవసరమైన నిర్దేశిత ఐఎఎస్‌ల కన్నా ఉన్నవారు జమ్మూకాశ్మీర్‌లో 57శాతం, జార్ఖండ్‌లో 37 శాతం తక్కువగా ఉన్నారు. ఇలాగే ఇతర రాష్ట్రాల్లోనూ పరిస్థితి నెలకొనిఉంది. ఒకపక్క ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిఉండి మరోపక్క ఎంతో వైవిధ్య భరిత సంక్లిష్ట సమాజంలో ఇంకోపక్క వేగంగా పురోగమిస్తున్న ఆర్థిక వ్యవస్థలో సమాంతరంగా పలు రూపాల్లో వివిధ రుగ్మతలను ఎదుర్కొంటున్న వ్యవస్థలో బ్యూరోక్రసీ తగినంతగా లేనప్పుడు, ఉన్నది సమర్థవంతంగా పనిచేయనప్పుడు ఆ జాతి యావత్తు భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. వీటిని పరిగణనలోకి తీసుకుని తక్షణం సరిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

### జూన్9లోపు బ్రిజ్‌ను అరెస్టుచేయకపోతే

# ఉద్యమం ఉధృతం

## రెజ్లర్ల నిరసనలకు మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా అల్టిమేటమ్



**బెంగళూరు, జూన్ 2:** రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఎఫ్ఆర్‌నమోదుచేసిన ఎంపి బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌ను ఈనెల 9వ తేదీలోపు అరెస్టుచేయాలని సంయుక్తకిసాన్‌మోర్చా అల్టిమేటమ్ ఇచ్చింది. లేనిపక్షంలో భారీఎత్తున మరో ఉద్యమాన్ని నిర్వహిస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. వెంటనే బ్రిజ్‌భూషణ్‌ను ఇప్పటికే అరెస్టుచేయాలని డిమాండ్ చేసారు. బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ ఆరోపణలపై ప్రభుత్వం ఇప్పటికైనా రజ్లర్ల సమస్యలను పట్టించు కోవాలని, వారి సమస్యను సానుభూతితో అర్థం చేసుకోవాలని సూచించారు. ఈనెల 9వ తేదీ రెజ్లర్లతో కలిసి తాము జంతర్‌మంతర్ వద్దకు వెళతామని, అక్కడే పంచాయతీ నిర్వహిస్తామని, అలాగే దేశవ్యాప్త నిరసనలుకూడా నిర్వహించేందుకు తమ మిత్రులకు వర్తమానం అందిస్తామని రైతునేత రాకేష్ తికాయత్ అన్నారు. రైతునేతల జోక్యంతోనే రెజ్లర్లు తమ పతకాలను గంగలో కలిపేయాలన్న నిర్ణయాన్ని విరమించుకున్నారు. హరిద్వార్‌కు మూకుమ్మడిగా పతకాలతో పయనం అయిన రెజ్లర్లను రైతునేతలు వారించారు. ఎంతో కఠోర(శమకోర్చి సాధించిన పతకాలను ఇలా చేయవద్దని, మీకు అండగా మేము న్నామంటూ వారు ముందుకురావడంతో రైతునేతల భరోసాకు రెజ్లర్లు స్పందించారు. అదేవిధంగా రెజ్లర్లకు మందుతగా ఎంపి ప్రీతిముండా కూడా ముందుకువచ్చారు. బ్రిజ్ భూషణ్‌పై ఇప్పటికైనా చర్యలుంటాయనే భావి స్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. నెలరోజులకుపైగా రెజ్లర్లు చేస్తున్న నిరసన దీక్షలు ప్రభుత్వాలకు కనిపించకపోవడం దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యా నించారు. ఏ మహిళ ఫిర్యాదుచేసినా ముందు చర్యలు తీసుకోవాలనిఆమె పేర్కొన్నారు. ఒక బిజెపి ఎంపిగా తాను మాట్లాడటంలేదని, సాటి మహిళగా చెపుతున్నట్లు ఆమె వ్యాఖ్యలుచేసారు. రెజ్లర్ల పరంగా యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌కూడా అస హనం వ్యక్తంచేసిందని ముందే గుర్తుచేసారు. 45 రోజుల్లోగా డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షపదవికి ఎన్నికలు నిర్వహించక పోతే రెజ్లింగ్‌సమాఖ్య గుర్తింపును రద్దుచేస్తామని ఇటీవల హెచ్చరించిన సంగతి తెలిసిందే. విచారణకమిటీ వేస్తే అది కేవలం ప్రచారం కోసం చేసినట్లు మాత్రమే ఉంటుందని ముందే అన్నారు. తమ పార్టీకి దేశమే ముఖ్యమని, తర్వాతనే పార్టీ ప్రాధాన్యమని, వ్యక్తిగతానికి చివరి ప్రాధాన్యత ఉంటుందని, కానీ ప్రభుత్వంలో అయినా పార్టీలో అయినా ఒక వ్యక్తి ఆలోచనలు కీలకమని, భారీ స్థాయిలో ఆందోళనలు చెలరేగుతుంటే గుర్తించకపోవడం సరికాదన్నది అభిప్రాయమన్నారు.



## రెజ్లర్లకు న్యాయం జరగాల్సిందే

### కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

**న్యూఢిల్లీ, జూన్2:** భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న రెజ్లర్లకు న్యాయం జరగాలని అందరూ కోరుకుంటున్నట్లు కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ చెప్పారు. అయితే న్యాయ ప్రక్రియను అనుసరించి మాత్రమే అది సాధ్యమవుతుందన్నారు. నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని కేంద్రం కోరుకుంటోంది.ఈ కేసు ప్రస్తుతం విచారణ దశలో ఉన్నందున న్యాయస్థానం తీర్పు కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. న్యాయప్రక్రియను అనుసరించే చర్యలు ఉంటాయి అని ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఠాకూర్ అన్నారు. రెజ్లర్ల ఆరోపణలపై ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదికను సమర్పించిన తర్వాత ప్రస్తుతం ఈ కేసును ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ కేసులో పక్షపాత వైఖరికి తావులేదని, పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిగిన తర్వాత చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు త్వరలోనే చార్జిషీట్ దాఖలు చేస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. వీలైనంత త్వరగా దర్యాప్తు పూర్తి కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రెజ్లర్ల ప్రతి డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించిందని, అంతేకాకుండా బ్రిజ్‌భూషణ్‌పై మోపిన ఆరోపణలపై విచారణకు ఓ ప్రత్యేక ప్యానెల్‌ను ఏర్పాటు చేసిందని అనురాగ్ ఠాకూర్ గుర్తు చేశారు. డబ్ల్యుఎఫ్ఐ వ్యవహారాలను నిర్వహించేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయాలని భారత ఒలింపిక్ సంఘాన్ని కోరినట్లు చెప్పారు. అథ్లెట్లయినా, సాధారణ మహిళలైనా వేధింపులు ఎదుర్కొంటే వీలైనంత త్వరగా న్యాయం జరగాలని ఆయన అన్నారు. డబ్ల్యుఎఫ్ఐ మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్ తమను లైంగికంగా వేధించారంటూ ఒలింపిక్, వరల్డ్ చాంపియన్‌షిప్‌లలో పతకాలు సాధించిన సాక్షిమాలిక్, వినేశ్ ఫొగాట్, భజరంగ్ పునియా, సంగీత ఫొగాట్ రెజ్లర్లు గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే.

## వేదికపైకి వెళుతూ తూలి పడిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**వాషింగ్టన్, జూన్2:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కిందపడిపోయారు. కొలరాడోలోని అమెరికా ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిన్న గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో బైడెన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేజిపై ఆయన కాలు జారి తూలి పడ్డారు. వెంటనే అప్రమత్తమైన ఆయన వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఆయనను పైకి లేపారు. ఆ తర్వాత ఆయన తన సీటు వద్దకు వెళ్లి కూర్చున్నారు. ఈ ఘటనలో బైడెన్‌కు ఎలాంటి గాయాలు కాలేదని వైట్‌హౌస్ ప్రతినిధి వెల్లడించారు. బైడెన్ కింద పడిపోయిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వయసు సంబంధిత ఆరోగ్య సమస్యలతో బైడెన్ బాధపడుతున్నారని పలువురు నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు బైడెన్ రాజకీయ ప్రత్యర్థి, మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఈ ఘటనపై స్పందించారు. బైడెన్ నిజంగానే పడిపోయారా? అని ప్రశ్నించారు. ఆయన గాయాలు కాలేదు కదా? అని అడిగారు. గతంలోకూడా ఆయన ఒకసారి సైకిల్‌నుంచి కిందపడిన సందర్భం ఉంది. ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో మిలిటరీ గ్రాడ్యుయేట్స్ కార్యక్రమం జరిగింది. ఇక్కడకు వచ్చిన బైడెన్ నడుచుకుంటూ వెళుతున్నక్రమంలో ఒక్కసారిగా తుళ్లిముందుకు పడిపోయారు. వెంటనే సిబ్బంది ఆయన్ను పక్కకు తీసుకెళ్లగా అక్కడున్నవారితోకలిసి ఆయనకూడా చిరునవ్వులు చిందించారు. 80ఏళ్ల బైడెన్ క్షేమంగానే ఉన్నట్లు వైట్ హౌస్ కమ్యూనికేషన్ డైరెక్టర్ బెన్‌లాబోల్ట్ ట్వీట్‌చేసారు. శారీరకంగా ఫిట్‌గా ఉన్నారని, నిత్యం వ్యాయామం చేస్తున్నారని ప్రకటించారు. 2020 నవంబరులోకూడా పెంపుడు కుక్కతో ఆడుకుంటూ కిందపడి కాలు విరగ్గొట్టుకున్నారు. అయితే ఆ గాయంనుంచి త్వరగానే కోలుకున్నారు. కాగా బైడెన్ కిందపడిన సంఘటనపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ స్పందించారు. బైడెన్‌కి మానసికంగానే కాదు ఇపుడు నడవడానికికూడా కష్టంగా ఉంది. అమెరికన్ల రక్షణకోసం పార్లమెంటు ఇపుడు అమెరికా రాజ్యంగంలోని 25వ సవరణను తెరమీదకు తీసుకురావాల్సిన తరుణం వచ్చిందంటూ ట్వీట్‌చేసారు. బైడెన్‌కు ఇది కొత్తకాదంటూ కొందరు సెటైర్లు వేస్తుంటే వయసుపైబడిన వ్యక్తికదా సహజమేనంటూ మరికొందరు ఆయనకు మద్దతుగా ట్వీట్లుచేసారు.



## యుపి స్థానిక సంస్థలకు యోగి బంపర్ ఆఫర్



**లక్నో, జూన్ 2:** యుపిలో వరుసగా రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తున్న సిఎం యోగీ ఆదిత్యనాథ్, తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత వాటి బలోపేతం కోసం కీలక చర్యలు తీసుకుంటున్నారు. ఇదే క్రమంలో స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించాలని తాజాగా ఆదేశాలు కూడా ఇచ్చారు. ఇప్పుడు వారిలో మెరుగైన పరితీరు చూపించే సంస్థలకు బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ రాష్ట్రంలోని పౌర సంస్థల పనితీరును మరింత మెరుగుపరిచేందుకు పరస్పర పోటీని ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే మంచి పనితీరు కనబరిచిన పురపాలక సంస్థలకు రివార్డులు ఇస్తామని ప్రకటించారు. కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపల్ కౌన్సిల్‌లు, నగర పంచాయతీల చైర్మన్‌లకు జరిగిన ఒకరోజు ఓరియంటేషన్ వర్క్‌షాప్‌లో యోగీ పలు ప్రకటనలు చేశారు. యుపిలో పరిశుభ్రత, స్వచ్ఛమైన తాగునీరు, మంచి రోడ్లు, సురక్షితమైన నగరం, స్వావలంబన అనే ఐదు అంశాల ఆధారంగా పౌర సంస్థల పనితీరును నిర్ణయిస్తామని సిఎం యోగీ ఆదిత్యనాథ్ ప్రకటించారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు వారికి ఇచ్చిన ప్రామాణికాలకు అనుగుణంగా మొదటి స్థానంలో నిలిచిన వారికి రివార్డు ఇస్తామని యోగీ వెల్లడించారు. ఈ ఐదు ప్రామాణిక అంశాల ఆధారంగా జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిన నగరపంచాయతీకి కోటి రూపాయలు, డివిజన్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన మున్సిపాలిటీకి రూ.2కోట్లు, రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.10 కోట్లు ఇస్తామని ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ అన్నారు.

# అమిత్‌షా హెచ్చరికలతో 150 ఆయుధాల అప్పగింత

**ఇంఫాల్, జూన్ 2:** మిలిటెంట్లు ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలోకి రావాల్సిందేనని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాచేసిన హెచ్చరికలకు అనుగుణంగా ఇప్పటివరకూ 140 ఆయుధాలను మణిపూర్ పోలీస్ యంత్రాంగానికి మిలిటెంట్లు అప్పగించారు. ఎవరైతే ఆయుధాగారంనుంచి ఆయుధాలను చోరీచేసుకువెళ్లారో వారిపై కఠిన చర్యలు తప్పవని చేసిన హెచ్చరికలు ఫలితాలనిచ్చాయి. గతనెల మూడునుంచి 29వ తేదీమధ్య సైనిక ఆయుధాగారాలనుంచి తస్కరించుకునిపోయిన ఆయుధాలన్నింటినీ వెంటనే అప్పగించాలని, గాలింపు చర్యలుప్రారంభిస్తామని, ప్రభుత్వ ఆయుధాలు ఎవరివద్దనైనా లభించినట్లయితే వారిపై కఠిన చర్యలు చట్టపక్రారం తప్పవని హెచ్చరించారు. దీనితో ఇప్పటివరకూ 140 ఆయుధాలను అప్పగించినట్లు మణిపూర్ పోలీసులు తెలిపారు. ఆయుధాగారాలపై దాడులు నిర్వహించి 1200కుపైగా ఆయుధాలను చోరీచేసినట్లు ఇప్పటికే కేసులు నమోద య్యాయి. వెయ్యి ఆయు ధాలు, పదివేలకుపైగా ఉన్న ఆయుధసామగ్రిని ఆయుధా గారాలనుంచి తస్కరించారని, మైతీ గ్రూపులకు చెందిన వారే ఈ అకృత్యాలకు పాల్ప డినట్లు అధికారులు ఫిర్యాదులు చేసారు. దీనివల్లనే హింసను కట్టడిచేయడం కష్టం అయిందని ఫలితంగానే భారీ విధ్వంసం చోటు చేసు కుందన్నారు. చుర్ చందాపూర్ జిల్లాలోని పోలీస్ స్టేషన్లనుంచి కుకి మిలిటెంట్లు ఆయుధాలను లూటీచేసారని అధికారులు తెలిపారు. అలాగే మరికొందరు ప్రభుత్వంతో చేసుకున్న ఎస్ఓఓకు విరుద్ధంగా వ్యవహరించారని అధికారులు హోంమంత్రికి తెలిపారు. ఎవ్వరైనా సరే ఈ ఒప్పందంలోని అంశాలను తెలుసుకోవాలని లేనిపక్షంలో ఒప్పం దాన్ని రద్దుచేసి కఠిన చర్యలు అమలుచేస్తామని హెచ్చరించారు. 24 గంటలు గడిచేసరికి మొత్తం 500 వరకూ ఆయుధాలు రికవరీ చేసారు. ఈ వివాదంలో ఒక కులానికి చెందిన పోలీస్ సిబ్బందికూడా ఆందోళనకారులకు సాయం చేసారని నిర్ధారణ అయిందని మణిపూర్‌లో ఉన్న సెక్యూరిటీ ఎస్టాబ్లిష్‌మెంట్ అధికారి స్పష్టంచేసారు. కొందరు మిలిటెంట్లు ఆయుధాల అప్పగింతకు ఇప్పటికీ ముందుకురాలేదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా బలగాల మద్దతుతో వారినుంచి రికవరీ చేయడం మంచిది కాదని అందుకే వెనుకంజ వేస్తున్నట్లు తెలిపారు. రెండుమైతీ గ్రూపులు లరాంబాయ్ టెంగ్గాల్, మైతీ లీపెన్ ఈ గ్రూపలే ఎక్కువగా నాయకత్వం వహిస్తున్నాయి. మైతీ, కుకీ ఘర్షణల్లో ఈరెండుగ్రూపులే కీలకంగా పనిచేసు న్నాయి. ఈ రెండుగ్రూపులనే కుకీ మిలిటెంట్లు తమను టార్గెట్‌చేస్తున్నాయని కూడా ఆరోపించాయి. కుకీలతో జరిగిన ప్రతిఘర్షణలోను వారి ప్రమేయం ఉందని కుకీలు మైటీలపై ఆరోపణలు చేస్తున్నారు. మణిపూర్‌లోమరిన్ని మిలిటెంట్ గ్రూపులు రాకుండా ముందస్తు జాగ్రత్తలుతీసుకోవాల్సి ఉందని ఈ మిలిటరీ అధికారి సైతం వెల్లడించారు. ఉగ్రకార్య కలాపాలకు పాల్పడుతున్నారన్న అభియోగాలపై దాడులకు తెగబడుతున్న 40 మంది కుకీ ఉగ్రవాదులను హతమార్చినట్లు స్వయంగా సిఎం బీరేన్‌సింగ్‌ప్రకటించారు. అయితే కేవలం కుకీ తెగనుంచే కాకుండా మైటీ కులస్తులనుంచి కూడా తరచూ సాయుధ బలగాలతో ఘర్షణలకు దిగుతున్నారని మిలిటరీ అధికారులు చెపుతున్నారు. కొండప్రాంతంలోని కుకీలు, మైతీ ప్రాబల్యం ఎక్కువ ఉన్న ఇంఫాల్‌లోయ సరిహద్దుల్లోనే ఎక్కువ ఘర్షణలు జరుగుతున్నాయి.





## జూన్12 సమావేశానికి 16 విపక్ష పార్టీల సంసిద్ధత

**న్యూఢిల్లీ, జూన్ 2:** దేశంలోని ప్రతిపక్షాలన్నింటినీ ఐక్యంగా ఒక్కటిచేసి ఒకేవేదికపైకి తీసుకురావడంతోపాటు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించే ఏకైక లక్ష్యంతో ఏర్పాటవుతున్న విపక్ష కూటమి ప్రత్యేక సమావేశానికి హాజరయ్యేందుకు ఆ పార్టీల నాయకులు సుముఖత వ్యక్తంచేసారు. వచ్చేనెల 12వ తేదీ పాట్నాలో జరిగే ఈ కూటమి ప్రత్యేక సమావేశానికి 16 పార్టీలు తాము హాజరవుతామని ధృవీకరించాయి. భావసారూప్యత కలిగిన పార్టీలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడంద్వారా బిజెపిని కట్టడిచేయవచ్చున్నది విపక్షాల భావనగా ఉంది. కీలకప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌కూడా తాము సమావేశానికి హాజారవుతామని ప్రకటించింది. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ జూన్12వ తేదీ సమావేశంలో తాము పాల్గొంటున్నామని ఎవరు హాజరవుతారనేది సీనియర్ నేతల అందుబాటులో ఉండటాన్ని బట్టి ఉంటుందన్నారు. మొదటిసారి జరుగుతున్న ఈ సమావేశంలో ఎనికల వ్యూహాన్ని చర్చించేందుకు కేటాయిస్తారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసే వ్యూహంపైనే చర్చిస్తారు.

# తనతో గడిపితే చికిత్సకు సాయంచేస్తానన్నాడు

# బలవంతంగా కౌగలించుకుని వికృత వెకిలిచేష్టలు



**బ్రిజ్ భూషణ్‌పై ఎఫ్ఐఆర్‌లోని వివరాలు బహిర్గతం!**

**న్యూఢిల్లీ, జూన్ 2:** లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలంటూ పలువురు దేశ అగ్రశ్రేణి రెజ్లర్లు ఢిల్లీలో గత నెల రోజులకు పైగా ఆందోళన చేస్తున్నారు. ఆయనపై చర్యలు తీసుకోకుంటే తమ పతకాలను గంగా నదిలో పడేస్తామని కూడా హెచ్చరించారు. రెజ్లర్ల లైంగిక వేధింపుల ఫిర్యాదుల ఆధారంగా ఢిల్లీ పోలీసులు బ్రిజ్‌పై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసులో నమోదైన రెండు ఎఫ్ఐఆర్‌ల వివరాలు బయటకు వచ్చాయి. ఎఫ్ఐఆర్‌ల ప్రకారం బ్రిజ్ భూషణ్ లైంగిక ప్రయోజనాలను డిమాండ్ చేశారని, ఆయనపై 10 వేధింపుల ఫిర్యాదులు కూడా నమోదయ్యాయని తెలిపింది. మహిళా రెజ్లర్లను అనుచితంగా తాకడం, వారి ఛాతీపై చేయి వేయడం, వారిని వెంబడించడం చేశారని ఎఫ్ఐఆర్‌లో పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు రెజ్లర్లు ఏప్రిల్ 21న ఫిర్యాదు చేస్తే, అదే నెల 28న రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. 354, 54(ఎ), 354(డి), 34 సెక్షన్‌ల కింద ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఇందులో నేరం రుజువైతే మూడేళ్ల జైలు శిక్ష పడనుంది. కాగా మొదటి ఎఫ్ఐఆర్‌లో ఆరుగులు ఒలింపియన్ల ఆరోపణలను పేర్కొనగా, మైనర్ రెజ్లర్ తండ్రి చేసిన ఆరోపణల ఆధారంగా రెండో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఫోటో దిగుదామనే సాకుతో బ్రిజ్ తనను గట్టిగా పట్టుకున్నాడని మైనర్ తన ఫిర్యాదులో పేర్కొంది. ఆయన భుజాన్ని గట్టిగా నొక్కడంతో పాటు, ఉద్దేశపూర్వకంగా తనను అనుచితంగా తాకాడని ఆమె ఫిర్యాదు చేసింది. తన వెంటపడొద్దని బ్రిజ్ భూషణ్‌కు స్పష్టం చేసినట్లు ఆమె తెలిపింది. బ్రిజ్‌భూషణ్‌కు భయపడి గదుల్లోనుంచి ఎప్పుడు బయటకు వచ్చినా బృందాలుగానే వచ్చేవారమన్నారు. అయినా కూడా మమ్మల్ని వేరుగా తీసుకెళ్లి అసభ్యకరప్రశ్నలువేసేవారని ఒక బాధితురాలు తన ఫిర్యాదులో వెల్లడించింది. బ్రిజ్‌భూషణ్ ఒకరోజు నన్ను పిలిచి నా ఒంటిపై టీషర్ట్ లాగారని, శ్వాసప్రక్రియను గమనిస్తున్నానంటూ నాఛాతీ పొట్టను అభ్యంతరకరంగా తాకారని, ఒకసారి నాకు తెలియని ఒక పదార్థం తీసుకొచ్చి తినమని చెప్పారని, దానివల్ల ఫిట్‌గా ఉంటావని ప్రదర్శన బాగా చేయొచ్చని చెప్పేవారని మరొక రెజ్లర్ ఆరోపించింది. కోచ్‌లేని సమయంలో తమవద్దకు వచ్చి ఇదేతీరులో ఉండేవాడని వెల్లడించింది. విదేశాల్లో జరిగిన పోటీల్లో గాయపడ్డానని, అప్పుడు ఆయన నాదగ్గరకు వచ్చి తనతో వస్తే చికిత్సకయ్యే ఖర్చులన్నీ ఫెడరేషన్ భరించేలా చూస్తానని లొంగదీసుకునే ప్రయత్నంచేసారన్నారు. ఫోటో తీసుకుందాం అంటూ తనను బలవంతంగా దగ్గరకు తీసుకుని గట్టిగా కౌగలించుకున్నారని మరో రెజ్లర్ ఆరోపించింది. అలాగే రెజ్లింగ్ సమాఖ్య కార్యదర్శి వినోద్ తోమర్‌పైనా ఒక మహిళా రెజ్లర్ ఆరోపణలుచేసారు. ఢిల్లీలోని డబ్ల్యు ఎఫ్ఐ కార్యాలయానికి వెళితే తోమర్ తనతో అభ్యంతరకరంగా వ్యవహరించాడని, అందరినీ బయటకు పంపించి తనను బలవంతంగా ఆయనవైపు లాక్కున్నారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒకరోజు తాను రెస్టారెంట్‌లో డిన్నర్‌కి వెళుతుంటే నిందితుడు సింగ్ తన డిన్నర్ టేబుల్‌కి పిలిచాడని, నా అనుమతి లేకుండా నాఛాతిపై తన చేతిని ఉంచి గట్టిగా హగ్‌చేసుకున్నాడని,

అక్కడితో ఆగకుండా మళ్లీ తన చేతిని నా ఛాతిపైకి కదిలించాడని, ఛాతిపైనుంచి పొట్టవరకూ చేతిని మూడు నాలుగు సార్లు పదేపదే అసభ్యంగా తాకాడని మరో అథ్లెట్ తన ఫిర్యాదులో వెల్లడించింది. తనతో గడిపితే ఒక క్రీడాకారిణిగా అవసరమయ్యే సప్లిమెంట్ కొనుగోలుకు సాయం చేస్తానని ఆఫర్ చేసాడని, తన తల్లితండ్రులతో ఫోన్‌లో మాట్లాడుతుంటే తనను బలవంతంగా కౌగలించుకున్నాడని ఒక అథ్లెట్ ఆరోపించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 267, మృతులు ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,91,143

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 267 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,91,143కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,55,533మంది కోలుకోగా 3736మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,874చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,294కి చేరగా,80,20,519మంది వరకు కోలుకున్నారు.1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,255కి చేరింది.అందులో 68,32,657మంది కోలుకున్నారు.71,930మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,386కి చేరింది.అందులో 40,47,926మంది కోలుకున్నారు. 40,355మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,509కి చేరింది.అందులో 35,72,374మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో 68.97 కోట్లకు చేరిన వైరస్ బాధితులు

## 68.85 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జూన్ 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. విభిన్న రకాల వేరియంట్లతో ప్రజలు సతమతం అవుతున్నారు. ఇప్పటికీ రోగులు ఆసుపత్రుల్లోనే సతమతం అవుతున్నారంటే వైరస్ ఉధృతిని అద్దంపడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 68.97 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.85 లక్షలమందిచనిపోయారు. మరో 38,024 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 66.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మ ఒత్తం 24.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.61 లక్షలమందిచనిపోయారు. మరో 5731 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.35 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.33 లక్షలమందిచనిపోయారు. మరో 6199 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.67 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.76కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 20.12కోట్లకుపైగా నమోదుకాగ ఆమరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. మరో 15,334 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి. దక్షిణ అమెరికా దేశాల్లో 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,113 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,07,411 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా వైరస్ బాధితులుంటే వారిలో 2,58,777 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లవరకూ నమోదుకాగా మరో 4,79,515 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లోమొత్తం 1.44కోట్లకుపైగా కేసులునమోదుకాగా 28,276 మందిచనిపోయారు. రికవరీలు 1.42కోట్లకుపైగా నమోదుఅయ్యాయి. మరో 1,45,573 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.



## ఎన్నికల్లో ఇచ్చిన ఐదు హామీల అమలుకు కేబినెట్ ఓకే!

### జూన్, జులై నెలలనుంచే హామీల అమలు: సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, జూన్ 2:** ఎన్నికల్లో ఇచ్చిన ఐదు హామీలను ఈనెలనుంచే అమలుచేసేందుకువీలుగా కర్ణాటక కేబినెట్ అమోదం తెలిపింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధ్యక్షతన జరిగిన కర్ణాటక కేబినెట్ సమావేశంలో ఎన్నికల హామీలను అమలుచేసేందుకు ఆమోదం లభించింది. వాటిలో మహిళలకు బస్సుల్లో ఉచితప్రయాణం అనేది నారీశక్తిపేరిట అమలవుతున్న ఈపథకం ఈనెల 11వ తేదీనుంచే అమలుచేసేందుకు నిర్ణయించింది. ఉచిత విద్యుత్‌పథకం గృహజ్యోతి ఏడాదిపాటు ఆ ఇంట్లో వినియోగం ఆధారంగా నిర్ణయిస్తారు. నెలకు సగటున వారి బిల్లును లెక్కించి పదిశాతం అదనంగా అందిస్తామని చెప్పారు. తుది సంఖ్య 200 యూనిట్లకు దాటకుండా ఉంటే ఎవ్వరూ బిల్లులు చెల్లించనవసరంలేదని, ఈ పథకం జులై 2నుంచి ప్రారంబిస్తామని అన్నారు. జులై వరకూ చెల్లించకుండా ఉన్నవారు మాత్రం వెంటనే బిల్లులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇక మహిళలకు ఆర్థికసాయం కింద గృహలక్ష్మిపేరిట ఇస్తునన నెలవారీ రెండువేల రూపాయలు ఆకుటుంబంలో పెద్దగా ఉన్న మహిలకు వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమచేస్తారు. అయితే వారి బ్యాంకుఖాతాలు ఆధార్‌తో లింక్ అయి ఉండాలి. ఆధార్‌లింకింగ్‌లో సాంకేతిక లోపాలవల్ల కాకుంటే ఈనెల 15నుంచి జులై 15వరకూ తనిఖీ ప్రక్రియ ఉంటుందని ఆగస్టు 15 నాటికి పూర్తిచేస్తారని, వెనువెంటనే చెల్లింపులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ స్కీం కేవలం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి, అంత్యోదయ కార్డుదారులకు అందుతుందని అన్నారు. ఇప్పటికే సామాజికభద్రత పింఛన్లు అందుకుంటున్నవారికి ఈ రెండువేలరూపాయలు కుటుంబ పెద్దకు వెళతాయని చెప్పారు. ఇక అన్నభాగ్య స్కీం కింద ప్రతి నిరుపేదకుటుంబానికి పదికిలోల బియ్యం అందుతాయని, గతంలో మేం ఏడు కిలోలు ఇచ్చామని, బిజెపి ప్రభుత్వంలో ఐదుకిలోలకు తగ్గించారని, ఇపుడు పదికిలోల బియ్యం కుటుంబ పెద్దపేరిట పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. ఈ స్కీం జులై ఒకటవ తేదీనుంచి ప్రారంభం అవుతుందన్నారు. ఉచితప్రయాణ హామీ కింద ముఖ్యమంత్రిమహిళలు ఉచిత బస్సుప్రయాణం వచ్చేనెల 11వ తేదీనుంచి అమలుచేస్తామని, అయితే కర్ణాటక రాష్ట్రం పరిధిలోమాత్రమే అనుమతులుంటాయని, అంతర్‌రాష్ట్ర సర్వీసుల్లో ఉండదని స్పష్టంచేసారు. ఎసి, లగ్జరీ బస్సుల్లో ఈ ఉచితం అమలుకాదని తెలిపారు. కర్ణాటక రవాణా సంస్థ 50శాతం సీట్లను పురుషులకోసం మరో 50శాతం మహిళలకు రిజర్వుచేస్తుందన్నారు. ఆరునెలలుగా నిరుద్యోగంతో బాదపడుతున్న యువకులకు డిగ్రీ ఉన్నవారు మూడువేల రూపాయలు రెండేళ్లపాటు అంటే 24నెలలపాటు అందుకుంటారని, యువనిధి గ్యారంటీకింద ఈస్కీం అమలుచేస్తామన్నారు. ట్రాన్స్‌జెండర్లకుసైతం ఈ పథకం అమలవుతుందన్నారు. ఇక డిప్లొమా హోల్డర్లకు ఈ స్కీం కింద నెలకు 1500 భృతి రెండేళ్లపాటు అందుతుందని, వారికి ఉపాధి లభించిన వెంటనే ఈస్కీం ఆటోమేటిక్‌గా రద్దవుతుందని ముఖ్యమంత్రి సిద్దరామయ్య తెలిపారు. ఎన్నికల్లో తాము ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు 50వేల కోట్లువ్యయం అవుతుందని, వాటిని ఉచితాల కిందపరిగణించ రాదని, వారి సాధికారతకు ఉపకరణాలుగా పరిగణించాలని కాంగ్రెస్ సీనియర్లు పేర్కొం టున్నారు.

## బ్రిజ్‌భూషణ్ అయోధ్య ర్యాలీకి అనుమతి నిరాకరణ

**అయోధ్య, జూన్ 2:** బిజెపి ఎంపి, రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ నిర్వహించతలపెట్టిన ర్యాలీకి అధికారులు అనుమతినిరాకరించారు. అయోధ్యలో ఈనెల 5వ తేదీ ర్యాలీ నిర్వహించాలనినిర్ణయించారు. అయితే అయోధ్య సర్కిల్ అధికారి ఎస్పి గౌతమ్ మాట్లాడుతూ ఇతర కార్యక్రమాలు ఆరోజు బిజీగా ఉన్నందున బిజెపి కౌన్సిలర్ ఛమేలాదేవి ఇచ్చిన అర్జీని తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. జూన్5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం కూడా ఉందని ఆరోజు అనేక కార్యక్రమాలకు అనుమతించినందున బ్రిజ్‌భూషణ్‌సింగ్‌తరపున చేసిన దరఖాస్తును అనుమతించలేమని అన్నారు. అయితే బ్రిజ్‌భూషణ్‌మాత్రం కేసు దర్యాప్తులో ఉందని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలున్నందువల్ల ర్యాలీని రద్దుచేసుకుంటున్నట్లు తెలిపారు. సింగ్‌కనుక ర్యాలీ నిర్వహిస్తే అయోధ్య, కాశీ, మధురా ప్రాంతాలనుంచి సాధువులు కూడా కొందరు వేదికపైకి ఉంటారని అంచనావేసారు.

## దేశద్రోహ చట్టంపై లాకమిషన్ సిఫారసులు

**న్యూఢిల్లీ:జూన్2:** బ్రిటిష్ కాలం నాటి రాజద్రోహ చట్టంపై గత ఏడాది సుప్రీంకోర్టు స్టేవిధించిన సంగతి తెలిసిందే. పునఃసమీక్ష పూర్తయ్యేదాకా ఈచట్టం కిందకొత్తగా కేసులు నమోదు చేయవద్దని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు సూచించింది. ఈ క్రమంలో దేద్రోహ చట్టానికి సంబంధించి లాకమిషన్ కీలక సిఫారసులుచేసింది. భారతీయ శిక్షాస్మృతిలోని 124ఎ సెక్షన్‌ను సెక్షన్ 124ఎ పునరుద్ధరించాల్సిందేనని స్పష్టంచేసింది. కొన్ని సవరణలతో ఈ సెక్షన్‌పై మరింత స్పష్టతనివ్వాలి.

**CSB Bank** PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 9th June 2023 at 12 noon. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 01-06-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | BHIMAVARAM | INDUKURI NAGA SRINIVASA VARMA | 4521540 | 1 | 542778.52 | 128.5 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branch.

Authorised Officer
CSB Bank

PRAKASAM | 3 June 2023

# రాష్ట్రంలో 8 జిల్లాలకు కొత్త రిజిస్ట్రార్లు

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 8 జిల్లాలకు కొత్త రిజిస్ట్రార్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజయనగరం, మచిలీపట్టణం, తిరుపతి, విశాఖ, వైఎస్సార్ కడప, ప్రకాశం(ఒంగోలు) జిల్లాల రిజిస్ట్రార్లురు, ఇతర జిల్లాలకు బదిలీ చేసారు. రిజిస్ట్రేషన్,స్టాంపుల శాఖ ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ హోదాలోని ఇద్దరిని మచిలీపట్టణం(కృష్ణా) విజయనగరం జిల్లా రిజిస్ట్రార్లుగా నియమించారు. విశాఖ డీఆర్ మూర్తికి ప్రధాన కార్యాలయంలో పోస్టింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తిరుపతి హథీరాం జీమఠం భూములు రిజిస్ట్రేషన్లల్లో అవకతవకలుజరిగాయన్న ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తిరుపతి డీఆర్ పీవీఎస్ బాబును కడపకు బదిలీ చేసారు. మరో వైపు జోన్-1లో ఆరుగురు, జోన్-3లో నలుగురు సబ్ రిజిస్ట్రార్లును బదలీ చేసారు.



# మోక్షప్రదాయం గోవిందుని 'దివ్యరథం'

**తిరుపతి, జూన్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** 'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మవిద్యతే" ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని చాటిచెప్పేలా తిరుపతిలోని గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులు ఉదయం రథంపై అధిరోహించి భక్తకోటిని కటాక్షించారు. భక్తులే అశ్వాలుగా గోవింద నామస్మరణల మధ్య అత్యంత భక్తివిశ్వా సాలతో లాగిన ఈ రథోత్సవం మాఢ వీధుల్లో కన్నులపండువగా సాగింది. టిటిడి ఆధ్వర్యంలోని గోవిందరాజస్వామి ఆలయంలో తొమ్మిదిరోజులపాటు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు శుక్రవారం ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుక్ను తరువాత ఆలయం నుంచి భూదేవిశ్రీదేవిసమేత గోవిందరాజస్వామి వెలుపలకు వచ్చి విశేషఅలంకృతులై దివ్యరథంపై కొలువుదీరారు. వేదమంత్రో చ్ఛరణల నడుమ స్వామివారిని బంగారుగొడుగు అమర్చిన మహోన్నరథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి రథంముందు భక్తులు గోవిందరాజా గోవింద నామస్మరణలతో స్వయంగా ఈ రధాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతు లయ్యారు. మాఢవీధులలో అడుగడుగునా భక్తులు కర్పూరనీరాజనాలు సమర్పించారు. రథోత్సవం అన్నివిధాలా శ్రేష్టమైంది. ఆత్మరథికుడు, శరీరమే రథం. బుద్ధిసారథి, మనస్సు పగ్గం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంలో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మశరీరం వేరని ,ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. ఈ రథోత్సవంలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, కంకణభట్టార్ ఏపి శ్రీనివాసదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఏఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.



## పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీలో

# డిసెంబర్ నాటికి ఆరురకాల సేవలు

## రాష్ట్రప్రభుత్వ సిజె డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం విద్య,వైద్యంకు అందిస్తున్న సేవల్లో భాగంగా తిరుపతిలో దాతల సహకారంతో ఆధునీకంగా నిర్మితమవుతున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో స్పెషాలిటీ వైద్యసేవలు డిసెంబర్‌నాటికి అందుబాటులోకి రావాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆ దిశగా పనులు వేగంగా చేపట్టాలని, ప్రణాళికలు సిద్ధంచేయాలని సూచించారు. ఇప్పటికే తిరుపతిలో పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో పిల్లల గుండె శస్త్రచికిత్సలకోసం దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన పిల్లలకు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి ఉచితంగా అందించడం ఆనందంగా ఉందన్నారు. ఆస్పత్రిలో వైద్యుల పనితీరు, సేవలను డాక్టర్ జవహర్‌రెడ్డి అభినందించారు. తిరుమల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి భవనం నిర్మాణ పనులను సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి పరిశీలించారు. టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాధరెడ్డి ,ఆర్‌ఎంఒ డాక్టర్ భరత్‌తో కలసి సిఎస్ ఆస్పత్రిని సందర్శించి పనులను పరిశీలించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి పద్మావతి సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో ఆరురకాల సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అందించే దిశగా చూడాలన్నారు. అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించుకుని ఆధునిక వైద్యపరికరాలు కొనుగోలుచేయనున్నట్లు తెలిపారు. హృదయాలయంలో జనరల్ వార్డులు, ఆపరేషన్ థియేటర్లు పరిశీలించారు. పద్మావతిలో కార్పొరేట్ స్థాయి కంటే మెరుగ్గా వైద్యసేవలందించడం ఆనందంగా ఉందన్నారు.



# శాస్త్రోక్తంగా గోవిందుని జ్యేష్ఠాభిషేకం

**తిరుమల,జూన్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** జ్యేష్ఠమాసంలో జ్యేష్టాపౌర్ణమికి ముగిసేలాగా మూడురోజులపాటు వైఖానస ఆగమోక్తంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని సంపంగి ప్రాకారంలో జరిపించే జ్యేష్టాభిషేక ఉత్సవాలు శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా మొదలయ్యాయి. ఏడాదిపాటు ఏడుకొండలవాడి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి అనేక సేవలు, కైంకర్యాలు జరుగుతాయి. ఈ సేవల్లో స్వామివారి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షించేందుకు జ్యేష్టాభిషేకాలు నిర్వహించడం పరిపాటి. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయంలోపల సంపంగిప్రాకారంలో ఉత్సవమూర్తులను వేంచేపుచేశారు. ఇక్కడ ఆలయ అర్చకులు, వేదపండితులు వేదోక్తంగా శ్రీసూక్తం, భూసూక్తం, పురుషసూక్తం,నీలాసూక్తం,నారాయణసూక్తాలను పఠిస్తూవేదపఠనాలతో బంగారుకవచాలను తొలగించి పాలు,పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలంతో పవిత్రంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. అనంతరం విశేషపూజాది కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా ఉత్సవమూర్తులకు వజ్రకవచం ధరింపజేశారు. సాయంత్రం సహస్రదీపాలంకారసేవలోనూ శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వజ్రకవచంలోనే వయ్యారంగా ఊయలలూగి ఆలయ మాఢవీధుల్లో ప్రదక్షణగా ఆలయంలోపలకు చేరుకున్నారు. గృహస్థభక్తులకు స్వామివారి ప్రసాదంగా చిన్నలడ్డూ బహుమానం అందజేశారు. ఈ తొలిరోజు కార్యక్రమాల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, టిటిడి బోర్డుసభ్యుడు మారుతీప్రసాద్, ఆలయప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం,ఆలయ పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు, గృహస్థ భక్తులు పాల్గొన్నారు.

# విపత్తులు ఎదుర్కొనేలా చర్యలు: జెఇఒ సదాభార్గవి

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** విపత్తులు ఎదురైనపుడు వాటిని ఎదుర్కేనేందుకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని టిటిడి జెఇఒ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. విపత్తులు సంభవించినపుడు అనుసరించాల్సిన వ్యూహం, చర్యలు, ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశాలున్న ప్రాంతాల ను గుర్తించాలని చెప్పారు.

# ప్రమాదాల నివారణకు ఆరు చెక్‌పాయింట్స్

## కాంక్రీట్ రీటైనింగ్ గోడల నిర్మాణం

## వాహనాల ఓవర్‌టేక్ నియంత్రణకు చర్యలు



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** దేశంనలుమూలల నుండి తిరుమలకు వచ్చే యాత్రికులు గోవిందుని దర్శనానంతరం కూడా సురక్షితంగా తిరుపతికి దిగివెళ్ళేలా ,ప్రమాదాలు జరగకుండా నివారణకు చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. దీనిపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు తిరుమల పోలీసు, విజిలెన్స్,రవాణా, ఆర్టీసి విభాగాలు ప్రణాళికలు రూపొందించుకోవాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు. మొదటిఘాట్‌లో తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకు అనుసరించాల్సిన వ్యూహంపై శుక్రవారం టిటిడి ఇఒ ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి,వీరబ్రహ్మం,తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య,ట్రాఫిక్ డిఎస్పీ కొండయ్యతో కలసి సమీక్షించారు. మొదటిఘాట్‌లో తిరుమల నుంచి తిరుపతికి వాహనాలు దిగే సమయంలో 1వ మలుపు, 7వమైలు, లింకురోడ్డు, గరుడ ఆకారం, దివ్యారామం ప్రాంతాల్లో చెక్‌పాయింట్లు ఏర్పాటు, రెండో ఘాట్ తరహాలో కాంక్రీట్ రీటైనింగ్ గోడలు నిర్మాణం, ఘాట్‌రోడ్డులో వేగనియంత్రణ, వాహనాలు ఓవర్‌టేక్ తదితర వాటిపై చర్యలు తీసుకునేందుకు చూడాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగి క్షతగాత్రులైతే వారిని తిరుపతిలో స్విమ్స్,బర్డ్ ఆస్పత్రులకు తరలించేలా అంబులెన్స్‌లు, వైద్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

## రైల్వే అవినీతి నిర్మూలన ముఖ్య అధికారి అరవింద్ అల్ఖేడే..

**గుంతకల్లు రైల్వే, జూన్ 2 ప్రభాతవార్త:** సమాజంలో దృగ్విషయమైన అవినీతిని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దక్షిణ మధ్య రైల్వేజోనల్ అవినీతి నిర్మూలన ముఖ్య అధికారి అరవింద్ అల్ఖేడే పేర్కొన్నారు. స్థానిక డిఆర్‌ఎం కారార్యలయంలో గురువారం అవినీతి అంశంపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సదస్సులో ఆయన మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంపై, సామాన్య ప్రజలపై, అవినీతి ప్రపంచ వ్యాప్తంగా విస్తృత ప్రభావాన్ని చూపుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలకు పెను సవాలుగా మారిందన్నారు. అవినీతి వృశంఖల మవటానికి మూలకారణాలను గుర్తించి, అవినీతి నిర్మూలన చట్టానికి పక్కాగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సదస్సులో విజిలెన్స్ విభాగానికి చెందిన రైల్వేజోనల్ ఉన్నతాధికారులు, డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి, అదనపు ఎడిఆర్‌ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి గజలక్ష్మి, అక్కిరెడ్డి, ప్రశాంత్‌కుమార్, శ్రావణ్‌కుమార్, జయశంకర్ చౌహాన్, ప్రదీప్‌బాబు, సుదర్శన్‌రెడ్డి, గంగరాజు, పుష్పరాజ్ మంగాచార్యులు, శీతల్ బన్సల్, శివప్రసాద్ డివిజన్‌కు చెందిన ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఎస్‌డిజిఎం అరవింద్ అల్ఖేడే, డిఆర్‌ఎం వెంకట రమణారెడ్డి అదనపు డిఆర్‌ఎంలు, సంబంధిత అధికారులతో కలిసి స్థానిక రైల్వే స్టేషన్, గుత్తి డీజిల్ షెడలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.



అవినీతిపై రైల్వేలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న జోనల్ అవినీతి నిర్మూలన ముఖ్య అధికారి అరవింద్ అల్ఖేడే

# రవాణాశాఖలో రోస్టర్ కమ్ మెరిట్‌లో ప్రమోషన్స్ ఇవ్వాలి

## రాష్ట్ర రెవెన్యూను నష్టపరచిన అధికారులపై చర్యలు తీసుకోండి: దళిత సేనా సమతా సైనికదళ్ డిమాండ్

**విజయవాడ, జూన్ 2, ప్రభాతవార్త :** రవాణాశాఖలో రోస్టర్ కమ్ మెరిట్ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలని రాష్ట్ర రెవెన్యూకు నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత జెఏసి నేత సమతా సైనిక దళ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శనం డిమాండ్ చేశారు. శుక్రవారం గవర్నరుపేటలోని అంబేద్కర్ భవన్‌లో దళిత జెఏసి ఆధ్వర్యంలో రవాణాశాఖలోని అవకతవకలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖలో రోస్టర్ కమ్ మెరిట్ ప్రాతిపదికన కాకుండా ఉద్యోగులు ప్రమోషన్స్ కేవలం మెరిట్ ప్రాతిపదికన ఇస్తున్నారని మెరిట్‌కమ్ రోస్టర్ రిజిష్టర్ అనేది ఎస్సీ, ఎస్టీ, బిసి, పిహెచ్‌లకు కేటాయించిన రోస్టర్ ప్రకారం రిక్రూట్‌మెంట్లో మెరిట్ ర్యాంక్ డేట్ ఆఫ్ బర్త్ సహాయంతో తయారుచేయబడిన ప్రమోషన్ రిజిష్టర్ అని అన్నారు. ఏపి రాష్ట్ర మరియు సబార్డినేట్ సర్వీస్ రూల్స్1996లోని రూల్ 22 మరియు 22ఏ నిబంధనలు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన కులాలు, మహిళలు, శారీరక వికలాంగులు రోస్టర్ విధానం ప్రకారం చేయాలని, డిటిసి స్థాయి అధికారిని విజయవాడ హెడ్ ఆఫీసుకుపిలిపించి కొన్ని నెలలగా ఉద్యోగం ఇవ్వకుండా, అటెండర్ పనులు చేయిస్తూ మానసికంగావేదిస్తూ ఆనందం పొందే ఎస్సీఉద్యోగిని ఏ రూల్ లేనప్పటికి తనకు వ్యతిరేకంగా ఉన్నవారిని కక్షసాధింపు చర్యగా విజయవాడ నుండి అనంతపురం వేయడం జరిగింది. షెడ్యూలు కులాల ఉద్యోగికి మూడు ఇంక్రిమెంట్లు కట్ చేయడం, లాక్‌డౌన్‌లో సస్పెండ్ చేయడం, విజయవాడ నిడమానూరు టయోటా షోరూంలో లైఫ్ టాక్స్ కోట్ల కుంభకోణానికి బాధ్యతలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఎరుకల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మోహన్‌కుమార్ ధర్మ, ఎస్సీ, ఎస్టీ, బిసి ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ స్వరూప్‌దత్, బహుజన సంఘర్షణ సమితి నాయకులు చర్చిల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దళిత జెఏసి నేత సమతా సైనిక దళ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శనం

# ఆదుకోవాలంటూ సిఎంను కలిసిన బాధితులు

## తక్షణమే సాయం అందించాలని కలెక్టర్‌కు ఆదేశం

## గంటల వ్యవధిలోనే చెక్కులు పంపిణీ చేసిన గుంటూరు జిల్లా కలెక్టర్

**గుంటూరు, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ యంత్ర సేవా పథకం రెండో విడత ప్రారంభోత్సవానికి శుక్రవారం గుంటూరు సిటీకి విచ్చేసిన సిఎం జగన్ మోహన్‌రెడ్డిని ప్రాణాం తక జబ్బు సమస్యలతోకలిసి బాధితుల సమస్య లను తెలుసుకుని వారికి 24 గంటల్లోనే సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌ను సిఎం ఆదేశించారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి బాధితులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని విసి హాలులో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జెసి. జి.రాజకుమారి, ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డిఆర్వో కె.చంద్రశేఖరరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకటశివరామిరెడ్డి, జిడిసిసిబి ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులుతో కలసి అనారోగ్యంతో బాధపడుతున్న సయ్యద్ ఫరూఖ్ ఆలీ, షేక్ ఖాదర్ బాషాలకు తక్షణసాయం కింద ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కులను అందజేయటం జరిగింది.. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ యంత్రసేవా పథకం రెండో విడత ప్రారంభోత్సవానికి గుంటూరు నగరానికి విచ్చేసిన సిఎంకు అనారోగ్య సమస్యతోగుంటూరు నగరం శ్రీనివాసరావుపేటకు చెందిన 14 సంవత్సరాల వయస్సు ఉన్న సయ్యద్ ఫరూఖ్ ఆలీ, మరియు 15 సంవత్సరాల వయస్సు ఉన్న షేక్ ఖాదర్ బాష తల్లిదండ్రులు సిఎంను కలవటం జరిగిందన్నారు. సిఎం ఇరువురికి తక్షణసాయం కింద చెరో లక్ష అందించాల్సిందిగా జిల్లా యంత్రాంగాన్ని ఆదేశిం చటం జరిగిందన్నారు.. సయ్యద్ ఫరూఖ్ ఆలీ తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడని , థైరాయిడ్, లివర్ సమస్యలు కూడ ఉన్నాయని, ప్రభుత్వం నుంచి నెలనెలా తలసేమియా పెన్షన్ రూ.10 వేలు అందించటం జరుగుతుందన్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు సిఎం కార్యాలయం స్పెషల్ సెక్రటరీ డాక్టర్ హరికృష్ణ బృందంచే వైద్యపరీక్షలు అందించి మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు ప్రభుత్వం కృషిచే స్తుం దని తెలిపారు. అలాగే గుంటూరు నగరం శ్రీనివాసరావుపేటకు చెందిన 15 ఏళ్ల వయసున్న షేక్ ఖాదర్ బాషా పుట్టుకతోనే మానసిక వికలాంగుడని, ఇతనికి వికలాంగుల పెన్షన్ నెలకు మూడువేలు అందించటం జరుగుతుందన్నారు. షేక్ ఖాదర్ బాషాకు మెడికల్ పెన్షన్ పొందటానికి అర్హత పరిశీలించి మెడికల్ పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామనానరు. అలాగే ప్రభుత్వ ఖర్చుతో పూర్తి వైద్యసాయం అందించటం జరుగుతుందన్నారు.



శుక్రవారం గుంటూరులో సిఎం జగన్‌ను కలిసిన బాధితులకు ఆర్థికసాయం కింద చెక్కులు అందించిన గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

# రోహిణి కార్తె విశ్వరూపం: వేకువ జాము నుంచే సెగలు

## తల్లడిల్లుతున్న జనం

**శ్రీకాళహస్తి,జూన్ 2 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రంలోని ప్రజలు ఎండలతో తల్లడిల్లుతున్నారు.రోహిని కార్తె తన విశ్వరూపాన్ని చూపుతుంది. రోహిణిలో రోళ్లు పగులుతాయనే నానుడి ఎందుకు వచ్చిందో ప్రస్తుతం భానుడు చూపుతున్న ప్రతాపాన్ని బట్టి తెలుస్తుంది.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఎండలు భయభ్రాంతుల్ని చేస్తున్నాయి. సూర్యోదయంకన్నా ముందు నుంచే ఎండ వేడిమి సెగలు ప్రారంభమౌతున్నాయి. మరీ మధ్యాహ్నం వేళల్లో ఎసిలు కూడా సరిపోవటం లేదంటే పరిస్థితి అర్థమౌతుంది.

**వాతావరణంలో మార్పు :** ఎండా కాలం. సాధారణంగా ఈ ప్రాంతాల్లో ఎండలు అధికంగా ఉన్నా చుట్టుపక్కల అడవులు. చల్లగా ఉంటుంది. గత కొన్నేళ్ళుగా వర్షాభావంతో నీటి మట్టాలు తగ్గాయి. పచ్చటి పొలాలు కనుమరుగయ్యాయి. అడువులు ఎండి పోయాయి. దీనికి తోడు రహదారులు మన నాగరికతకు నిదర్శనాలంటూ వాడవాడల్లో సిమెంటు రోడ్లు నిర్మించారు. దాంతో చినుకు పడితే పడిన నీరంతా నదుల పాలు,సముద్రం పాలౌతున్నాయి. ఎండలను తట్టుకునే పరిస్థితి లేక ముసలి ముతక ఆకాల మృత్యువు పాలౌతున్నారు. ఆసుపత్రులు నిండా జనం సెలైన్లు పెట్టించుకుంటున్నారు.

**రోజు రోజుకు పెరుగుతున్న ఎండలు:** ఏరోజు కా రోజూ ఎండలు తగ్గుతాయనే ఆశలు తప్ప రోహిణి కార్తె దడ పుట్టిస్తుంది. గతంలో రోహిణి కార్తెలో రోళ్ళు పగులుతాయనేనానుడి ఉంది.ఈ నేపథ్యంలో ఎండలు దడపుట్టిస్తున్నాయి. కానీ ఉదయం ఆకాశం మేఘావృతమైనా మధ్యాహ్నానికి ఎండ 43-44దాటిన డిగ్రీల సెల్సియస్‌గా నమోదౌతుంది. ఇక రోడ్ల మీద నడక దుర్లభంగా మారింది.సెగల కారణంగా మధ్యాహ్నం 1 గంటల నుంచి జనం కనబడటం లేదు. ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో రోడ్ల మీద నడిచే వారు ఇంటికెళ్ళగానే పడి పోతు న్నారు. గతంలో భూగర్భ జలాలు బాగున్న పుడు ఎండలున్నా చల్లటి గాలులతో ఉపశమ నం పొందుతున్నారు. కానీ నేడు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. శివయ్యకే ధారా పాత్ర'ను ఏర్పాటు చేస్తున్నారంటే పరిస్థితి ఏమిటన్నది అర్థమౌతుంది.

**రోహిణి ప్రతాపం:** సాధారణంగా ఎండాకాలంలోనికార్తెల్లో రోహిణి' ప్రమాదకరమైనదనే వాదన ఉంది.పూర్వం రోహిణిలో రోళ్ళు పగు లుతాయనే నానుడిఉంది.అయితే ఈ ఏడాది రోహిణి ప్రతాపంచూపుతుంది.ఎండలు దడపు ట్టిస్తున్నాయి.ఎప్పుడు ఏంజరుగుతుందో తెలి యని స్థితిచోటుచేసుకుంది.బాబోయ్‌ఎండలు ఎప్పుడూ చూడలేదంటూవృద్ధులు వాపోతున్నారు.



శివయ్యకు ధారా పాత్ర ఏర్పాటు చేసిన దృశ్యం

# డబ్బు కోసం అత్తమామలపై దాడి
## మామ మృతి, ఆస్పత్రిపాలైన అత్త

**రాజమహేంద్రవరం బ్యూరో, జూన్ 2,ప్రభాతవార్త:** కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో అత్త, మామలపై అల్లుడు దాడి చేసిన సంఘటన జరి గింది. మంగళవారం ఉదయం జరిగిన సంఘటనకు సంబంధించిన వివరా లను పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. దొమ్మేరుకు చెందిన నందిగం గోపి అనే వ్యక్తి భార్యతో పాటు అత్తింటిలోనే గత కొంత కాలంగా మకాం ఉంటున్నాడు. పొలం విక్రయించిన సొమ్ము విషయంలో అత్తమా మలతో తగువుకు దిగి చిన్న గ్యాస్ సిలిండర్‌తో అత్తమామలపై అల్లుడు దాడి చేశారు. దీంతో బలమైన గాయం అయి మామ రాయంకుల శ్రీరామ కృష్ణ (63) సంవత్సరాలు అక్కడికక్కడే మృతిచెందారు. అత్త బేబికి గాయా లు కాగా ఆస్పత్రికి తరలించారు. కొవ్వూరు రూరల్ ఎస్సై జి. సతీష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు

## రాష్ట్రమంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కరుణా కటాక్షాలతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాలవారికి అందుతున్నాయని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ ,వెనుకబడినతరగతుల శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. నాలుగేళ్ళలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. చేసిన మంచిపనులే మళ్ళీ వైసిపిని గెలిపిస్తాయని తెలిపారు. శుక్రవారం వేకువ జామున కుటుంబసభ్యులతో కలసి తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్నారు. వేకువజామున గోవిందుని అభిషేకసేవలో పాల్గొన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన డిప్యూటీ ఇఒపి.హరీంధ్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వెంట తిరుపతిజిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి బాల కొండయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

# ప్రజలు ఆనందంగా ఉండాలి

## వెంకన్న అభిషేకసేవలో రాష్ట్ర సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేం కటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలలో ప్రజలకు అన్ని విధాలా మంచి జరిగేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సంతోషంగా జీవించాలని ప్రార్థించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి శుక్రవారం వేకువజామున తిరుమల ఆలయం వద్దకు చేరుకు న్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు సాంప్రదాయంగా స్వాగతం పలికారు. వేకువజామున శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.టిటిడి ఇఒ ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,వసతికల్పన డిప్యూటీఇఒ పి.హరీంధ్రనాథ్ తీర్థప్రసాదాలు అందజేశారు.

# వెంకన్న దర్శనంతో ఆనందం

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామసుబ్రమణియన్



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసు కుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని,స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నట్లు సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామ సుబ్రమణియన్ తెలిపారు. కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయం ఆలయం వద్దకు చేరు కున్నారు. వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికి విఐపి బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిదర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, రిసెప్షన్ డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్,ఓఎస్‌డి రామకృష్ణ న్యాయమూర్తి వెంట ఉన్నారు.



# భక్తుల భద్రతకోసం అలిపిరిలో వాహనాల కండిషన్ తనిఖీలు

**తిరుమల,జూన్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులు వాహనాలు తిరుమల ఘాట్‌లో ప్రమాదాలకు గురవుతుండటంతో ఇకనుండి అలిపిరి తనిఖీ కేంద్రంలో వాహనాల సామర్థ్యం పరీక్షించిన తరువాత అనుమతించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల పిట్‌నెస్ తనిఖీ చేసే అధునాతన పరికరాలను అమర్చేందుకు సిద్ధమయ్యారు. భక్తుల భద్రత దృష్ట్యా టిటిడి అనేక చర్యలు తీసుకుంటుంది. ఇందులో తిరుమలకు వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసేలా అధునాతన యంత్ర పరికరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే అలిపిరి తనిఖీ కేంద్రంలో వాహనాల తనిఖీ ఆలస్యం కావడం, యాత్రికులు ఇబ్బందులు పడటం జరుగుతోంది. తనిఖీ కేంద్రంలో విజిలెన్స్,ఎస్‌పిఎఫ్ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నా వాహనాలు డ్రైవర్ల అనుభవంలేక ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇకపై ప్రమాదాలుజరగకుండా వాహనాల కండిషన్ కూడా తనిఖీ చేసేలా చూస్తున్నామని టిటిడి ఛైర్మన్ వైవి సూబ్బారెడ్డి తెలిపారు.



# మొదటిఘాట్‌లో రైలింగ్‌ను ఢీకొన్న కారు

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలస్వామి దర్శనానంతరం తిరుమల నుంచి తిరుపతికి కారులో దిగుతున్న తెలంగాణాప్రాంత భక్తుల వాహనం శుక్రవారం మధ్యాహ్నం చివరిమలుపువద్ద అదుపుతప్పి రైలింగ్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారుముందు భాగం ధ్వంసమైంది, ఎయిర్‌బ్యాగ్స్ తెరచుకోవడంతో కారులో ఉన్న నలుగురు భక్తులు ప్రమాదం లేకుండా బయటపడ్డారు. డ్రైవర్ కారును నడపడంలో అదుపుతప్పడంతోనే చిన్నపాటి ప్రమాదం జరిగింది. తెలంగాణ భక్తులు కారును తిరుపతికి తరలించారు. తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# నర్సాపూర్-యశ్వంతపూర్ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జూన్ 2 ప్రభాతవార్త:** .ప్రస్తుత వేసవి సీజన్ ముగుస్తున్న తరుణంలో రిటర్న్ జర్నీ చేసే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మ ధ్య రైల్వే, నర్సాపూర్-యశ్వంతపూర్-నర్సాపూర్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07687 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనె 04న ఆదివారం మధ్యాహ్నం 3:10 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07688 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 05న, సోమవారం మధ్యాహ్నం 3:50గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 8:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. ఈ రైలు మార్గ మధ్యంలో.. పాలకొల్లు,భీమవరం టౌన్,ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్సరావుపేట, దొనకొండ, మార్కాపురం,గిద్దలూరు,నంద్యాల, డోన్, అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, హిందూపురం, యలహంక, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# రాష్ట్రంలో ఫ్యాక్షనిస్టు పాలన సాగిస్తున్న జగన్

## నిరుపేదలను అన్ని రకాలుగా ఆదుకుంటాం

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం

## వివిధ రంగాల మేధావుల ముఖాముఖిలో లోకేష్

**ప్రొద్దుటూరు, జూన్ 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఫ్యాక్షనిస్టు పాలన కొనసాగిస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. యువగలం పాదయాత్ర నేపథ్యంలో ప్రొద్దుటూరులో వివిధ రంగాల మేధావులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లేవనెత్తిన సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేసి సైబర్ గ్రిడ్డును బలోపేతం చేస్తామన్నారు. అడ్వకేట్ గుమస్తాలలో నిరుపేదలున్నారని వారి కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. దీనికి సంబంధించి ఇప్పటికే టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మహిళా శక్తి అనే పథకాన్ని ప్రకటించిన సంగతి గుర్తు చేశారు. అందులో భాగంగా 19 ఏళ్ల నుండి 59 ఏళ్ల వయసు గల మహిళలకు ప్రతి నెల రూ.1500లు ఆర్థిక సహాయం. దీపం పథకం ద్వారా ప్రతి సంవత్సరం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడం తల్లికి వందనం ద్వారా కుటుంబంలోని ప్రతి బిడ్డకు రూ.15వేలు ఆర్థిక సహాయం, అలాగే ఆర్టీసీ బస్సులో జిల్లా పరిధిలో ఉచిత ప్రయాణం ఇలాంటి పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు ఊరట కల్పించాలని తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. పేదవారిని గుర్తించి స్వయం ఉపాధి ద్వారా ఐదు సంవత్సరాలలో రెట్టింపు ఆదాయం పెంచే దిశగా టిడిపి బాధ్యత తీసుకుంటుందన్నారు. ఈ సంక్షేమ పథకాలన్ని ఎలా అమలు చేస్తారన్న వైసిపి నాయకుల వ్యాఖ్యలకు ఆయన సమాధానం ఇస్తూ జగన్ అప్పుల అప్పారావు అయితే చంద్రన్న సంపద సృష్టికర్త అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుబడుల ద్వారా ప్రతి ఒక్కరికి చేతినిండా పని కల్పించడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. టిడిపి అధికారం చేపట్టిన వెంటనే ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, ఆగడాలను ప్రశ్నిస్తున్న మీకు కూడా అవమానాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే టిడిపి అధికారంలోకి రాగానే ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం తరహాలో బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గత చంద్రబాబు పాలనకు నేటి జగన్ పాలన పరిస్థితులు ఎలా ఉన్నాయో గమనించాలని కోరారు. అన్ని రంగాల ప్రజలు వైసిపి ప్రభుత్వానికి బాధితులుగా మిగిలారన్నారు. అలాగే రాష్ట్రంలో పెంచిన కరెంటు చార్జీలు గ్యాస్ ధరలు ఆర్టీసి చార్జీలు అనేక రకాల పన్నుల వల్ల ప్రజలకు మోయలేని భారాన్ని జగన్ ప్రభుత్వం మోపుతోందని విమర్శించారు. ప్రముఖ వ్యాపార సంస్థలు ఇతర రాష్ట్రాలతో పోటీపడే పరిస్థితి నేడు లేదన్నారు. లారీలకు గ్రీన్ టాక్స్ పేరుతో ప్రక్క రాష్ట్రాలలో వందల రూపాయలతో పన్నులు వసూలు చేస్తే మన రాష్ట్రంలో వేలల్లో వసూలు చేయడం బాధాకరమన్నారు. 30 శాతం రోడ్ టాక్స్ పెంచబోతున్నట్లు తెలిపారు. గత చంద్రబాబు పాలనలో 40వేల పరిశ్రమలతో 6 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. కడప జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీలు తెచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ప్రత్యేకంగా యువతపై పవిత్రమైన బాధ్యత ఉందన్నారు. అన్ని రంగాలలో రాష్ట్రం అగ్రభాగన నిలపాలంటే చంద్రబాబుకే సాధ్యమన్నారు. యువతలో చైతన్యం తెచ్చేందుకు 114 రోజులుగా ఇంటి ముఖం చూడక పాదయాత్ర కొనసాగిస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధిపై ఎమ్మెల్యేలను, ఎంపీలలను నిలదీస్తూ సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని యువతకు పిలుపునిచ్చారు. 23 మంది ఎంపిలను ఇచ్చినా ప్రత్యేక హోదా హామీ తుంగలో తొక్కిన వైనాన్ని గుర్తు చేశారు. ఒక్క పరిశ్రమ అయినా తీసుకు రాగలిగారా కోడిగుడ్డు మంత్రి అని ఎద్దేవా చేశారు. ప్రక్క రాష్ట్రాల్లో పరిశ్రమలు పెట్టుబడులు వెల్లువెత్తుతుంటే మన రాష్ట్రంలో దానికి భిన్నంగా దాడులు ఆరాచక పాలన కొనసాగుతుందన్నారు. పొరపాటున 2024లో తిరిగి జగన్ ముఖ్యమంత్రిగా వస్తే భవిష్యత్తులో రాష్ట్రాన్ని కాపాడే వాడే లేరన్నారు. ప్రత్యేకంగా శాంతియుతంగా ఉండాల్సిన ప్రొద్దుటూరు పట్టణం నేటి పరిస్థితులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. తాను చేస్తున్న యువగలం పాదయాత్రకు అడ్డంకులు సృష్టించే దిశగా స్థానిక ఎమ్మెల్యే చంద్రన్నను కించపరిచే విధంగా బ్యానర్లు ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇక్కడి పరిస్థితులను ప్రజలను గమనించాలని ఆయన కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రొద్దుటూరులో పసుపు జెండా ఎగరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనాభా ప్రాతిపదిన ప్రొద్దుటూరులో బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలని బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజేయులు కోరారు. స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీతోనే నడుస్తున్నామని కాని బిసిలకు తగిన ఒత అవకాశాలు ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు.

దీనిపై స్పందించిన లోకేష్ బిసిలపై చిత్తశుద్ధి టిడిపికి ఉందని ప్రొద్దుటూరు పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే బిసి నేత నందం సుబ్బయ్యను హత్య చేస్తే నాడు బిసి సంఘాలు మాట్లాడకపోవడాన్ని ఆయన తప్పు పట్టారు. ఆ కుటుంబాన్ని ఆదుకొని ఇద్దరు పిల్లల చదువుల బాధ్యత టిడిపి తీసుకుందని గుర్తు చేశారు. కాని నాడు నేడు తెలుగుదేశం పార్టీలో బిసిలకు పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. అయినా ఉమ్మడి కడప జిల్లాలో చట్ట సభలలో ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ భాగస్వామ్యం కల్పించేందుకు తాను బాధ్యత తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, టిడిపి ఇన్‌చార్జి జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇ.వి. సుధాకర్ రెడ్డి, వివిధ రంగాల మేధావులు, ప్రజలు పాల్గొన్నారు.

# అనంతరామన్ కమిషన్ నివేదిక నేటికీ మార్గదర్శకం:కేసన



సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు తదితరులు

**గుంటూరు, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో బిసిలను గుర్తించటానికి మొదటి కమిషన్ చైర్మన్‌గా 1953లో కాకా కాలేల్కర్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించగా, తన నివేదికలో బిసి కులాల జాబితాను ఆయా రాష్ట్రాల్లో రూపొందించుకోవాలని సూచించిందని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు గుర్తుచేశారు..శుక్రవారం ఇక్కడి సంఘం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 1955 నుంచి అమల్లోకి రావాల్సిన బిసి రిజర్వేషన్లు అనేక సుడిగుండాల ద్వారా చరిత్ర సాగిందన్నారు. ఎక్కడికక్కడ ఆయా రాష్ట్రాల బిసిలను గుర్తించటానికి అనేక కమిషన్లు వేయటం జరిగిందన్నారు.. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టికల్ 340 అనుసరించి మొదటి కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి మనోహర్ పర్సద్‌ను 1968 ఏప్రిల్ 12న నియమించిందన్నారు. ఆ కమిషన్ వ్యక్తిగత కారణంతో 1969 అక్టోబర్‌లో రాజీనామా చేయగా, 1969 అక్టోబర్‌లో బిసి కమిషన్‌కు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి కెఎస్ అనంతరామన్‌ను చైర్మన్‌గా నియమింపబడ్డారన్నారు. ఆ కమిషన్ 1970 జూన్‌లో తన నివేదికను అందజేసిందని అన్నారు. మొదటి బిసి కమిషన్ అనంతరామన్ కమిషన్ 92 కులాలు బిసిలుగా గుర్తించి జాబితాను ఎ,బి,సి,డిలుగా వర్గీకరించి తమిళనాడు, కర్ణాటక, బిసి కమిషన్లకు విధివిధానాలు, సిఫార్సులు దేశవ్యాప్తంగా స్ఫూర్తినిచ్చాయన్నారు. జస్టిస్ రోహిణి కమిషన్ దాకా అనంతరామన్‌కమిషన్ సిఫారసులను పరిగణలోకి తీసుకోవటం విదితమే నని అన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో 30శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేయగా, 25శాతం మాత్రమే కుదించి ఎపి ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేసిందన్నారు. ఈ కమిషన్ సిఫారుసులు బిసిల అభివృద్ధికి బాసటగా నిలవటంలో ఒక మైలురాయి అన్నారు. అనంతరామన్‌కమిషన్ జాబితాలో చరణ్ కులాలవారు తమకు ఏ రిజర్వేషన్లు అందటం లేదని, బాధపడుతూ, విజ్ఞాపనలు చేయటం రిజర్వేషన్ శాతం పెంచటం వంటి డిమాండ్లు ముందుకు రావటంతో మురళీధరరావు అధ్యక్షునిగా ఏకసభ్య కమిసన్ నియమించటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్, రాష్ట్రయువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, రాష్ట్ర బిసి నాయకుడు ముప్పాన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రకు జన నీరాజనం

## గజమాలలతో స్వాగతం

**చాపాడు, జూన్ 2 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర 114వ రోజు ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి మైదుకూరు నియోజకవర్గంకు చేరుకుంది. ఈ సందర్భంగా మైదుకూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్రకు జననీరాజనం పలికారు. బొజ్జవారి పల్లి దగ్గర గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండలంలోని ఖాదరపల్లి గ్రామంతో పాటు పల్లవోలు చాపాడు, చియ్యపాడు క్రాస్ వద్ద ప్రజలు వినతుతో పాటు నీరాజనం పలికారు. అనంతరం కేతవరం, భద్రపల్లె గ్రామాల వద్ద పెద్ద ఎత్తున నారా లోకేష్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు ఎగబడ్డారు. పాదయాత్రలో భాగంగా రాజంపేట టిడిపి ఇన్‌చార్జి బత్యాల చంగల్ రాయులు, జిల్లా ముఖ్య నేతలు ఆర్. రమేష్ కుమార్ రెడ్డి, జమ్మలమడుగు టిడిపి ఇన్‌చార్జి భూపేష్ రెడ్డి, పుత్తా నరసింహారెడ్డి కుమారుడు కృష్ణ చైతన్య రెడ్డి పలువురు పాదయాత్రకు సంఘీభావం తెలిపి ఆయన వెంట నడిచారు.

# ప్యారిస్ నగరం రోడ్ల కంటే విజయవాడ రోడ్లే బాగున్నాయి

## మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 2,ప్రభాతవార్త** ప్యారిస్ నగరం లోని రోడ్లతో పోల్చుకుంటే విజయవాడ నగరం లోని రోడ్లే బాగున్నాయని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. గత నెల 25 నుండి 28 వరకు యునైటెట్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రాం ఫ్రాన్స్ లోని పారిస్ నగరంలో జరిగిందని, నగరాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి అంతర్జాతీయ ఫోరం కాన్ఫరెన్స్ మీద ప్రెస్‌మీట్ నిర్వహించారని,హౌసింగ్ పట్టణ వ్యవహారాల శాఖ,భారత ప్రభుత్వ సన్నిహిత సహకారంతో ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్వహించడం,నగరాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే ప్రక్రియ దేశ వ్యాప్తంగా బలోపేతం చేయడమే ఈ ఫోరం యొక్క ప్రధాన లక్ష్యమని ఆ సదస్సుకు తాను హాజరయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడ,మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్‌కు దేశం నుండి మూడు నగరాలు ప్రాతినిథ్యం వహించాయని, అందులో విజయవాడ నగరం కూడ ఒకటని, ప్లాస్టిక్ నివారణపై సమావేశంలో చర్చ జరిగిందన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ తరపున మున్సిపల్ కమీషనర్‌గా తాను సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ విధానాన్ని వివరించడం జరిగిందన్నారు. విజయవాడ నగరంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు విజయవాడ నగరపాలక సంస్థ సుస్థిరమైన,సమ్మిళిత విధానంపై దృష్టి సారించిందని, అందుకరసరమైన చర్యలు ఇప్పటికే తీసుకోవడం జరిగిందని, అందుకు గాను విజయవాడ నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించడంలో,నియంత్రించడంలో ప్రజలకవసరమైన అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులను చేయడం జరుగుతుందని తాను వివరించానన్నారు. నగరాలు,రాష్ట్రాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లికంగ్,పునర్వినియోగాన్ని పర్యవేక్షించడం,వ్యర్థాల నిర్వహణ కోసం జాతీయ స్థాయి మార్గ దర్శకాలను అనుసరించడానికి గాను జాతీయ డిజిటల్ ప్లాట్‌ఫాంరంను ఏర్పాటు చేయాలని ఫోరంలో ప్రతిపాదించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ రీ-సైక్లింగ్ చేయడం ద్వారి ప్లాస్టిక్ వాడకం చాలా వరకు తగ్గుతుందని, ఈపీఆర్ విధానం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టవచ్చన్నారు. ఇందుకోసం నేషనల్ లెవల్ పోర్టల్ ఉండాలని, కాన్ఫరెన్స్ ద్వారా పంచుకున్న ఆలోచనలను నగరంలో అమలు చేస్తామన్నారు. ప్యారిస్‌లో అర్బన్ డెవలప్‌మెంట్‌ను పరిశీలించానని, ఫుట్‌పాత్స్,జీబ్రా క్రాసింగ్స్ వంటివి చాలా బాగున్నాయన్నారు. విజయవాడలో తడి,పొడి చెత్త రీసైక్లింగ్ విధానాన్ని మెచ్చుకున్నారని,ప్యారిస్ నగరం లోని రోడ్లతో పోల్చుకుంటే విజయవాడ నగరంలోని రోడ్లే బాగున్నాయని,శానిటేషన్ కూడ నగరంలోనే బాగుందన్నారు. ప్రజలు కూడ విజయవాడ నగర పాలక సంస్థకు సహకరించాలని, చెత్తను బయట పడేయకుండా శానిటరీ సిబ్బందికి ఇవ్వాలని పేర్కొన్నారు.

# టిడిపిది మాయాఫెస్టో, మోసఫెస్టో : ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల కోసం ముందుగా ప్రకటించినది మేనిఫెస్టో కాదని అది మోసఫెస్టో, మాయాఫెస్టో అని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. రుణమాఫీ సంగతి దేవుడెరుగు డ్వాక్రా రుణాల వడ్డీ మాఫీలే ఎగ్గొట్టి, కాల్ మనీ గ్యాంగ్స్‌తో వేధించిన వాళ్ళు, 18 ఏళ్ళు దాటిన మహిళలందరికీ 15 వందల ఇస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియా వేదికగా శుక్రవారం పలు అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు.వైద్య విద్యలో నూతన అధ్యాయం రాష్ట్ర వైద్య విద్యారంగంలో నూతన అధ్యాయం ప్రారంభమైందని, ఈ ఏడాది ఏకంగా 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభం కానున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. ఈమేరకు మచిలీపట్నం, ఏలూరు, నంద్యాల, రాజమండ్రి, విజయనగరం మెడికల్ కాలేజీలకు ఎంసీఐ అనుమతి లభించిందని చెప్పారు. కొత్త మెడికల్ కాలేజీలు ప్రారంభంతో రాష్ట్రంలో ఒకేసారి 750 మెడికల్ సీట్లు పెరగనున్నట్లు తెలిపారు. అలేగే రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తూ రాష్ట్రంలో వైద్యరంగం అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 16 వేల కోట్లు పైగా ఖర్చు చేసిందని విజయసాయిరెడ్డి తెలిపారు. వైఎస్సార్ యంత్రసేవా పథకంతో రైతులకు మరింత ప్రోత్సాహంవైఎస్సార్ యంత్రసేవా పథకం కింద రూ. 361.29 కోట్లు విలువ గల 2562 ట్రాక్టర్లు, 100 కంబైన్ హార్వెస్టర్లు అందించడంతో రైతులకు మరింత ప్రోత్సాహం లభించిందని అన్నారు. ఈమేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం గుంటూరులో జెండా ఊపి ప్రారంభించారని అన్నారు. అలాగే రూ.125.48 కోట్లు సబ్సిడీని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన తెలిపారు.



విలేకరులతో మాట్లాడుతున్న సిపిఐ నేత కె.రామకృష్ణ

# దేశంలో వైఎస జగనను మించిన పెత్తందారీ ఇంకొకరు లేరు

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో** భారతదేశంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మించిన పెత్తందారీ ఇంకొకరు లేరని రాష్ట్రంలో ఆయన చేస్తున్నది వర్గపోరాటం కాదని కుల పోరాటమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం సంజీవరెడ్డి భవన్‌లో శుక్రవారం మీడియాతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతుల గురించి మాత్రమే కాకుండా తను పేదవారికి ప్రతనిధినని పెత్తందార్లతో పోరాడుతానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 29 రాష్ట్రాల ముఖ్యమంత్రుల్లో అత్యంత ధనిక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎన్నికల సమయంలో తాను ఎలక్షన్ కమిషన్‌కు ఇచ్చిన ఆస్తుల వివరాలే ఇందుకు నిదర్శనమన్నారు. జగన్ చేస్తున్నది క్లాస్ వార్ కాదని క్యాస్ట్ వార్ అని ఎద్దేవా చేశారు. కేవలం కమ్మ కులానికి టార్గెట్ చేస్తూ ఇతర కులాలను రెచ్చగొట్టి సీఎం జగన్ కుల పోరాటం చేస్తున్నాడని ఉద్ఘాటించారు. అమరావతిరాజధాని అంశంలో కులాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంతటి దౌర్భాగయ స్థితికి పాల్పడుతున్నాడని జగన్‌పై విరుచుకు పడ్డారు. ఈ నాడు, మార్గదర్శి సంస్థలపై ఆర్థిక లావాదేవీలపట్ల ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు లేదని అయతే వైఎస్ జగన్ ఉద్దేశ్య పూర్వకంగానే పోలీసుల ద్వారా వాళ్లను బెదిరిస్తున్నాడని ఏకరువు పెట్టారు. అంతేకాకుండా సీఎం జగన్ తనకు దినపత్రిక, టివి మీడియా సంస్థ లేదని పచ్చి అబద్దాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మీడియా సంస్థ ఏదో జనానికి తెలుసునని వారు అమాయకులు కాదన్నారు. ప్రజలకు ఏమి తెలియదని తాను ఏమి చెప్పినా వారు నమ్ముతారని సీఎం జగన్ అనుకోవడం తన మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు.

సీఎం జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లేందుకు క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోబుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయని అదే జరిగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ పీడ ముందుగానే విరుగడ అవుతుందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్,

జిల్లా కార్యదర్శిజాఫర్, సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

# ప్రతి ఒక్కరికీ వినోదాన్ని స్ఫూర్తినిచ్చే మంచి సినిమా ఐక్యూ

## - మాజీ మంత్రి డా.పల్లె రఘునాథరెడ్డి

**అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో** ఐక్యూ సినిమా ప్రతి ఒక్కరిని ఆకట్టుకునేలా యువతకు స్ఫూర్తినిచ్చేలా మహిళలను మైమరిపించేలా చూడచక్కని సినిమా అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి అన్నారు. ఐక్యూ సినిమా విడుదలైన సందర్భంగా శుక్రవారం అనంతపురం నగరంలోని శాంతి థియేటర్‌లో ఐక్యూ సినిమాను తిలకించిన అనంతరం థియేటర్ ఆవరణంలో ఐక్యూ సినిమా యూనిట్ చిత్ర నిర్మాత కాయగూరల లక్ష్మీపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కలెక్టర్ పాత్ర పోషించిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతపురం జిల్లాలో ఐక్యూ సినిమాను చిత్రీకరించడం ఎంతో గర్వకారణమన్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో యువతీ యువకులకు స్ఫూర్తినిచ్చే విధంగా కథ సారాంశం ఉందన్నారు. అదే విధంగా మహిళలకు అన్ని వర్గాల వారికి మెప్పించే విధంగా సన్నివేశాలు సమాజానికి ఉపయోగపడే విధంగా సినిమాను చిత్రీకరించిన ఐక్యూ సినిమా బృందాన్ని నిర్వహకులను ఆయన అభినందించారు. ఈ సినిమాలో తనకు కలెక్టర్ పాత్ర ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఈ సినిమా లాగానే భవిష్యత్తులో మరికొన్ని సినిమాలు చేసేందుకు తనకు ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ.. అనంతపురంజిల్లాలో ఐక్యూ సినిమా మొత్తం చిత్రీకరణచేయడం ఎంతో సాహసంతో కూడిన విషయమన్నారు. అనంత జిల్లాలో అద్భుతమైన ప్రాంతాలు ఉన్నాయని సినిమా రంగానికి ఈ జిల్లా ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఇక భవిష్యత్‌లో మరెన్నో సినిమాలు ఈ జిల్లాలో చిత్రీకరణ జరగాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐక్యూ సినిమా ఎంతో బాగుందని చాలా ప్రాతాల నుంచి విజయవంతమైనట్లు ప్రేక్షకుల నుంచి తనకు ఫోన్ వచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈ చిత్ర నిర్మాత లక్ష్మీపతి, దర్శకుడు ఘట్కచలం, హీరో సాయిచరణ్, హీరోయిన్ పల్లవి, టిడిపి నాయకులు రాయల్ మురళీ, కృష్ణకుమార్, డాక్టర్ హరిప్రసాద్, మణికంఠ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కారులో ఇరుక్కున్న మహిళ, కాపాడిన ధర్మకర్తల మండలి చైర్మన్

## - అద్దాలు పగుల గొట్టిన భక్తులు

**శ్రీకాళహస్తి,జూన్ 2 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంలో వెలసిన భోళాశంకరుడు వాయులింగేశ్వరుని దర్శనానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు.ఈ నేపథ్యంలో అన్నమయ్యజిల్లా రాయచోటి నుంచి ఓ కుటుంబం కారులో శివయ్య దర్శనానికి వచ్చారు. అయితే మతి స్థిమితం సరిగ్గా లేని ఓ మహిళను ఆ కుటంబం కారులో కూర్చొబెట్టి డోర్ లాక్ చేసి దర్శనానికి వెళ్ళారు. అయితే శుక్రవారం ఆలయంలో రద్దీ అధికంగా ఉంది.కాబట్టి దర్శనం ఆలస్యమైనట్లు ఉంది.తమ కారును సన్నిధివీధిలోని జలవినాయక ఆలయానికి సమీపంలోని కార్‌పార్కింగ్‌లో పార్క్ చేసి వెళ్ళారు. బంధువులు ఓ మహిళను తమ కారులో కూర్చొబెట్టి దర్శనానికి వెళ్లారు. రావటానికి ఆలస్యం కావటంతో ఆమె ఊపిరి ఆడక తల్లడిల్లింది. కారులోంచి



అరుపులు కేకలు. కారు తలుపు అద్దాలకు కాళ్ల అన్పింది. ఈ సంఘటన చూసిన అక్కడ భక్తులకు ముచ్చెమటలు పట్టాయి.లోపల ఉన్న మహిళ సొమ్మసిల్లుతుంటే బయటవారు భయభ్రాంతులయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులను పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమీపంలోని కార్‌పార్కింగ్ వద్ద జనం గుమి గూడటంతో స్పందించి ఏం జరుగుతుందో అని చూడటానికి వెళ్ళారు.అక్కడ పరిస్తితిని గమనించిన ఆయన కారులోపల మనిషి ప్రాణం కొట్టుమిట్టాడుతుందని గుర్తించి అక్కడ ఉన్న యువకులను కారు తలుపు అద్దాలు పగుల గొట్టమని సూచించారు. అయితే కారు వద్ద ఉన్న మరో మహిళ వారి బంధువులే ఆమెను లోపల కూర్చొబెట్టి వెళ్ళారు. అద్దాలు పగుల గొడితే కోప పడతారని మొండికేసింది. అయితే మనిషి ప్రాణాల కన్నా కారు అద్దాలు గొప్పా అని భావించిన చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు పగుల గొట్టి ఆమెను బయటకు తీసారు. ఆమెకు నీళ్ళు తాగించారు.చైర్మెన్ నిర్ణయం తీసుకోవటంలో ఏ మాత్రం ఆలస్యం చేసి ఉన్నా ఆ మహిళ బతికేది కాదని పలువురు తెలిపారు.ఈ సందర్భంగాచైర్మెన్ కార్‌పార్కింగ్ వద్ద ఉంటున్న సెక్యూరిటి సిబ్బందిని ఎవరైనా కారు పార్కింగ్‌చేసి వెళ్ళే సమయంలో లోపుల ఎవ్వరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.శుక్రవారం ఏదైనా జరిగితే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అయితే సకాలంలో స్పందించిన చైర్మెన్ చొరవను పలువురు ప్రశంసించారు.

# ప్రభుత్వం పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలి

## - అనంతపురంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆందోళన

**అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరంలోని రాంనగర్‌లో గల సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు,



డాక్యుమెంట్ రైటర్లు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ప్రభుత్వం పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై భైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రిజిస్ట్రేషన్లు జరగకుండా సబ్ రిజిస్ట్రార్.. మిగిలిన సిబ్బందిని కార్యాలయం నుంచి బయటకు రావాలని డిమాండ్ చేశారు. మరోవైపు డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాలను కూడా బంద్ చేయించారు. ప్రభుత్వ జీవో ప్రకారం భూములు ధరలు పెంచితే తమకు అభ్యంతరం లేదని కానీ వాస్తవ రూపంలో అధికారులు ఎక్కువ భూముల ధరలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం రూరల్ పరిధిలోని పలు గ్రామాల్లో వంద శాతం పైగా భూముల ధరలను పెంచారని దీని వల్ల భూములు కొనాలంటే ఎవరైనా వెనకడుగు వేసే పరిస్థితి వస్తుందని వారు అభిప్రాయపడ్డారు. అధికారులు ఎందుకు ఇలా చేశారని నిలదీశారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయాన్ని ఉపసంహారించుకోవాలని సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందించారు. స్పందించని పక్షంలో ఆందోళనల్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

# అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డు పురస్కారం

## సాధించిన మూడేళ్ల బాలుడు హిమాన్ష




**జగ్గయ్యపేట, జూన్ 2, ప్రభాతవార్త :** పిట్ట కొంచెం కూత ఘనం అనే సామెత చందాన వయసుతో పనిలేకుండా ప్రతిభ సర్వత్రా వర్ధిల్లుతుందనేందుకు నిదర్శనం ఏమిటంటే మూడేండ్ల బాలుడు అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డులో లెజెండ్ స్థానంతో ఉత్తమ పురస్కారం సాధించాడు. ఇంగ్లీష్ రైమ్ చూడకుండా అతి తక్కువ సమయంలో చెప్పి ఈ బాలుడు తన ప్రతిభతో అబ్బురపర్చాడు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన బండి ఉదయ్-ప్రియాంక దంపతుల మూడేండ్ల కుమార్డు హేమాన్ష ఆన్‌లైన్ ద్వారా అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డు సంస్థ నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నాడు. ఇంగ్లీష్ రైమ్ చూడకుండా అతి తక్కువ సమయంలో చెప్పి సంస్థ ప్రతినిధులను మంత్రముగ్ధుల్నిచేశాడు. బాలుడి ప్రతిభను గుర్తించిన సంస్థ ప్రతినిధులు అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డు లెజెండ్ స్థానం కల్పిస్తూ ఉత్తమ పురస్కారం అందించి బాలుడి తలిదండ్రులను అభినందించారు. ఈసందర్భంగా షేర్‌మహ్మద్‌పేట వాసులతోపాటు నియోజకవర్గ పరిధిలోని పలువురు విద్యావంతులు, మేధావులు బాలుడిని అభినందిస్తూ, తలిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాల్యం చిదిమిపోకుండా చూడాలి - ఎస్పీ రవి ప్రకాష్



ప్రభాతవార్త నరసాపురం : జిల్లా ఎస్పీ రవి రవి ప్రకాష్ నరసాపురం లో జరిగిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు మున్సిపల్ కమిషనర్ కే వెంకటేశ్వరరావు పాల్గొని బాలల యొక్క సమస్యలపై చర్చించారు ఎస్పీ మాట్లాడుతూ తల్లిదండ్రులు స్వల్పమైన ఆదాయం కోసం చిన్నారులం బాల కార్మికులుగా మార్చవద్దని హితవు చెప్పారు బాల కార్మికులను గుర్తించి తల్లిదండ్రులపై కేసులు పెడతామని హెచ్చరించారు వివిధ రంగాల్లో ఉన్న బాల కార్మికులు గుర్తించి వారికి విద్య మంచి భవిష్యత్తు ఉండేలా చర్యలు చేపడతామన్నారు. పిల్లల పొరపాట్లనుతల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తగా గమనించాలని బాల్యం లో,పిల్లలకు విద్యాబుద్ధులునేర్పించాలని, సొసైటీలో మంచి పేరు మంచి నడవడిక పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని, ఎస్పి రవి ప్రకాష్ అన్నారు. నరసాపురం మున్సిపల్ కమిషనర్, డాక్టర్ కె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, బాల్యం అనేది అపురూపమైనదని బాల్యంలో సరైన ఆధారం లేక సమాజంలో పై సరైన భావన లేక, అసాంఘిక శక్తులుగా పిల్లలు మారకుండా, తల్లిదండ్రులు, మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారు మరియు హెల్త్ డిపార్ట్మెంట్ వారు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆయన సూచించారు. బాల్యంలోసరైన మార్గంలో,పిల్లలు పయనిస్తేవారి జీవన విధానం సక్రమంగా ముందుకు వెళ్తుందని లేని పక్షంలో కాఫీ హోటల్ లో పనిచేయటం, చెత్త వేరుకోవటం, పలు రకాలుగా వారి జీవనశైలి, అక్రమ మార్గంలో, వెళుతుందని పోలీసు వారు ఆపరేషన్ ముస్కాన్ తోబాల కార్మికులను గుర్తించి 14 సంవత్సరాల,లోపు ఉండే పిల్లలతో, పనులు చేయిస్తే కేసులు నమోదు, చేయాలని కమిషనర్ కోరారు, ఈ కార్యక్రమంలోడిఎస్పి మనోహరాచారి సర్కిల్ సీఐ సురేష్ కుమార్న్ సిఐ శ్రీనివాస్ యాదవ్ పోలీసు సిబ్బంది, హెల్త్ సిబ్బంది, బాల కార్మికులు వారి తల్లిదండ్రులుపాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# పెనుగొండలో రోడ్లపైనే ఇసుక గుట్టలు..



పెనుగొండ జూన్ 2 ప్రభాతవార్త: పట్టించుకోని పంచాయతీ అధికారులు. పెనుగొండ పట్టణంలోని ఏ వీధిలో చూసిన ఏ రోడ్డుపై చూసిన ఇసుక గుట్టలు వేస్తున్న భవన యజమానులు. దీంతో వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందులుఎదురవుతున్నాయి అంటున్నారు ద్విచక్ర వాహనదారులు. ఇసుకను రోడ్లపై దిగుమతి చేస్తూ రోజుల తరబడి అలాగే వదిలేయడంతో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డు మధ్యలో ఇసుక గుట్టలను వెయ్యడంతో ద్విచక్ర వాహన దారులు తమ వాహనాలు చక్రాలు అదుపుతప్పి రోడ్డు ప్రమాదాలకు గురి కావలసి వస్తుందని, అయినప్పటికీ స్థానిక పంచాయతీ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు.

# కాల్చేసింది

## తడాఖా చూపించిన రోహిణి

శుక్రవారం ఉమ్మడి పశ్చిమ లో ఎండ ప్రతాపం చూపించింది. రోహిణి కార్తె తడాఖా తెలిసేలా వడగాల్పు వీచింది .దీంతో జనం తారెత్తిపోయా రు. బయటకు రాలేక పనులు జరగక అవస్థలు పడ్డారు. ఓవైపు పెళ్లిళ్లు మరోవైపు ఏసిలు సైతం మొరాయించాయి .ఎక్కడ చూసినా గాల్పు మాటే .ఎవరి నోటావిన్న అబ్బా ఇవాళ ఎండ వేడిగాలి దారుణంగా ఉంది. జిల్లాలో 47 నుంచి 50 డిగ్రీలు పైగా ఎండ తన ప్రతాపాన్ని చూపించింది. భానుడి భగభగల్ళతో జనం అర్రులు చాచారు. గ్రామాల్లో తాగునీళ్లకు విల విల లాడి పోయారు. పెంపుడు కుక్కలు ఎండ కు తాళ్ల లేకపోవడంతో వెటర్నరీ ఆసుపత్రిలో కుక్కల ప్రేమికుల సందడి ఎక్కువగా కనపడింది .కోళ్ల ఫారాలు సైతం ఎండకు మండిపోయాయి. ఇప్పటికే చికెన్ ధర 300 పలుకుతుంది .కోళు కోయకుండానే ఎండ మింగేస్తే ఈ ధర ఎక్కడికి వెళుతుందోనని అదిరిపోతున్నారు. మరో వైపు రొయ్యలు చేపల చెరువులో ఆక్సిజన్ లోపంతో తేలిపోతున్న కరెంటు కోత కారణంగా చాలా చెరువులో ఇప్పటికే సర్దుకున్నాయి .ఎండ దారుణంగా కాయడంతో సాయంత్రానికి జనం గోదావరి తీరానికి చేరి సేద తీరారు .రోహిణి గాల్పుకారణంగా 11 దాటేసరికి మార్కెట్ వెలవెలబోతోంది .చాలా షాపులు మూసి వేస్తున్నారు రెండు మూడు రోజుల్లో ప్రైవేటు స్కూళు



తెరవడానికి ముహూర్తం ఖరారు అయింది .ఎండలు చూస్తే ఎలా ఉన్నాయి పాఠశాల లు తెరిస్తే ఎలా అని తల్లిదండ్రులు భయపడుతున్నారు. మరో రెండు రోజులు ఎండలు ఇలాగే ఉంటాయని సమాచారంతో ప్రజలు మరీ బెంగపడిపోయారు.

# బళ్ళు తెరుస్తున్నారు బుక్స్ సిద్ధం చేయండి

ఏలూరు అర్బన్ ప్రభాతవార్త : ఏలూరు అర్బన్ మరియు రూరల్ 119 పాఠశాలలకు సంబంధించి ఏలూరు లోని సెంట్ జెవియర్ వద్ద గల జగనన్న విద్యాకానుక జివికె పాయింట్ ను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకేటష్ శుక్రవారం పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ ప్రసన్న వెంకేటేష్ జగనన్న విద్యాకానుకద్వారా ఇప్పటి వరకు తీసుకుంటున్న నోట్ పుస్తకాలను, షూష్ ను, పాఠ్యపుస్తకాలను,సాక్స్ లను కలెక్టర్ నాణ్యతను పత్యక్షంగా పరిశీలించడం జరిగింది. జివికె పాయింట్ లోని అన్ని వస్తువులను బైలింగ్వల్ టెక్స్ బుక్స్ ను కూడా పరిశీలించారు. ఇంకా యూనిఫాం మరియు బ్యాగులు, బెల్ట్ లు రావాలని మండల విద్యాశాఖాదికారి సభ్యత నరసింహమూర్తి కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు తెరిచేలోపు విద్యార్థులందరికి జివికె కిట్లు ఏ విధమైన లోటుపాట్లు లేకుండా మరి ముఖ్యంగా షూష్ కు సంబంధించి



తరగతివారీగా కొంతమంది విద్యార్థులను పిలిచి వారికి తొడిగించి మార్పులు చేర్పులు ఉన్నట్లయితే స్టాక్ పాయింట్లోనే సక్రమంగా వెళ్లే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు తహశీల్దారు సోమశేఖర్, సియంఓ రవీంద్ర, జిసిడిఓ సబ్ హి సుల్తానా, మనీసింగ్, అస్టిస్టెంట్ ఇంజనీరు శ్రీకాంత్, ఎపిఎం రాధాకృష్ణ పాల్గొన్నారు.

# నూజివీడు టికెట్ పై కోటి ఆశలు - పోటా పోటీగా పైరవీలు

చాట్రాయి,జూన్ 2, ప్రభాతవార్త : నూజివీడు అసెంబ్లీ టిక్కెట్టు కోసంతెలుగుదేశం పార్టీలో పోటాపోటీగా నడుస్తుంది.తెలుగుదేశం పార్టీ టికెట్ కావాలంటూ గతంలో రెండుసార్లు ఓటమి పాలైన మొదలుపైన వెంకటేశ్వరరావు తిరిగి బరిలోకి దిగాలని ఆశతో ఉండగా మరొక ప్రముఖ వ్యాపారవేత్త పర్వతలేం గంగాధర్ పోటీ పడుతున్నారు. ఈసారి ఎట్లైనా నూజివీడు సీటును కైవసం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ వర్గ పోరు తెలుగుదేశం పార్టీకి ఇబ్బందిగా మారింది. పర్వతనేని గంగాధర కు టికెట్ వస్తే తెలుగుదేశం పార్టీ విజయం సాధ్యమని ఒక సర్వే ఇటీవల ప్రకటించడంతో టికెట్ ఎవరికి వస్తుందా అనేది డైనమాలో పడింది. ఇప్పటికే పర్వతలేని గంగాధర్ నియోజకవర్గంలో పలు గ్రామాల్లో తిరుగుతూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఆర్థికంగా ఉపయోగపడుతున్నారు. దాదాపుగా నూజివీడు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పర్యటించిన ఆయనగ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకోవడంతో పాటుమౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టారు. ఇటీవల చంద్రబాబును కలిసిన పర్వతనేని టికెట్ తనకే వస్తుందని డెమో వ్యక్తం చేస్తుండగా వ్యతిరేకవర్గం ముద్రబోయినకు వస్తుందని వాదిస్తున్నారు. ఏది ఏమైనా నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో వర్గ పోరు రోజురోజుకు పెరుగుతూ ఉండటంతో కార్యకర్తలు కూడా అయోమయ పరిస్థితిలో పడుతున్నారు. రెండు వర్గాలను ఏకం చేసేందుకు అధిష్టానం నుండి పలువురు రంగంలోకి దిగినప్పటికీ ఆ సమయంలో తప్ప తరువాత షరా మామూలుగా మారింది. టికెట్ ఎవరికి వచ్చిన కలిసికట్టుగా పనిచేస్తామని బయటికి చెప్పినప్పటికీపార్టీ ఆదేశాలు మేరకు జరిగే కార్యక్రమాలు కూడా విడివిడిగా జరుపుకుంటున్నారు. నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలంటే ముందుగా టిక్కెట్టు ఎవరికనేదిప్రకటిస్తే మేలు జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.

# పర్యావరణానికి ప్రజా రవాణా శ్రేయస్సు

ఏలూరు అర్బన్ ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, విద్యుత్ భవన ప్రాంగణం, ఏలూరు లో శుక్రవారం పర్యావరణ సంరక్షణార్థం కార్యక్రమం నిర్వహించినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏలూరు ఆపరేషన్ డివిజన్ టి. శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించడమైనది. విద్యుత్ వినియోగదారులందరూ ఎల్.ఇ.డి. బల్బులు / ట్యూబ్ లైట్స్ ని వాడవలెనని, సాధ్యమైనంత వరకు ప్రజా రవాణానే ఉపయోగించుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకు ఎలివేటర్ కు బదులు మెట్లను వాడవలెను, రెడ్ లైట్స్ పడినప్పుడు, రైల్వే క్రాసింగ్ వద్ద వాహనాలను స్విచ్ ఆఫ్ చేయాలని, స్థానికముగా మరియు తక్కువ దూరంగల ప్రయాణాలకు సైకిల్ వినియోగించాలని, పెట్రోల్/డీసిల్ వాహలనుకు బదులుగా సి.సి.జి./ఎలక్ట్రిక్ వెహికల్ వాహనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఏలూరు ఆపరేషన్ డివిజన్ టి. శశిధర్ వినియోగదారులకు తెలియచేశారు.




# చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన బీసీ నాయకులు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బీసీలకు రక్షణ చట్టం తెస్తామని మేనిఫెస్టోలో మహానాడు సందర్భంగా ప్రకటించిన విషయాన్ని బీసీలంతా ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు బీసీ నాయకులకు సూచించారు. బీసీలకు రక్షణ చట్టం తెస్తామని మహానాడు మేనిఫెస్టోలో చంద్రబాబు ప్రకటించిన సందర్భంగా శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బీసీ నాయకులు చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేష/లు మాట్లాడుతూ బీసీలు దశాబ్దాలు పోరాటం ఈబీసీలకు రక్షణ చట్టం అని, అలాంటి బీసీ రక్షణ చట్టాన్ని వచ్చేఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి చంద్రబాబు బీసీల ఆత్మబంధువయ్యారని, బీసీలకు ఇది ఎంతో గౌరవం అని ఎన్నటికీ మరిచిపోలేని అంశమని పేర్కొన్నారు. బీసీలంతా సమిష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు పనిచేస్తామన్నారు. బీసీ రక్షణ చట్టం గురించి క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు శీలం వెంకటేశ్వరరావు, పెచ్చేటి బాబు, శెట్టి బలిజ సాధికారిత కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, నాగుర్ మీరా, చింతలపూడి, పోలవరం పార్టీ పరిశీలకుడు కోళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో నీటి పారుదల పనులకు రూ.20.78 కోట్లు

## - కంటికి కనిపించేంత స్పష్టంగా నీటిపారుదల పనులు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

కలెక్టరేట్ భీమవరం ప్రభాతవార్త : జిల్లాకు మంజూరైన నీటిపారుదల పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి నీటిపారుదల పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాలువలు, డ్రైన్ లలో తూడు నిర్మూలన పనులను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలన్నారు. యలమంచిలి, నరసాపురం ప్రాంతాలలో బ్యాక్ వాటర్ కారణంగా సుమారు 3,500 ఎకరాల్లో ఒక పంట వేయలేకపోతున్నట్లు నా దృష్టికి వచ్చిందని, బ్యాక్ వాటర్ ఇబ్బందిని తొలగించేందుకు అవసరమైన పనులకు సంబంధించి ప్రతిపాదలను వెంటనే సమర్పించాలన్నారు. మాధవాయపాలెం, దర్బరేవు షట్టర్ల రిపేర్లు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. నరసాపురం ప్రధాన కాలువ వెంబడి ఆక్రమణలు, టాయిలెట్లు తొలగింపు పనులను పూర్తి చేసి, ఓ.ఎన్.జిసి యాజమాన్యానికి బ్యూటిఫికేషన్ పనుల నిమిత్తం అప్పగించాలని సూచించారు. మోగల్లు, పాలకోడేరు శివారు ప్రాంతాల నీటి సమస్య పరిష్కారానికి పూర్తిస్థాయి చర్యలు చేపట్టారు. నరసాపురంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఆరు పనులకు, యండగండి షట్స్ రిపేర్లకు సంబంధించి ప్రతిపాదనలతో కడా కార్యాలయానికి ప్రత్యేక లేఖను రాయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా నీటి వనరుల అధికారి పి.నాగార్జునరావు, కెనాల్స్ ఇ.ఇ దక్షిణామూర్తి, డి.ఇ లు పాల్గొన్నారు.





# నాడు - నేడు పనులపై కలెక్టర్ సీరియస్ నిర్లక్ష్యంపై మండి పాటు



కలెక్టరేట్ భీమవరం: ప్రభాతవార్త : నాడు-నేడు పనులు పూర్తి చేయడంలో ఆ లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను హెచ్చరించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి నాడు నేడు పనులు పనులు పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిధులు వనరులు ఉన్నప్పటికీ నాడు-నేడు పనులు ముందుకు సాగకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు నేడు పనులు పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. సుమారు 40 రోజుల్లో చేయాల్సిన పనులను పది రోజుల్లో ముగిస్తే నాణ్యత ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. తనిఖీలలో నాణ్యత లోపిస్తే చర్యలకు ఎట్టి పరిస్థితుల్లో వెనకాడేది లేదన్నారు. ఈ సమావేశంలో డి ఈ ఓ అర్. వెంకట రమణ, ఐ సి డి ఎస్ పి డి శ్రీమతి బి సుజాత రాణి, పి ఓ ఎస్ ఎస్ వై శ్యాంసుందర్, ఆఆర్ బ్ల్యూఎస్ ఎస్.ఇ ఏ ఎస్ ఏ రామస్వామి, ఆర్ అండ్ బి ఇ.ఇ లోకేశ్వర్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ విజయ్, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఇ ఇ పాల్గొన్నారు.



# అన్నదాత ఫౌండేషన్ కు విరాళం



పెనుమంట్ర, జూన్-02, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు పంచగ్రామ రెడ్డి సేవ సంఘము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న దాత ఫౌండేషన్ ట్రస్ట్ కు తణుకు సూర్య నర్సింగ్ హోమ్ డాక్టర్లు కర్రీ శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ సూర్య ప్రభ దంపతులు రూ.45.00 వేలు విరాళం శుక్రవారం అందించారు. ఈ మొత్తం ఒక సంవత్సర కాలంలో ముగ్గురు పేద వ్యక్తులుకు భోజన సదుపాయాలు అందించ వచ్చు అని రెడ్డి సేవ సంఘము అధ్యక్షుడు గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సేవ సంఘము కమిటీ డా. సూర్య ప్రభ దంపతులు ను ప్రత్యేకముగా అభినందించారు.

# ఈ నెల 7 నుండి 9 వరకు వరి విత్తనాల అమ్మకం



పెనుమంట్ర జూన్-02, ప్రభాతవార్త: ఈ నెల 07 నుండి 09 తేదీ వరకు మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఎం.టి.యు 1121 (శ్రీధృతి), ఎం.టి.యు 3626 (ప్రభాత్), ఎం.టి.యు రైస్ 1273, ఎం.టి.యు రైస్ 1293, ఎం.టి.యు 1224 (మారుటేరు సాంబ) మరియు పి.ఎల్.ఎ 1100 రకాలు మరియు విడుదలకు సిద్ధంగా ఉన్న ఎం.టి.యు. రైస్ 1271, ఎం.టి.యు 1282 రకాలు రైతులకు అమ్మడం జరుగుతుందని మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహా సంచాలకులు డా. ఎం. భరతలక్ష్మి శుక్రవారం తెలిపారు. పునాది విత్తనం, మరియు సత్యప్రమాణ పూర్వక చీటీ గల విత్తనాలు కిలో రూ.35/- కు విడుదలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎం.టి.యు రైస్-1271, ఎం.టి.యు- 1282 రకాలు మరియు సన్నరకం ఎం.టి.యు-1224 (మారుటేరు సాంబ) రకాలు కిలో రూ.40/- కి అమ్మడం జరుగుతుందని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు కార్యాలయ పనివేళల్లో ఉదయం 9.00 నుండి 12.00 గంటల వరకు మధ్యాహ్నం 2.00 నుండి 5.00 గంటల వరకు మాత్రమే సంప్రదించాలని ఆమె తెలిపారు.ముఖ్య గమనిక : పరిశోధనా స్థానం లో అందుబాటులో ఉన్న విత్తన పరిమాణం మేరకు మాత్రమే రైతులకు విత్తనం సరఫరాచేయడం జరుగుతుందని తెలియజేశారు. దయచేసి రైతు సోదరులు సహకరించగలరని కోరారు.

# పాదచారులకు మజ్జిగ పంపిణీ



ఉంగుటూరు (నిడమర్రు), జూన్ 2, ప్రభాతవార్త : ఉంగుటూరు నియోజకవర్గంలోని ఉంగుటూరు, భీమడోలు, గణపవరం, నిడమర్రు మండలాల్లో లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుంది. దీనిలో భాగంగా శుక్రవారం నాచుగుంట, బాదంపూడి, ఉప్పాకపాడు గ్రామాల్లో పాదచారులు, ప్రయాణీకులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సూరత్తుల అయ్యప్ప, జనసైనికులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో ఇండోర్ గేమ్స్



నిడమర్రు, జూన్ 2, ప్రభాతవార్త : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా నిడమర్రు శాఖ గ్రంథాలయంలో చెస్, క్యారమ్ బోర్డు ఇండోర్ గేమ్స్ శుక్రవారం నిర్వహించారు. తొలుత జరిగిన సమావేశంలో బీజేపీ నాయకుడు ఇంటి ఉదయభాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు రోజులో కొంత సమయాన్ని గ్రంథాలయాలకు కేటాయించాలని, తద్వారా జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బి.బాలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పిస్తాననడంపై హర్షం



కామవరపుకోట, జూన్ 2, ప్రభాతవార్త.: రాజమహేంద్రవరంలో ఇటీవల జరిగిన మహానాడులో ప్రకటించిన తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పిస్తానని నారా చంద్రబాబు నాయుడు ప్రకటంచటం హర్షించదగ్గ విషయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యాంసుందర్ శేషు అన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు స్వగృహం వద్ద శుక్రవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహానాడులో ప్రకటించిన తెలుగుదేశం మేనిఫెస్టోలో బీసీలకు, మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు వరాల జల్లులు కురిపించారన్నారు. రాబోయే కాలంలో మరిన్ని పథకాలు ప్రకటించడంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయదుంబిధి మోగించడం ఖాయమన్నారు. అనంతరం కేకును కత్తిరించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మద్ది పోటి నాగేశ్వరరావు, నెక్కలపు సూర్యనారాయణ, నూతి రాటాలు, రేగుంట సురేష్, నాగరాజు, నన్న హరిచంద్ర, నిమ్మల సత్యనారాయణ, బందెల కిషోర్, కోనేరు మోహన్, జయకృష్ణ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు డ్రై డే పాటించే విధంగా అవగాహన కల్పించాలి....



లింగపాలెం (చింతలపూడి) జూన్ 2.....ప్రతి శుక్రవారం ప్రజలు డ్రైడే పాటించే విధంగా అవగాహన కల్పించాలని చింతలపూడి సబ్ యూనిట్ అధికారి బి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు మండలంలోని వెలగలపల్లి గ్రామంలో ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రజల అవగాహన కల్పించారు ఫ్రైడే కార్యక్రమం అమలును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఆరోగ్య విస్తరణ అధికారి అబ్రార్ హుస్సేన్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా దోమకాటు వ్యాధుల నుండి ప్రజలను రక్షించవచ్చు అన్నారు కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఉమామహేశ్వరరావు శ్రీనివాసరావు ఎమ్మెల్యే హెచ్ పి అరుణ సునీత విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ కోతలు లేవు...

ఉండి జూన్ 2: ప్రభాతవార్త .విద్యుత్ కోతలు లేవు... ప్రస్తుత వేసవి సీజన్లో విద్యుత్ కోతలు లేవని కేవలం లోడ్ రిలీఫ్ మాత్రమే ఇస్తున్నట్లు విద్యుత్ శాఖ భీమవరం డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ స్పష్టం చేశారు. ఉండి 220kv విద్యుత్ సబ్స్టేషన్ లో ట్రాన్స్ఫార్మర్ లోడ్ స్థాయిని మించి విద్యుత్ వినియోగం పెరిగినప్పుడు తాత్కాలికంగా ఒక గంట మాత్రమే విద్యుత్ రిలీఫ్, అది కూడా కొన్ని ప్రాంతాలకు ఒకసారి మరికొన్ని ప్రాంతాలకు మరొకసారి రొటేషన్ పద్ధతులు ఇస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రత్యేకంగా ఆకివీడు ఏ డి ఈ, కే రాంబాబు స్వయంగా ఉండి 220%ఎజ% సబ్ స్టేషన్ లో ఉండి లోడు మానిటరింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రస్తుత వేసవి సీజన్లో ఎక్కడైనా సాంకేతిక లోపాలు ఉండి ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఆగి ఉండొచ్చేమో గాని ఎక్కడా కూడా విద్యుత్ కోత అనేది ప్రకటించలేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో విద్యుత్ కోత లేకుండా చేసేందుకు ముందుగానే ప్రణాళిక ప్రకారంగా వేసవికి ముందే అవసరమైన చోట్ల ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడంతో అనేక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ట్రాన్స్ఫార్మర్లు కూడా ఏర్పాటు చేసినట్లు అయినా వివరించారు. దీనిని విద్యుత్ వినియోగదారుల గమనించాలని ఆయన కోరారు.

# బుట్టాయగూడెంలో 4న ఉచిత మెగా వైద్య శిబిరం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్,బుట్టాయగూడెం ఏజెన్సీ లయన్స్ క్లబ్, నిర్మల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి (జంగారెడ్డిగూడెం) సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదిన విద్యారోహిణి డిజిటల్ స్కూలులో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నూపా మధుసూదనరావు, జారం శివరామకృష్ణ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ, డయాబెటిస్, పీడియాట్రిక్స్, సర్జికల్ కేసులు చూడటం జరుగుతుందన్నారు. బీపీ, సుగర్, హిమోగ్లోబిన్ తదితర పరీక్షలు చేస్తారని, బుట్టాయగూడెం, పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## 5న ప్రత్యేక ఉచిత కంటి వైద్య సేవలు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గౌతమి నేత్రాలయం (రాజమహేంద్రవరం) వారిచే ఈ నెల 5న ప్రత్యేక ఉచిత కంటి వైద్య సేవలు అందిస్తున్నామని యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బొబ్బిలి సూర్యచంద్రరావు, కొమ్ముకూరి నాగేశ్వరరావులు శుక్రవారం తెలిపారు. స్థానిక రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ భవనంలో ఉదయం 9 నుంచి మ ధ్యాహ్నం 1 గంట వరకు ఈ సేవలందించడం జరుగుతుందన్నారు. ఈ సేవలను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, ఆరోగ్యభద్రత కార్డుపై పోలీసులకు, వారి కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని జి.భానురామసతీష్ కోరారు.

## జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం జగ్గారావు సస్పెన్షన్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం జిల్లా ప్రజాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గెడా జగ్గారావును ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వి.రవిసాగర్ విధుల నుంచి సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన సస్పెన్షన్ ఉత్తర్వులు డీఈవో పంపడం వాస్తవమేనని మండల విద్యాశాఖ అధికారి బి.రాముడు ధృవీకరించారు. హైస్కూలులోని ఫ్యాన్లను గత విద్యా సంవత్సరంలో ధ్వంసంచేశారనే సంఘటనలో విద్యార్థులను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారనే దానిపై విచారణ నివేదిక ఆధారంగా ప్రధానోపాధ్యాయుడు జగ్గారావును, హిందీ పండిట్ చిలుకూరి సుధాకర్‌రెడ్డి, గణితం అసిస్టెంట్ మానుకొండ విజయప్రకాష్‌లను కూడా సస్పెండ్ చేశారు. గత విద్యా సంవత్సరంలోనే ఇరువురు బీఈడి అసిస్టెంట్లు మీసాల శ్రీనివాసరావు, భూక్యా వెంకటేశ్వరరావులను కూడా బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారన్న ఆరోపణలపై జిల్లా విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేశారు. ప్రధానోపాధ్యాయుడు జగ్గారావుతో సహా ఐదుగురు సస్పెండ్ అవడం జరిగింది. ఉమ్మడి గోదావరి జిల్లాలోనే అధికంగా విద్యార్థులతో ఉన్న ఈ హైస్కూలుకు ఈ ఐదుగురు ఉపాధ్యాయులు సస్పెన్షన్ కావడంతో రాష్ట్రంలోనే ఈ హైస్కూలుకు అగౌరవం దక్కిందని తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, స్థానిక పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులను విచారించిన పోలీసు సిబ్బందిపై వేటు పడకపోవడంతో పలువురు పలు రకాలుగా ఊహిస్తున్నారు.

## కెవిపిఎస్ అభినందనలు




నిడదవోలు జూన్ 2 (ప్రభాతవార్త) : మహిళ మల్లయోధుల లైంగిక వేధింపులపై బిజెపి ఎంపీ బ్రిడ్జ్ భూషణ్ సింగ్ ను అరెస్టు చేయాలని చట్టప్రకారం శిక్షించాలని .ఢిల్లీలో గత కొన్ని రోజులుగా పోరాటం చేస్తున్న రెజ్లర్ల ను ఢిల్లీ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాని, నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వాళ్ల పోరాటానికి సంఘీభావంగా తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో సంత మార్కెట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద భారత్ బచావో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా అతనికి మద్దతు పలుకుతున్న బిజెపి ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తు అతనిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ బచావో గోదావరి జిల్లాల కార్యదర్శి ఎస్కే మస్తాన్ సిపిఎం నాయకులు జువ్వల రాంబాబు మహాజన సోషలిస్ట్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా కో- కన్వీనర్ చెట్టే రామకృష్ణ ఐఎఫ్టియు నాయకులు గ్రీష్మన్ కుమార్ కే ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు మెరిపో జాన్ రాజు సారధి తదితరులు పాల్గొన్నారు.

## తపన ఫౌండేషన్ కుట్టు శిక్షణా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



జీలుగుమిల్లి, జూన్-02, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ చిర్రి జగదాంబ కోరారు. శుక్రవారం స్థానిక కాపుల బజారులో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తపన ఫౌండేషన్ కుట్టు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని కొనియాడారు. మహిళలు కుట్టు శిక్షణ పొంది ఉపాధి వైపు ప్రయాణించాలని ఆమె ఆకాంక్షించారు. అదేవిధంగా తపన ఫౌండేషన్ ప్రతినిధి శివ గణేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు బుట్టాయిగూడెం, మక్కినవారిగూడెం, కామవరపుకోటలలో ఉచిత కుట్టు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందని అన్నారు. మరికొన్ని గ్రామాల్లో కూడా మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొంతు రవితేజ, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు టీఎస్ రవికుమార్, గద్దమాణుగు గీత మాతాజీ, కొప్పుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కెపిపాలెం గ్రామంలో అధికారులు రీ సర్వే ప్రారంభం



మొగల్తూరు జూన్ 2 ప్రభాతవార్త : మొగల్తూరు మండలంలోని కెపిపాలెం సౌత్ లో శుక్రవారం అధికారులు రీ సర్వే ప్రారంభించారు. దీనిలో భాగంగా డ్రోన్ సాయంతో గ్రామ హద్దులు, ఇతర వివరాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి అనిత కుమారి, మండల సర్వేర్ ధనరాజు, సర్పంచ్ కడలి సోంబాబు ,ఎంపీటీసీ సభ్యులు అందే దొరబాబు రెవెన్యూ సిబ్బంది. వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నూకాలమ్మ వారి ఆలయానికి రూ.25,116లు విరాళం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెంలో వేంచేసియున్న శ్రీనూకాలమ్మ వారు శుక్రవారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు భారీ సంఖ్యలో దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, విశేష హారతులు నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ గోలి శ్రీనివాసరెడ్డి, భూలక్ష్మి దంపతులు 108 కదంబ పుష్పాలు తెచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయానికి స్వర్గీయ బోసు జోగయ్య, నూకాలమ్మ దంపతుల జ్ఞాపకార్థం బోసు అప్పలనాయుడు - నాగమణి కుటుంబ సభ్యులు రూ. 25,116లు విరాళంగా అందజేశారని ఆలయ కమిటి చైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు. అనంతరం దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు. కాగా, ఈ నెల 3వ తేదిన సాయంత్రం 4 గంటల నుంచి ఆలయ ఆవరణలోని యాగశాలలో లోక కళ్యాణార్థం 51వ చండీ హోమం జరుగుతుందని, హోమంలో పాల్గొనే భక్తులు ఆలయ కమిటిని వారిని సంప్రదించి, పేర్లు నమోదు చేసుకోవాలని ఆలయ ప్రధానార్చకులు మనోజ్ శర్మ తెలిపారు. ఆలయ కమిటి సభ్యులు, శ్రీనూకాంబిక సేవా బృందం సభ్యులు ప్రసాద వితరణ చేశారు.

# మంచినీటి ట్యాంకు వితరణ



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణంలో తాగునీటి అవసరాలు తీర్చేందుకు స్థానిక అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు కురెళ్ళ రాంబాబు తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత మంచినీటి ట్యాంకును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ మంచినీటి వాటర్ ట్యాంకును ఏఎంసీ మాజీ చైర్మన్ జెట్టి గురునాథరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడాలనే సత్సంకల్పంతో కురెళ్ళ రాంబాబు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు రాంబాబు మాట్లాడుతూ తాగునీటి సమస్య తలెత్తిన ప్రాంతాల్లో ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా అందించడం జరుగుతుందన్నారు.

## నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా దయామణి



నిడదవోలు జూన్ 2 (ప్రభాతవార్త) నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నిడదవోలుకు చెందిన డి. దయామణి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నిడదవోలులో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు విజయవాడలో జరిగిన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేషనల్ హెల్త్ మిషన్ (%చీనవీ%) స్టాఫ్ నర్సెస్ సమావేశానికి 17 జిల్లాల నుండి పెద్దయెత్తున ఉద్యోగులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైద్యారోగ్యశాఖ ఉన్నతస్థాయి అధికారులు ఉద్యోగుల సంఘం ప్రతినిధులుతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందం మేరకు నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు వేతనాలు పెంచుతూ మే 2. న జీఓ నంబర్ 60 విడుదల చేసి, వెనువెంటనే జీతాలు తగ్గిస్తూ 11వ తేదిన జీఓ నంబర్ 64 విడుదల చేసి తీవ్ర అన్యాయం చేశారని ఆమె అన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



గణపవరం జూన్ 2 ప్రభాతవార్త: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సచివాలయలలో మలేరియా వ్యతిరేక మసోత్సవ, ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో సందర్భంగా శుక్రవారం పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ పి హెచ్ ఆర్ సంతోష్ నాయుడు, డాక్టర్ పి. కిరణ్మయిలు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రతి ఇంటి చుట్టుపక్కల తడిగా లేకుండా పొడిగా ఉంచుకోవడం వలన దోమలు పుట్టకుండా ఉంటాయని, మలేరియా డెంగు జ్వరం రాకుండా కాపాడుకొనవచ్చునని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జె విల్సన్ బాబు, ఎం ఎల్ హెచ్ పి నున్న పాప, ఏఎన్ఎం ప్రేమలీల, హెల్త్ అసిస్టెంట్ ఏ కృష్ణ, ఎం నల్లయ్య, సచివాలయం సిబ్బంది. ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు కీర్తి పురస్కారం అందుకున్న సుధాకర్



**నిడమర్రు, జూన్ 2, ప్రభాతవార్త :** ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త మల్లపు వెంకటసుధాకర్ తెలుగు కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఇప్పటి వరకు సుధాకర్ ఐదు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. శుక్రవారం సుధాకర్ మాట్లాడుతూ సేవ చేయడంలోనే అసలైన సంతృప్తి ఉందన్నారు.

## అభివృద్ధి చేసిన చెరువులను అధికార బృందం పరిశీలించిన



మొగల్తూరు జూన్ 2 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం లోని గ్రామాల్లో భాగంగా అభివృద్ధి చేసిన చెరువులను శుక్రవారం అధికార బృందం పరిశీలించింది. మొగల్తూరు , మోడీ, పేరుపాలెం నార్త్ ,వారతిప్పు ,రామన్నపాలెం గ్రామాలలో అభివృద్ధి చేసిన చెరువులను అధికార బృంద సభ్యులు ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు రవిరాజా వ్యవసాయ శాఖ ఏది ఈ అనితాకుమారి డి ఆర్ పి బి మహేష్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులోకి ఇన్లెట్ అవుట్లెట్లను పరిశీలించి చెరువుగట్లను పరిశీలించారు. చెరువు వినియోగంపై ప్రజలను ఆరా తీశారు. వీరి వెంట ఎం పి డి ఓ ఆర్ సి ఆనంద్ కుమార్ ఏపీవో వై శ్రీనివాస్ ,ఈ ఓ పి ఆర్ డి ఎం నవీన్ కిరణ్, ఆయా గ్రామ సర్పంచులు పేరుపాలెం వెంకన్న, మారెళ్ళ మాధవి ,పడవల మేరీ సత్యనారాయణ, బందెల ఎలీషా, తిరుమని శాంతకుమారి తదితరులు ఉన్నారు.

# బిజెపి తీర్థం పుచ్చుకున్న కాంచన మాల



కొయ్యలగూడెం, జూన్-02, ప్రభాతవార్త: బిజెపి తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని వంకా కాంచన మాల అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితురాలు అయిన ఆమె రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు సమక్షంలో బి జె పి లో చేరారు. వీరు కుటుంబం రాజకీయ కుటుంబం అని కాంచన మాల తెలిపారు వీరి తాత పోలవరం నియోజకవర్గం లో 1983 నుంచి 1986 వరకు స్వర్గీయ శ్రీ మొ డియం లక్ష్మణరావు శాసనసభ్యులుగా అంతకుముందు సమితి ప్రెసిడెంట్ గా పని చేశారు అని, తరువాత తన తండ్రి స్వర్గీయ వంకా శ్రీనివాసరావు 1999 నుంచి 2004 వరకు పోలవరం శాసనసభ్యులుగా పని చేశారు అని ఆమె తెలిపారు. ఇటువంటి రాజకీయ నేపథ్యం ఉన్న కుమారి వంకా కాంచనమాల ఎంబీఏ ఫైనాన్స్ 95%తో ఉత్తీర్ణత పొంది తెలుగుదేశం పార్టీతో సుమారు 30 సంవత్సరాలు పైగా అనుబంధం ఉన్నప్పటికీ ప్రస్తుతం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ యొక్క అద్భుతమైన పరిపాలన సమర్థత ను చూసిన తర్వాత తాను కూడా భారతీయ జనతా పార్టీ ద్వారా ప్రజా సేవ చేయాలని పార్టీ ఆదేశాల మేరకు పార్టీలో ఒక సాధారణ కార్యకర్తగా సేవలు అందిస్తూ పార్టీని అభివృద్ధి పదం వైపు పోలవరం నియోజకవర్గంలో నిలబెట్టడానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.తన పూర్తి సమయాన్ని పార్టీ కి కేటాయించి పార్టీ యొక్క సిద్ధాంతాలకు అనుగుణంగా పెద్దల యొక్క సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ అభివృద్ధికి శ్రమిస్తానని కుమారి కాంచనమాల తెలియజేశారు. వారువిజయవాడలో జరిగిన రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ , జిల్లా అధ్యక్షులు కె సుధాకర్ కృష్ణ ద్వారా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది ఆమె తెలిపారు

## జిల్లాలో నాడు నేడు పనులు పూర్తి చేయాలి కోటదిబ్బ కళాశాలలో

### కలెక్టర్ పర్యవేక్షణ



ఏలూరు కలెక్టరేట్ ప్రభాతవార్త : ..జిల్లాలోని నాడు-నేడు కింద జూనియర్ కళాశాలలో చేపట్టిన పనులు వచ్చే విద్యాసంవత్సరానికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కోటదిబ్బ లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన నాడు-నేడు పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కళాశాలలో నిర్మిస్తున్న మరుగుదొడ్లు, త్రాగునీరు, మైనర్, మేజర్ రిపేర్లు పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. జూన్ నెలాఖరుకు పనులు పూర్తిచేసి విద్యా సంవత్సరానికి సిద్ధంచేయాలని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో ఉన్న హాస్టల్ భవనాన్ని తొలగించి ఆ స్థలంలో తరగతి గదులు నిర్మాణానికి ప్రతిపాధనలు తయారుచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ధనుంజయరాజు, తహశీల్దారు సోమశేఖర్, ఇఇ సదశివరావు, తదితరులు

## ఈ నెల12 నుంచి జీపు యాత్ర




కొయ్యలగూడెం, జూన్-02, ప్రభాతవార్త: ఈనెల 12 నుండి పోలవరం నిర్వాసితుల సమస్యలపై సిపిఐ చేస్తున్న జీపు యాత్రను విజయవంతం చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పట్టణ సిపిఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఈ జీపు యాత్ర కుక్కునూరు మండలం వేలూరు లో ప్రారంభం అవుతుందని తెలుగు ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు పూర్తిస్థాయి పునరావాస చర్యలు చేపట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు. జగన్ ఎన్నికల సందర్భంగా తాను అధికారంలో రాగానే నష్టపరిహారాన్ని రూ.10లక్షలు ఇస్తానని వాగ్దానం చేసి పోలవరం నిర్వాసితులను మోసం చేశారని అన్నారు. పూర్తిస్థాయి పునరావాసం అమలయ్యే వరకు ముంపు ప్రాంతాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలని గత ఏడాది వరదల్లో మునిగిపోయిన ముంపు ప్రాంత ప్రజలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ గోదావరి నదికి వరదలు రాకముందే ప్రాజెక్టు నిర్వాసితులకు, ముంపు గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా తక్షణమే నిర్వాసితుల ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టే విధంగా ప్రణాళిక రూపొందించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ నిర్వాసిత ప్రాంతాల ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, ఎకరానికి రూ.20 లక్షలు చెల్లించాలని డిమాండ్ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి,న్యాయం జరిగే వరకు సిపిఐ, పోరుబాట, కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యుడు ఇరప సురేష్, జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి కెవి రమణ రాజు, కొయ్యలగూడెం మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు, మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు పట్టణ కార్యదర్శి ఎస్కే బాజీ పాల్గొన్నారు.

## రేయ్ సర్వే పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రశాంతి



కాళ్ళ జూన్ 2 (ప్రభాతవార్త) : రెండవ దశ రీసర్వే పనులు వేగవంతం చేసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి . అన్నారు. మండలంలోని పెదమిరం గ్రామ సచివాలయంలో జక్కరం, కో పల్లె , పెదమిరం గ్రామాలు రీ సర్వే ఆన్లైన్ ప్రక్రియ పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రీ సర్వే పనులు బాగా జరుగుతున్నాయని, సంబంధిత సిబ్బంది అందరూ కలసికట్టుగా త్వరితగతిన పూర్తి చెయడానికి కృషి చేయాలన్నారు. మొదటి దశలో రీ సర్వే జిల్లాలోని వివిధ మండలాల్లోని 16 గ్రామాలలో విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, ఇదే స్ఫూర్తితో రెండవ దశ రీ సర్వే పనులు జిల్లాలో మిగిలిన అన్ని గ్రామాలలో పూర్తి చేయాలన్నారు. సర్వే జరుగుతున్న సమయంలో ప్రతి రైతును, భూ యజమానిని భూమి వద్దకు పిలిచి సర్వే పూర్తి చేయ్యాలన్నారు. సర్వే ఆఫ్ ఇండియా వారినుండి 45 గ్రామాల భూమికి సంబందించిన మ్యాపులు వచ్చాయని, మిగిలిన మ్యాపులు కూడా త్వరలో రానున్నాయన్నారు. ఈ సర్వే లో డ్రోన్లు వినియోగిస్తున్నామని సిబ్బంది పూర్తి అవగాహన పొంది వేగవంతం చెయ్యాలని ఆమె తెలిపారు. రీ సర్వే పనులు ప్రారంభం నాటినుండి పూర్తి అయ్యేవరకు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. రీ సర్వే పై అధికారికి, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలలో ఎంత అవగాహన ఉంటే అంత బాగా రీ సర్వే జరుగుతుందన్నారు. ప్రక్రియ ఒకే విధానంలో పద్ధతి ప్రకారం జరగాలని ప్రభుత్వ భూమిలో వ్యత్యాసం లేకుండా, ప్రవేటు భూమి కొలతల్లో అనుమానాలకు తావులేకుండా పారదర్శకంగా రీ సర్వే జరగాలన్నారు. కార్యక్రమంలో ఆర్ డి వో దాసి రాజు, జిల్లా సర్వే అధికారి కె. జాషువా, తహశీల్దారు టి ఏ కృష్ణా రావు, యం పి డి వో జి.స్వాతి, మండల సర్వేయరు, సచివాలయం సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ పాలనలో వ్యయం తప్ప సాయం లేదు

పోడూరు, జూన్ 02, ప్రభాత వార్త: జగన్ నాలుగేండ్ల పాలనలో రైతుకు చేస్తున్న వ్యవసాయంలో వ్యయం తప్ప సాయం లేదని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విమర్శించారు. మండలం పెనుమదంలో శుక్రవారం రైతులు, తెదేపా శ్రేణులతో కలిసి ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి చిత్రపటానికి ధాన్యాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే రైతు ఆత్మహత్యలో రెండవస్థానంలో నిలిచిందంటే రాష్ట్రం తీవ్ర సంక్షోభంలో ఉందనడానికి ఉదాహరణ అన్నారు. రైతులు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి పంట విరామం పలికే పరిస్థితి నెలకొందన్నారు. మహానాడులో చంద్రబాబు పెట్టుబడి సాయంగా ప్రతిరైతుకు బాసటగా నిలవాలని ఏటా రూ. 20 వేలు అందిస్తామని ప్రకటించడంతో వందలాది రైతులు స్వేచ్ఛగా ఆ మహానేతకు ధాన్యాభిషేకం చేసేందుకు తరలిరావడం వైకాపా ప్రభుత్వం పతనానికి నాంది పలకడమేనని పేర్కొన్నారు. గత తెదేపా ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తే ఈ ముఖ్యమంత్రి మంగళం పలికారన్నారు. తిరిగి తెదేపాతోనే రైతురాజ్యం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పార్లమెంటరీ రైతు విభాగం అధ్యక్షుడు పోతూరి. రాంప్రసాద్ చౌదరి, కార్యదర్శి రాచకొండ విశ్వనాధరం నాయకులు జి.సూర్యనారాయణరాజు, పెన్మెత్స రామభద్రరాజు, బోణం నాని, గౌరినాయుడు, పీతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## జంగారెడ్డిగూడెంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో ఛత్రపతి శివాజీ పట్టాభిషిక్తుడైన రోజు సందర్భంగా శుక్రవారం హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు కేవీఆర్.సత్యనారాయణ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ఎన్నో కెఓటలు స్వాధీనం చేసుకుని ధీరత్వం ప్రదర్శిస్తూ శత్రువుల గుండెలు దడదడలాడించిన పరాక్రమ యోధుడు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. ప్రతీ భారతీయుని హృదయంలో ఛత్రపతి శివాజీ పౌరుషం, శౌర్యప్రతాపం మిళితమై ఉందన్నారు. పరాయి స్త్రీని మాతృమూర్తిగా గౌరవించిన మహనీయుడు శివాజీ అన్నారు. కొప్పాక శ్రీనివాసరావు, ఛాత్రాతి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ మిషన్ సామాగ్రిని పట్టుకున్న పోలవరం పోలీసులు



పోలవరం ప్రభాతవార్త 02 : పోలవరం ప్రాజెక్టులో 45 లక్షల భారీ మిషన్ బోమర్ సామాగ్రి యంత్రాన్ని శుక్రవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు పోలవరం డిఎస్పి ఆర్ల శ్రీనివాసులు పర్యవేక్షణలో సీఐ విజయ్ బాబు ఎస్సై పవన్ పవన్ కుమార్ పట్టుకున్నారు. ఆదివారం పోలవరం ప్రాజెక్టులో దొంగలించబడిన భారీ యంత్రాన్ని చాలా చాకచక్యంగా పోలవరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై కథనం ప్రకారం ఒరిస్సాకు చెందిన హేమంత్ రౌల్ పోలవరం ప్రాజెక్టులో మెగా కంపెనీలో గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్నాడని చెప్పారు. గతంలో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్న వ్యక్తులతో అక్రమ వ్యాపారం మొదలు పెట్టాడని తెలిపారు. ఇదే కోవలో కోల్కత్తా తరలించే ప్రయత్నంలో పట్టుకున్నామని తెలిపారు. ముద్దాయిని జంగారెడ్డిగూడెం కోర్టుకు హాజరు పరిచామని ఎస్సై తెలిపారు

## 200 మందికి వైద్య పరీక్షలు.

ఆగిరిపల్లి జూన్ 2 ప్రభాతవార్త. ఆగిరిపల్లి శ్రీ శోభనాచల రామ మందిరం నందు పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల వైద్యులు శుక్రవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆగిరిపల్లి గ్రామ ప్రముఖులు మాదల శివరాం ప్రసాద్ బుజ్జి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో మండల తాసిల్దార్ ఉదయభాస్కర్ శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. పిన్నమనేని సిద్ధార్థవైద్య కళాశాల వైద్యులు ఫిదా, ఉదయ్ కుమార్ ,దుష్యంత్, అమిత ,నికిత్ ,గిరిజ ,సింధు వైద్య పరీక్షలు నిర్వహించారు.

### అరుణాచలం బయలుదేరిన ప్రత్యేక బస్సులు




.తణుకు - ప్రభాత వార్త :తణుకు డిపో నుండి అరుణాచలం గిరి ప్రదక్షిణ యాత్ర కు ఇంద్ర ఏసీ బస్సు , సూపర్ లగ్జరీ బస్సు వెళుతున్నాయని డిపో మేనేజర్ పిఎన్ వివిం సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు లలో వెళ్లే భక్తులు 3 న ఉదయం పంచ భూత లింగాలలో ఒకటి అయిన శ్రీకాళహస్తి వాయులింగం దర్శనం చేసుకుని, మధ్యాహ్నం కాణిపాకం విగ్నేశ్వరస్వామి దర్శనం అనంతరం శ్రీపురం లోని స్వర్ణ దేవాలయం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం చేసుకున్న తర్వాత పౌర్ణమి రోజు అరుణాచలం చేరుకొని గిరిప్రదక్షిణ పంచలింగక్షేత్రాలయ మైన అరుణాచలం అగ్నిలింగం దర్శనం చేసుకున్నారని తెలిపారు. 5 వ తేది ఉదయం తణుకు చేరుకుంటుందని డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు లు ప్రతి పౌర్ణమి రోజు గిరి ప్రదక్షిణ చేసుకునేటట్లుగా తణుకు నుండి బయలు దేరతాయని ఈ సదావకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 98491 69396, 9848284384 రిజర్వేషన్ కొరకు 94404 19144 నెంబర్ లను సంప్రదించాలని అన్నారు. పంచారామాలు, మన్యసీమదర్శనం స్పెషల్స్ ని ఆదరించిన్నట్లు గానే అరుణాచలం స్పెషల్ కి కూడా మంచి స్పందన వచ్చిందని చెప్పారు.

### పాలకోడేరు ఈవోపీఆర్డీకి పదోన్నతి



పాలకోడేరు :ప్రభాతవార్త : పాలకోడేరు ఈవోపీఆర్డీ వి. రెడ్డియ్య ఇటీవల ఎంపీడీవోగా పదోన్నతి పొంది కృష్ణాజిల్లాకు బదిలీపై వెళ్ళారు. కృష్ణా జిల్లాలోని ఏదో ఒక మండలంలో ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించాల్సి ఉందని ఆయన తెలిపారు. గతంలో వీరవాసరం, పాలకోడేరు, భీమవరం మండలాల్లో ఆయన పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి ఈవోపీఆర్డీగా పదోన్నతి పొందారు.

## శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సహకరించండి

కైకలూరు జూన్ 2 (ప్రభాతవార్త) స్థానిక శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు శుక్రవారం ఉదయం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం వెళ్లి మాజీ గృహనిర్మాణ శాఖామాత్యులు చెరుకువాడ శ్రీరంగనాధరాజుని కలిసి కలిదిండి శ్రీ పాతాళ భోగేశ్వర స్వామివారి ఆలయ పునర్నిర్మాణం మరియు మహారాజ గోపుర నిర్మాణం అంశాలపై వారితో చర్చించారు. శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి ఆలయ మహారాజగోపుర నిర్మాణం తన స్వంత ఖర్చులతో నిర్మిస్తానని గతంలో రంగనాధరాజు హామీ ననుసరించి వారు సంబంధిత దేవాదాయ ధర్మాదాయ శాఖ డీఈఈ,స్థపతి,మరియు నిర్మాణంలో అనుభవం ఉన్న మేస్త్రి లతో చర్చించారని..మహారాజ గోపుర నిర్మాణంతో పాటుగా..ఆలయ గర్భగుడి..ప్రాంగణం శాస్త్ర రీత్యా పెంచవలసి ఉన్నదని..దరిమిలా ఈ నెల 15 వ తేదీన డీఈఈ,స్థపతి, మెస్త్రీ లతో కలిసి రంగనాధరాజు కలిదిండి వస్తున్నారని..ఆలయ పునర్నిర్మాణ కమిటీ,ఆలయ ధర్మకర్తల మండలి,మండలంలోని వివిధ గ్రామాల ప్రముఖులు మరియు భక్తులు ఆ రోజు శ్రీ పాతాళ భోగేశ్వరస్వామి వారి ఆలయం కి విచ్చేసి, నిర్మాణాలకు సంబంధించిన సలహాలు సూచనలు ఇవ్వవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.శ్రీ పాతాళ భోగేశ్వరునిపై గల ప్రత్యేక భక్తి తో ఇంతటి మహత్తర కార్యక్రమం చేపట్టిన రంగనాధరాజుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

### పెద్ద వంతెన వద్ద కొనసాగుతున్న చలివేంద్రం



అత్తిలి - ప్రభాత వార్త :శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం, ఆధ్వర్యం లో ఏర్పాటు చేయబడిన ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అత్తిలి శాఖ వారు నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రం పెద్ద వంతెన వద్ద కొనసాగిస్తున్నారు . గుడాల చంద్రమ్మ జ్ఞాపకార్థం శ్రీను కుటుంబ సభ్యులు సహకారంతో దాహార్తులకు మజ్జిగ అందచేశారు .పీఠం సభ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు .

## నష్టపరిహారం ఇచ్చేవరకు పోరాటం ఆగదు : సిపిఎం జిల్లా నాయకులు

పాలకోడేరు: ప్రభాతవార్త ( జూన్. 2) : ప్రభుత్వ స్థలాలకు భూములు ఇచ్చిన రైతుల కోసం సిపిఎం నిరంతర పోరాటం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జెఎన్వి గోపాలం అన్నారు. పాలకోడేరు జగనన్న లేఔట్ స్థలాలకు భూములు ఇచ్చిన నష్టపోయిన రైతులు శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. రైతులకు మద్దతుగా సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నిరసనలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఎన్వి గోపాలన్ మాట్లాడుతూ నిరుపేద రైతుల దగ్గర దగ్గర భూములు తీసుకుని పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం అధికారులు మోసం చేయడం దారుణం అన్నారు. భూములు కోల్పోయిన రైతులు ఇటు పరిహారం అందక అటు ఉపాధి కోల్పోయి రెండేళ్లుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు అధికార పక్షం రైతుల వెంట లేకపోయినా సిపిఎం మాత్రం రైతులకు పరిహారం వచ్చేంతవరకు వారి వెంటే ఉ ంటుందని స్పష్టం చేశారు. అధికారులు స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యకాసం మండల అధ్యక్షుడు శేషపు ఆశ్రయ, రైతులు నల్లమిల్లి రామలక్ష్మి సంబర దీవి సాయిబాబు కార్మిక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## కొండలమ్మను దర్శించుకున్న మంత్రి కారుమూరి



.అత్తిలి - ప్రభాత వార్త : అత్తిలి గ్రామంలోజరుగుతున్న కొండలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు , 7 వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకున్నారు .ప్రత్యేక పూజలు జరిపారు .ఎంపిపి మక్కా సూర్యారావు , దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు . తణుకు పట్టణంలోని 5వ వార్డు సంత మార్కెట్ దగ్గర ఉన్న లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం నూతనంగా నిర్మించినారు. రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆలయంలో దేవుడిని దర్శించుకుని అర్చనలు జరిపారు . తణుకు వైసీపీ నాయకుడు మంగెన సూర్య తదితరులు పాల్గొన్నారు .



## రైతుల రవాణా ఖర్చులు ప్రభుత్వం భరించాలి : విడివాడ

.తణుకు - ప్రభాత వార్త : తణుకు పట్టణంలోని 5వ వార్డు లో తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ఆశయాలను రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిన సేవలను తెలియజేశారు. విడివాడ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, తమది రైతు ప్రభుత్వం చెప్పుకునే వారు రైతులకు అనేక ఇబ్బందులు కలగజేస్తున్నారని అన్నారు. ఇక్కడ పండించిన ధాన్యాన్ని తూర్పుగోదావరి జిల్లాకు, వేరే చోట్లకు పంపిస్తున్నారన్నారు. రవాణా ఖర్చులు,ఆ హా మాలీల ఖర్చులు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు తణుకు టౌన్ జనసేన పార్టీ అధ్యక్షులు కొమిరెడ్డి శ్రీనివాస్ ,తణుకు టౌన్ యూత్ అధ్యక్షులు గర్రె తులసీరామ్, తణుకు మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు చిక్కాల వేణు, ఇరగవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు ఆకెటి కాశి ,టౌన్ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ, జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీ తామరపు నరసింహారావు ,జనసేన పార్టీ కార్యనిర్వహణ కమిటీ సెక్రటరీ దిరిశాల వెంకట్, చలమల శెట్టి భరత్ పోలిశెట్టి బ్రహ్మాజీ పోలిశెట్టి ప్రసన్న గుమ్మల సురేష్ గుమ్మల ప్రసాదు కురసాల శ్రీనివాస్ జవ్వాది ప్రసాదు హాపాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి చే చంద్రబాబు చిత్రానికి పాలాభిషేకం

.తణుకు - ప్రభాత వార్త :తణుకుహా నరేంద్ర సెంటర్ లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు . అన్న నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలు, మహానాడు లో రాష్ట్ర ప్రజానీకానికి ప్రకటించిన మిని మేనిఫెస్ట్ లో సంక్షేమ పథకాలలో మహిళలకు,యువతకు,రైతులకు, బీసీలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చినందున చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు .ఈ సందర్భంగా ఆరిమిల రాధాకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉన్న పేద వర్గాలకు అనేక పథకాలను ప్రకటించారని తెలిపారు. మేనిఫెస్టో ని చూసి జగన్మోహన్ రెడ్డి కి వారి మంత్రివర్గానికి వెన్ను వణుకు వచ్చింద నీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమ్మేటి సుధాకర్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, ఇరగవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ తణుకు మండలం అధ్యక్షులు పితాని మోహన్,టౌన్ సెక్రటరీ ఒమ్మి రాంబాబు , తణుకు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, పట్నం మహిళా అధ్యక్షురాలు కుప్పల ఇంద్ర దేవి, స్టేట్ మహిళ కార్యదర్శి తామరపు రమణమ్మ, దూలం చిట్టి పాప,తణుకు రేవతి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నల్ల భాస్కరరావు జిల్లా వికలాంగుల సెల్ అధ్యక్షులు తేతలు సాయి టి ఎన్ టి యు సి అధ్యక్షులు గంటి రామకృష్ణ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ రోడ్ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

.తణుకు - ప్రభాత వార్త :తణుకు మునిసిపాలిటీ పరిధిలోని సొసైటీ రోడ్ 02 మరియు బండి వారి వీధి వార్డ్ సచివాలయాల పరిధిలోని ఏరియాలలో ఫ్రైడే డ్రైడే పరిశీలనచేసి అనంతరం మలేరియా నివారణ మాసోత్సవం అవగాహనా కార్యక్రమాన్ని సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్మోడియం పరాన్నజీవి,ఫిమేల్ ఎనాఫిలస్ ఆడదోమ కాటు ద్వారా మనిషిలో ప్రవేశించినపుడు మలేరియా వ్యాధి వస్తుందని అన్నారు. ఎనాఫిలస్ దోమ కూడా చిన్న చిన్న మంచి నీటి నిలవలలో గుడ్లు పెడుతుందని,ఈ గుడ్లు దోమలుగా మారకుండా ఉండేందుకు ఫ్రైడే రోజును డ్రైడే గా పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డ్ హెల్త్ సెక్రెటరీలు వెంకటరమణ,స్వర్ణ కుమారి,హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాన్, తాతాజీ,ఆశా కార్యకర్తలు కె.ఎన్.కె.మహాలక్ష్మి,సి. హెచ్.మహాలక్ష్మి పాల్గొన్నారు..

## ఉపాధి హామీ కూలీల కడుపు కొట్టాలనిచూస్తే సహించం



.తణుకు - ప్రభాత వార్త : కూలీల కడుపు నింపుతున్న ఉపాధి హామీ జోలికొస్తే చూస్తూ ఊరుకోబోమని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ బళ్ళ చిన వీరభద్రరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తణుకు మండలం దువ్వ గ్రామంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రాంతాన్ని సందర్శించి కూలీలతో కొద్దిసేపు మాటా మంతి జరిపారు. పని అయిన తర్వాత రెండో ఫోటో కోసం ఎక్కువ సమయం పని ప్రదేశంలో గడపవలసి వస్తుందని ఎండ తీవ్రత కారణంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కూలీలు వీరభద్రరావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వీరభద్ర రావు మాట్లాడుతూ 9 ఏళ్ల బిజెపి మోడీ పాలనలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో ఉపాధి హామీ పనులకు కోత పెడుతూ చట్టాన్ని నిర్వర్యం చెయ్యాలని శతవిధాలు గా కుట్ర చేయడమే దీనికి నిదర్శనమని ఆయన చెప్పారు. ప్రభుత్వం స్పందించి బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించాలని పని ప్రదేశంలో చనిపోయిన కూలీలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సైడ్ సూపర్ వైజర్లకు స్మార్ట్ ఫోన్లు ఫోన్ రీఛార్జ్ కు బిల్లులు ఇవ్వాలని వీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబండారు వెంకటేశ్వరరావు, కామన నాగులు, వంక దుర్గ,ఇళ్ల వరలక్ష్మి, కాగిత వీరాంజనేయులు,కామన సూర్యారావు, కాగిత శ్రీనివాస్, ఉడతల వెంకన్న తదితరులు పాల్గొన్నారు .

## 10 వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

.తణుకు - ప్రభాత వార్త :10 వ తరగతి సలిమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రరంభమయ్యాయి .తణుకు డివిజన్ పరిధిలో 10 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేశారు . తణుకు లో 5 అత్తిలి లో 2 , పెనుగొండలో 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేశారు .మొదటిరోజు 757 మంది అభ్యర్థులకు 522 మంది హాజరైనట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు. 68.96 శాతం విద్యార్థులు పరీక్షలు వ్రాసారు. తణుకు డివిజన్ లోని పెరవలి , ఉండ్రాజవరం సెంటర్లలో 170 మందికి 108 మంది పరీక్ష వ్రాసినట్లు తెలిపారు.

## వివాదాస్పదమైన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలి - జనసేన నేతలు

కైకలూరు జూన్ 2 (ప్రభాతవార్త) వైసిపి నాయకులు ఏర్పాటుచేసిన వివాదస్పదమైన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని లేకుంటే గ్రామ గ్రామాన వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాము సైతం బ్యానర్లు ఏర్పాటు చేస్తామని కైకలూరు నియోజకవర్గం జనసేన నాయకులు డిమాండ్ చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై వైఎస్ఆర్సిపి నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలుకు నిరసనగా శుక్రవారం స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద గల జనసేన కార్యాలయం నుండి కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నల్ల దుస్తులు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కైకలూరు టౌన్ సిఐ ఆకుల రఘు, తాసిల్దార్ కార్యాలయంలో ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ,మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓలకి వినతి పత్రం అందజేశారు. అనంతరం జనసేన నేతలు కొల్లి వరప్రసాద్ (బాబి), నల్లగోపుల చలపతి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కైకలూరు ప్రాంతంలో విద్వేషాలు రెచ్చగొట్టడానికి వైఎస్ఆర్సిపి ఈ విధంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తుందని, ఈ వైఖరి మార్చుకుని వెంటనే ఫ్లెక్సీలు తొలగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో అధికారులును కోరారు. రెండు రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బ్యానర్స్ తీయకపోతే కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున ప్రతి గ్రామంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాము సైతం బ్యానర్లు ఏర్పాటు చేస్తామని జనసేన నాయకులు అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ జనసేన వీర మహిళ తోట లక్ష్మి, కైకలూరు మండలం ఉపాధ్యక్షురాలు సొంటి రాజేశ్వరి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీలంకను మట్టికరిపించిన అఫ్ఘాన్




## ఆరువికెట్ల తేడాతో శ్రీలంక ఓటమి

**కొలంబో:** మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌లోభాగంగా హంబన్‌తొట్టయిలో జరుగుతున్న తొలివన్డేలో ఆతిథ్య జట్టు శ్రీలంకపై ఆఫ్ఘనిస్తాన్ విజయం సాధించింది. రషీద్‌ఖాన్‌లాంటి స్టార్‌స్పిన్నర్ లేకపోయినా ఆఫ్ఘన్లు లంకేయులకు భారీ షాక్ ఇచ్చారు. యువ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ 98 బంతుల్లో 98 పరుగులుచేసారు. 11 ఫోర్లు, రెండు సిక్స్‌లతో చెలరేగాడు. వన్‌డౌన్ బ్యాటర్ రహ్మత్‌షా 55 పరుగులు చేసాడు. తమకంటే పటిష్టంగా ఉన్న లంకజట్టును ఆరువికెట్ల తేడాతో ఓడించారు. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆఫ్ఘనిస్తాన్ 1:0 ఆధిక్యంలోకి వెళ్లింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక చరిత్ అసలంక 95 బంతుల్లో 91పరుగులుచేసాడు. 12 ఫోర్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

ధనుంజయ డిసిల్వా 59 బంతుల్లో 51 పరుగులు చేసి ఐదుఫోర్లు సాధించాడు. అర్ధసెంచరీలతో రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 268 పరుగులుచేసి ఆలౌట్ అయింది. లంక ఇన్నింగ్స్‌లో పథుమ్ నిస్సంక 38, దుషన్ హేమంత 22 ఓమోస్తరుగా ఆడారు. మిగిలిన బ్యాటర్లంతా విఫలం అయ్యారు. ఆఫ్ఘన్ బౌలర్లలో ఫజల్ హక్ ఫారూకీ, ఫరీద్ అహ్మద్ మాలిక్ చెరో రెండు వికెట్లు, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, ముజీత్ ఉర్‌రెహ్మాన్ నూర్ అహ్మద్ మహ్మద్ నబీ తలా వికెట్ తీసాడు. ఒకమోస్తరు లక్ష్యంతో ఆఫ్ఘనిస్తాన్ తొలినుండే అద్భుతంగా ఆడి మరో 19 బంతులుండగానే విజయతీరాలకు చేరింది. ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ 14 విఫలం అయినా ఇబ్రహీం జద్రాన్, రహ్మత్‌షా రెండో వికెట్‌కు 146 పరుగులుజోడించి ఆఫ్ఘనిస్తాన్ విజయాన్ని ఖరారుచేసారు. చివరిలో కెప్టెన్ హాస్మతుల్లా షాహిది 38 మహ్మద్‌నబీ 27 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు.

అంతేకాకుండా ఆఫ్ఘన్‌ను గెలిపించారు. ఐపిఎల్‌లో సిఎస్కేకు ఆడిన మతీష పతిరణ ఈ మ్యాచ్‌లో తేలిపోయాడు. ఈమ్యాచ్‌ద్వారానే అంతర్జాతీయ వన్డేక్రికెట్‌లోకి అడుగిడిన పతిరణ 8.5 ఓవర్లలో 66 పరుగులిచ్చి ఒక వికెట్‌మాత్రమే తీసాడు. లంక బౌలర్లలో కసున్‌రజితరెండు లహీరుకుమార ఒక వికెట్ తీసాడు. పతిరణతోపాటు అరంగేట్రంచేసిన స్పిన్నర్ దుషన్ హేమంత కూడా భారీ పరుగులు ఇచ్చాడు. ఫలితంగా ఆఫ్ఘనిస్తాన్ 46.5 ఓవర్లలోనే 4 వికెట్లనష్టానికి 269 పరుగులుచేసి విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో ఇదే వేదికపైనాలుగున రెండో వన్డే, జూన్ ఏడున మూడోవన్డే జరుగుతుంది.



## స్పిన్నర్ అశ్విన్‌ను ఊరిస్తున్న రికార్డు

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మరో ఐదురోజుల్లో ప్రారంభం కానుండగా టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఒక కీలకమైలురాయికి చేరుకున్నాడు. ఫైనల్‌మ్యాచ్‌లో అశ్విన్‌మూడు వికెట్లు తీస్తే రికార్డుసాధిస్తాడు. టీమిండియా తరపున 700 వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలుస్తాడు. భారత్ తరపున అన్ని ఫార్మాట్లలోకలిపి అనిల్‌కుంబ్లే, హర్భజన్‌సింగ్‌లు మాత్రమే 700 పైచిలుకు వికెట్లుతసారు. టీమిండియా తరపున అనిల్‌కుంబ్లే 956 వికెట్లు తీయగా హర్భజన్‌సింగ్ 711 వికెట్లుతీసి రెండో స్థానంలో ఉన్నాడు. 697 వికెట్లతో రవిచంద్రన్ అశ్విన్‌మూడో స్థానంలోనిలిచాడు. కుంబ్లే కేవలం టెస్టులు, వన్డేలు మాత్రమే ఆడాడు. హర్భజన్, రవిచంద్రన్ అశ్విన్‌లు టెస్టు,వన్డే, టి20 ఫార్మాట్లలో ఈవికెట్లుతీసారు. అశ్విన్ ఇప్పటివరకూ భారత్ జట్టులో 270 మ్యాచ్‌లు ఆడాడు. 350 ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌చేసి 697 వికెట్లు తీసాడు. ఇప్పటివరకూ మొత్తం 92 మ్యాచ్‌లు ఆడిన అశ్విన్ 174 ఇన్నింగ్స్‌లో 23.93 సగటుతో 474 వికెట్లుతీసాడు. అయితే ఓవల్ మైదానంఎక్కువగా పేస్‌కు అనుకూలంగా ఉండటంతో అశ్విన్‌కు తుదిజట్టులోఛాన్స్ ఉంటుందా అన్నది చూడాలి.

## ఎంతకాలం ఈ అవమానం?

### క్రికెట్ ఆస్ట్రేలియాపై వార్నర్ ధ్వజం



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్‌కు ముందు ఆస్ట్రేలియా స్టార్‌ఓపెనర్ డేవిడ్ వార్నర్ సంచలన వ్యాఖ్యలుచేసాడు. క్రికెట్ ఆస్ట్రేలియాపై మరోసారి విరుచుకుపడ్డాడు. తనపట్ల క్రికెట్ ఆస్ట్రేలియా అనుసరిస్తున్న తీరు అవమానకరంగా ఉందని అంతగా క్షమించలేని నేరం ఏంచేసానని ప్రశ్నించాడు. బాల్ ట్యాంపరింగ్ ఉదంతంలో వార్నర్‌పై క్రికెట్ ఆస్ట్రేలియా రెండేళ్ల నిషేధం విధించి కెప్టెన్సీపై జీవితకాలం నిషేధం విధించింది. బాల్ ట్యాంపరింగ్‌లో వార్నర్‌తోపాటు ఉన్న స్టీవ్‌స్మిత్‌ను మాత్రం క్రికెట్‌ఆస్ట్రేలియా చూసీచూడనట్లు వదిలేసింది. దాంతో ఆతడు మళ్లీ టీమ్‌వైస్‌కెప్టెన్ అయి ప్యాట్‌కమిన్స్ గైర్హాజరీలో జట్టునుకూడా సారదిగా నడిపించాడు. దీనితో తీవ్ర అసహనానికి గురైన వార్నర్ క్రికెట్ ఆస్ట్రేలియా విధించిన కెప్టెన్సీ బ్యాన్‌పై రివ్యూ పిటిషన్‌ను దాఖలుచేసాడు. ముగ్గురుసభ్యులతోకూడిన ప్యానెల్ కేసును బహిరంగంగా విచారణచేపట్టాలని నిర్ణయించడంతో వర్నార్ ఆపిటిషన్ విత్‌డ్రాచేసాడు. మరిచిపోయే అంశాలను పదేపదే గుర్తుచేసుకోడం తనకు ఇష్టం ఉండదన్నాడు. నావిషయంలో సీఏ తీరు నవ్వులాటగా ఉంది. బోర్డులో ఒక్కరు కూడా పారదర్శకంగా లేరని, ఎవరూ జవాబుదారీగా ఉండకూడదని, ఎవరూ నిర్ణయం తీసుకోకూడదనుకున్నారని సీఏ పాలనలో స్పష్టంగా నాయకత్వ లోపం కనిపించిందని, వదిలేద్దామని అనుకున్న ప్రతిసారీ సీఏ పెద్దలు బయటకు తవ్వుతున్నారని ఆరోపించాడు. ఈవైఖరి నన్ను చికాకుకు గురిచేసాయని,అంతా అగౌరవం,అవమానంగా అనిపించిందన్నాడు. నాబ్యాటింగ్‌సత్తాను దెబ్బతీసిందని, ఆటపై దృష్టిపెట్టలేకపోయానన్నాడు. ఫిబ్రవరిలో మొత్తం డ్రామా ప్రారంభంఅయిందని, ఇప్పటికీ కొనసాగిస్తున్నదని వార్నర్ అసహనం వ్యక్తంచేసాడు.




## టెస్ట్‌ఛాంపియన్ ఫైనల్‌కు కొత్తజెర్సీతో టీమిండియా

**న్యూఢిల్లీ:** టీమిండియా జెర్సీ స్పాన్సర్ మారింది. బైజూస్ కంపెనీ టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించింది. ఇపుడు గ్లోబల్‌స్పోర్ట్స్‌వేర్ బ్రాండ్ అడిడాస్ ఆస్థానం భర్తీచేసింది. ఐదేళ్లకాలానికి జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. ఈ మేకు బిసిసిఐకి రూ.350 కోట్లను అడిడాస్ చెల్లిస్తోంది. టెస్ట్‌మ్యాచ్ జెర్సీలు నీలిరంగు ఫాంట్‌లో కొద్దిగా షేడ్స్‌తో ఉంటాయి. అలాగే వన్డే ఫార్మాట్ జెర్సీ భుజాలపై మూడు తెల్లటిచారలు ఉంటాయి. క్లాసిక్‌బ్లూకలర్‌తో ఈజెర్సీలుంటాయి. ఇక టి20 జెర్సీకి కాలర్‌లేదు. కొద్దిగా డార్క్ బ్లూకలర్‌తో షోల్డర్‌పై అదే తెల్లని చారలతో ఈ జెర్సీ ఉంది. అండర్19నుంచి భారత సీనియర్‌జట్టువరకూ పురుషులు, మహిళాక్రికెటర్లకు అడిడాస్ జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరిస్తుంది. జెర్సీలను ముంబయిలో ఆవిష్కరించారు. వాంఖడే స్టేడియంలో డ్రోన్లసాయంతో టీమిండియా మూడు పార్మట్లలో ధరించేజెర్సీలను ఎగురవేసారు. ఈ విడియోలు,ఫోటోలు సోషల్‌మీడియాలో చక్కర్లుకొట్టాయి. ఐసిసి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌పోటీల్లో కొత్త జెర్సీతోనే టీమిండియా ఆడుతుంది.

## యాషెస్‌కంటే టెస్ట్‌ఛాంపియన్ మాకు ముఖ్యం

### స్లెడ్జింగ్ హీరో నాథన్ లైయాన్



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా క్రికెట్‌టీమ్ అంటేనే స్లెడ్జింగ్‌కు మారుపేరుగా చెపుతారు. ప్రతి సిరీస్‌కు ముందు సిరీస్‌లో మ్యాచ్ మధ్యలో మ్యాచ్‌పూర్తయ్యాక కూడా ఆసీస్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడతారని పేరుంది. ప్రత్యర్థి జట్ల ఆటగాళ్ల మానసిక స్థితిని దెబ్బతీసి ఏకాగ్రత కోల్పోయేలాచేయడంలో ఆ జట్టు ఆటగాళ్లు దిట్ట. ఆ జట్టు మాజీలు సైతం ఆసీస్ ఆడబోయే సిరీస్‌లకు ముందు తమదైన శైలిలో కామెంట్లు చేసి ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టే ప్రయత్నాలుచేస్తారు. మరో ఐదురోజుల్లో భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో భారత శిబిరంపై ఒత్తిడిపెంచేలా ఆ జట్టు ప్రస్తుత ఆటగాళ్లు, మాజీలు కోచింగ్ సిబ్బంది గతంలోనే వ్యాఖ్యలుచేసారు. స్టీవ్‌స్మిత్, ఆసీస్ సహాయకకోచ్ డానియల్ వెటోరీ తదితరులు టీమిండియా తుదిజట్టుపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ సైతం పుజారా విరాట్‌కోహ్లీలతో జాగ్రత్తగా ఉండాలని ఆసీస్ ఆటగాళ్లను హెచ్చరించాడు. ఇదే జాబితాలో ఇపుడు స్పిన్నర్ నాథన్ లైయాన్‌కూడా చేరాడు. ఆసీస్‌సన్నద్ధతపై మాట్లాడిన ఇతడు యాషెస్‌కంటే తమకు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌ఫైనల్ ముఖ్యమని అన్నాడు. ఫైనల్‌ముగిసాకే మేం యాషెస్‌సిరీస్ ఆడతామని, ప్రస్తుతం టెస్టుఛాంపియన్‌షిప్ ముఖ్యమని ఇదే అతిపెద్ద సవాల్ అన్నాడు. మా క్రికెట్‌సీజన్ ఈమ్యాచ్‌నుంచే ప్రారంభం అవుతుందని ఇందుకోసం సిద్ధంగా ఉన్నామని, అన్నాడు. భారత్‌తో జరిగిన గత టెస్టుసిరీస్‌లో ఓడిపోయామని ప్రస్తుతం ఇరుజట్లు నాణ్యమైన ప్లేయర్లతోనే మైదానంలోకి దిగుతున్నాయని ఇది మంచిపోరు అవుతుందన్నాడు. భారత టీమ్‌లో క్లాస్‌ప్లేయర్లున్నారని, మంచి పేస్ దళం కూడా ఉందని, మా జట్టులో కూడా కీలక ప్లేయర్లు ఉన్నారన్నాడు. విజయం సాధించేందుకే మేం యత్నాలుచేస్తామని లైయాన్ అన్నాడు.

## స్పైస్‌జెట్‌కు హైకోర్టు ఝలక్

**న్యూఢిల్లీ, జూన్ 2:** దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ మాజీ యజమాని, సన్ గ్రూప్‌కు చెందిన కళానిధి మారన్‌కు రూ.380 కోట్లు చెల్లించాలని ఢిల్లీ హైకోర్టు బడ్జెట్ ఎయిర్‌లైన్‌ను ఆదేశించింది. కోర్టు వెలువరించిన తీర్పు అజయ్ సింగ్ నేతృత్వంలోని స్పైస్‌జెట్‌కు పెద్ద ఎదురుదెబ్బని చెప్పాలి. దీంతో పాటు స్పైస్‌జెట్ ఆస్తుల వివరాలను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. అద్దెదారులతో స్పైస్‌జెట్ సమస్యలు కొనసాగుతున్నప్పటికీ, డిసెంబర్ త్రైమాసికంలో ఆదాయం నాలుగు రెట్లు పెరిగి రూ.106.8 కోట్లకు చేరుకుంది. స్పైస్‌జెట్ ప్రస్తుత ప్రమోటర్ అజయ్ సింగ్‌కు, కళానిధి మారన్ కుటుంబానికి మధ్య జరుగుతున్న సుదీర్ఘ కేసులో ఢిల్లీ హైకోర్టు తాజాగా తీర్పును వెలువరించింది. కళానిధి మారన్, అతని సంస్థ కెఎల్ ఎయిర్‌వేస్‌కు కాంట్రాక్ట్‌గా బకాయిపడిన కన్వర్టిబుల్




వారెంట్‌లు, ప్రాధాన్యత షేర్‌లను జారీచేయడంలో స్పైస్‌జెట్ వైఫల్యం కారణంగా నష్టపోయినట్లు ఆరోపిస్తూ కళానిధి మారన్ 2017లో స్పైస్‌జెట్‌పై దావా వేశారు. అయితే దావా తర్వాత విమానయాన సంస్థ స్పైస్‌జెట్ కళానిధి మారన్, కెఎల్ ఎయిర్‌వేస్‌కు చెల్లించాల్సిన 579.08 కోట్ల రూపాయలు అసలు మొత్తాన్ని చెల్లించింది. అయితే ఈ క్రమంలో చెల్లించాల్సిన వడ్డీ అలాగే మిగిలిపోయింది. అక్టోబరు 2020 నాటికి వడ్డీ బకాయి మొత్తం 242 కోట్ల రూపాయలకు చేరుకుంది. అది కాస్త 2023 ఫిబ్రవరిలో 362 కోట్ల రూపాయలకు పెరిగింది. అయితే ఈ మొత్తాన్ని వెంటనే చెల్లించాల్సిందిగా ఢిల్లీ హైకోర్టు తాజాగా ఆదేశించింది.

## టాప్‌గేర్‌లో ఈవీ-టూవీలర్ల సేల్స్

**ముంబై, జూన్ 2:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరిగింది. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్లను వాడకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. పలు రాయితీలను కూడా అందించడంతో నెల నెలకు వాటి అమ్మకాలు పెరుగుతున్నాయి. మరో పక్క జూన్ నుంచి వీటి ధరలు పెరగనున్నాయంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో మే నెలలో వీటి అమ్మకాలు బాగా పెరిగాయి. ధరలు పెరగకముందే వాహనాలు కొనేసుకోవాలన్న ఉద్దేశం కస్టమర్లలో ఉండడంతో ముఖ్యంగా టూవీలర్ల అమ్మకాలు జోరందుకున్నాయి. ఈ నేపథ్యంలో మే నెలలో వాటి అమ్మకాలు 57శాతం పెరిగాయి. ఆ ఒక్క నెలలోనే లక్ష ఈ-టూవీలర్లు రిజిష్టర్ అయ్యాయి. జూన్ నెలలో ఎలక్ట్రిక్ టూ వీలర్ల ధరలు 15 నుంచి 20శాతం పెంచాయి. ఏథర్, ఓలా ఎలక్ట్రిక్, ఆంపెర్, టివిఎస్ మోటార్ సహా అన్ని ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు ఈ నెల 1 నుంచే సగటున రూ.15 వేల నుంచి 30వేల వరకు ధరలను పెంచాయి.



ఇన్నాళ్లూ ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీదారులకు ఇచ్చిన సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం కోత పెట్టడమే ధరల పెంపునకు కారణమైంది. కేంద్రం ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫ్యాక్టరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ అండ్ హైబ్రిడ్ వెహికిల్స్ (ఫేమ్) 2 పథకంలో ఇపుడు సవరణలు చేసింది. ఈ మార్పులు జూన్ 1 నుంచే అమల్లోకి వచ్చాయి. దాంతో కంపెనీలకు ఇప్పటి వరకూ అందిన రాయితీలు భారీగా తగ్గిపోతుండగా ఆ భారాన్ని ఆయా సంస్థలు వినియోగదారులపైనే మోపనున్నాయి. వేరియంట్‌ను బట్టి టివిఎస్ ఎలక్ట్రిక్ 17-22 వేల రూపాయల మధ్యలో ధరలు పెంచింది.

## అదానీ భారీ డీల్ రద్దు

**ముంబై, జూన్ 2:** చాలా కాలం తర్వాత హిండెన్‌బర్గ్ నివేదిక ఆరోపణల నుంచి అదానీ గ్రూప్ కొంత ఉపశమనం పొందింది. అయితే ఆందోళనలు మాత్రం పూర్తిగా తొలగిపోలేదు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ విభాగమైన అదానీ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లో మాక్వేరీ ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌కు చెందిన రెండు టోల్ స్ట్రెచ్‌లను వరుసగా రూ.3,110 కోట్లకు కొనుగోలు చేసే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు వెల్లడైంది. దీనికి ముందు 2022 ఆసగ్టులో గుజరాత్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ లిమిటెడ్‌ని కొనుగోలు చేయనున్నట్లు అదానీ సంస్థ అప్పట్లో వెల్లడించింది. షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ ప్రకారం




షరతులతో సంతృప్తి చెందని కారణంగా షేర్ కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేయాలని నిర్ణయించినట్లు స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ తెలిపింది. హిండెన్‌బెర్గ్ నివేదిక వల్ల అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ధర చుట్టూ ఉన్న ప్రస్తుత అస్థిరత పరిష్కారమయ్యే వరకు కొత్త రోడ్ ప్రాజెక్ట్‌లలో తాజా పెట్టుబడులు పెట్టదని ఫిబ్రవరిలో నివేదిక వెల్లడించిన విషయం విదితమే. ప్రస్తుతం ఈ ప్రణాళికలో భాగంగానే అదానీ వెనకడుగు వేశారా అని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. చిక్కుల్లో ఉన్న సంస్థ కొత్త ప్రాజెక్టులను తీసుకోవడానికి ముందుగా గంగా ఎక్స్‌ప్రెస్‌తో సహా ఇప్పటికే ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంపై దృష్టిపెడుతుందని నివేదిక పేర్కొంది.

## గరిష్టస్థాయికి పాకిస్థాన్ ద్రవ్యోల్బణం

# వాణిజ్యం


**ఇస్లామాబాద్, జూన్ 2:** ఆర్థిక పతనం అంచుకు చేరుకుని నానా కష్టాలు పడుతున్న పాక్‌లో ఇప్పుడు ద్రవ్యోల్బణం రాకెట్‌లా దూసుకెళుతోంది. మే నెలలో వార్షిక ద్రవ్యోల్బణం ఏకంగా 37.97 శాతానికి ఎగబాకినట్లు అధికారిక డేటా వెల్లడించింది. నిల్వ ఆహారాలు, రవాణా ధరలు మే 2022 కంటే 50శాతానికిపైగా పెరిగాయి. గత 12 నెలల్లో సగటు ద్రవ్యోల్బణం 29.16గా ఉన్నట్లు పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాలు చెబుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుదల ప్రభావం పేదలు, మధ్యతరగతి కుటుంబాలపై దారుణ ప్రభావం చూపిస్తోందని, వారి ఆదాయం ఆవిరైపోతోందని కరాచీ ఫైనాన్షియర్ మొహమ్మద్ సోహైల్ తెలిపారు. పాకిస్థాన్‌లో యేళ్ల తరబడి జరిగిన ఆర్థిక దుర్వినియోగం ఆ దేశాన్ని ప్రమాదపుటంచుల్లోకి తీసుకెళ్లింది. దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షోభం దీనికి మరింత ఆజ్యం పోసింది. ప్రతిపక్ష నేత, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను గత నెలలో అరెస్టు చేయడం దేశవ్యాప్తంగా తీవ్ర హింసకు దారితీసింది. కొన్ని రోజుల పాటు మొబైల్ ఇంటర్నెట్‌ను బ్లాక్ చేశారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)తో ఒప్పందం చేసుకున్న 6.5 బిలియన్ డాలర్ల రుణం నెలల తరబడి నిలిచి



పోయింది. మరోవైపు పాకిస్థాన్ విదేశీ మారక నిల్వలు 4.2 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. ఈ సొమ్ము నెల రోజుల దిగుమతులకు కూడా సరిపోదు. ఈ నేపథ్యంలో ఈ సంక్షోభం నుంచి బయటపడే మార్గం తెలియక పాక్ ప్రభుత్వమే కాదు ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. ప్రధాన మంత్రి షెబాజ్ షరీఫ్ ప్రభుత్వం వచ్చే వారం వార్షిక బడ్జెట్ సమర్పించనున్న నేపథ్యంలో జూన్30తో ముగిసే యేడాదికి ఇప్పటికే దాని వృద్ధి అంచనాలను ఐదు శాతం నుంచి 0.3శాతానికి తగ్గించింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, జూన్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలకు మధ్య మధ్యలో అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. చివరికి



సెన్సెక్స్ 118.57 పాయింట్లు పెరిగి 62,547.11 వద్ద నిలవగా, నిఫ్టీ 46.35 పాయింట్లు పెరిగి 18,534.10 పాయింట్ల వద్ద నిలిచింది. టాటాస్టీల్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ, టిసిఎస్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, టెక్‌మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. తాష్కెంట్, నైరోబీ సహా ఆఫ్రికా, సెంట్రల్ ఏషియాలోని ఆరు కొత్త ప్రాంతాలకు నేరుగా విమానాలను నడపనున్నట్లు ఇండిగో తెలిపింది. ఈ యేడాదిలోనే సేవలు ప్రారంభం కానున్నట్లు వెల్లడించింది. కంపెనీ షేరు 1.50శాతం పెరిగి రూ.2,379 వద్ద నిలిచింది. హోం రెంటల్ ప్లాట్‌ఫాం నెస్ట్‌అవేను రూ.90 కోట్లకు ఆరమ్ ప్రాప్‌టెక్ పూర్తిగా కొనుగోలు చేయనుంది. శుక్రవారం ఆరమ్ ప్రాప్‌టెక్ షేరు విలువ 7.91శాతం పెరిగి 126.80 రూపాయల వద్ద నిలిచింది.

## హెచ్‌సిఎల్ టెక్‌లో వేతనాల కుదింపు

**ముంబై, జూన్ 2:** ప్రముఖ ఐటి కంపెనీ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌లో ఉద్యోగులకు షాక్ తగిలింది. ఉద్యోగులకు యేటా వేతనాలు పెంచడం ఒక ఆనవాయితీ. కానీ ఇక్కడ దీనికి విరుద్ధంగా ఈ యేడాది కొందరు ఉద్యోగులకు సంస్థ వేతనాలు తగ్గించనుంది. 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో హెచ్‌సిఎల్ టెక్ లాభం 11శాతం పెరగడం విశేషం. కంపెనీ ఆశించిన మేర లాభాలు రాకపోవడమా లేక మరొక కారణమో కానీ వేరియబుల్ పే తగ్గించాలని నిర్ణయించింది. అయినప్పటికీ, సంస్థ నిర్ణయాన్ని సమర్థించే వారు కూడా లేకపోలేదు. ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో చాలా టెక్నాలజీ సంస్థలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కానీ హెచ్‌సిఎల్ టెక్నా.ఈ ఉద్యోగులను తొలగించకుండా, వేతన సవరణతోనే సరిపెడుతోంది. ఇందుకు సంబంధించి సంస్థ నుంచి ఉద్యోగులకు మెయిల్ అందింది. ఎంగేజ్‌మెంట్ ఫర్ ఫార్మెన్స్ బోనస్ (ఇపిబి)ను బెంచ్‌పై ఉన్న ఉద్యోగులకు ఇవ్వడం లేదని తెలిపింది. కరోనా సంక్షోభ సమయంలో అర్హులైన ఉద్యోగులకు 100 శాతం ఇపిబిని చెల్లించామని, కరోనా వైరస్ సమసి పోవడంతో ఈ విధానంలో మార్పులు చేసినట్లు సంస్థ స్పష్టం చేసింది. దీంతో కొందరు ఉద్యోగులకు వేతనాలు తగ్గనున్నాయి.



## వాటాదారులకు ఇన్ఫోసిస్ డివిడెండ్

**ముంబై, జూన్ 2:** మార్చితో ముగిసిన త్రైమాసిక ఫలితాలను వెలువరించిన ఇన్ఫోసిస్ తన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.17.50 ఫైనల్ డివిడెండ్ అందిస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం అర్హత కలిగిన వాటాదారులకు కంపెనీ బోర్డు జూన్ 2, 2023న రికార్డు డేట్‌గా నిర్ణయించింది. షేర్ హోల్డర్ల ఖాతాల్లో జులై 3, 2023న డివిడెండ్ జమ అవుతుంది. కంపెనీ తీసుకున్న తాజా నిర్ణయం బ్రిటన్ ప్రధాని భార్యగా ఉన్న అక్షతా మూర్తికి భారీ మొత్తాన్ని అందించనుంది. రికార్డు తేదీలో కంపెనీ షేర్లను కలిగి ఉన్నవారు లిస్టెడ్ ఎంటిటి ప్రకటించిన డివిడెండ్ చెల్లింపుకు అర్హులు. అందువల్ల కంపెనీలో 1.07 శాతం వాటాలను కలిగి ఉన్న అక్షతా మూర్తి వద్ద 3,89,57,096 ఇన్ఫోసిస్ షేర్లు ఉన్నాయి. ఇవి ఆమెకు దాదాపు రూ.68,17,49,180 లేదా రూ.68కోట్లను డివిడెండ్ ఆదాయంగా పొందనున్నారు. 2023లో ఇన్ఫోసిస్ మొత్తంగా ఒక్కో షేరుకు రూ.34 డివిడెండ్ చెల్లించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.